అనుదినం... జనస్వరం
ఉమ్మడి ఆదిలాబాద్
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

వ్యవసాయ అనుబంధ ప్రత్యేక సంచిక

16 పేజీలు | మంగళవారం 23 జులై 2024 | www.navatelangana.com

పంట పండాలి..సిరులు కురవాలి..!

- ఈ ఏడాది ఆశాజనకంగా పంటల పరిస్థితి
- ఉమ్మడి జిల్లాలో 17లక్షల ఎకరాల్లో సాగు
- పంటలకు స్వల్పంగా పెరిగిన మద్దతు ధర
- మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభిస్తేనే మేలు
- రుణమాఫీతోనూ అన్నదాతల్లో ఆనందం

అన్నదాతలు కోటి ఆశలతో ఖరీఫ్ సాగును ప్రారంభించారు. విత్తనాలు విత్తిన తొలినాళ్లలో వర్షాలు కొంత ముఖం చాటేసినా..ప్రస్తుతం అవసరం మేరకు కురుస్తున్నాయి. పెద్దగా నష్టం లేకుండా పంటలు ఏపుగా పెరుగుతుండటం అన్నదాతలకు ఆనందం కలుగుతోంది. ఉమ్మడి జిల్లాలో 6లక్షల మంది రైతులు 17లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో అధికంగా పత్తి ఏకంగా 10.44లక్షల ఎకరాల్లో పండించగా.. మిగితా సోయా 2.10లక్షలు, కంది 1.10లక్షల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. మిగితా వరి, కూరగాయల సాగును చేపడుతున్నారు. విత్తనాల కొరతతో కొంత ఇబ్బందులు ఎదురైనా ఉన్నతాధికారుల కృషి కారణంగా ఈ సమస్య త్వరగానే పరిష్కారం కావడం అన్నదాతలకు ఊరటనిచ్చింది. ప్రస్తుతం పంటల ఎదుగుదలపై సంతోషం వ్యక్తమవుతున్నా..మార్కెట్‌లో గిట్టుబాటు ధరపైనే అందరిలోనూ అనుమానాలున్నాయి. పెట్టుబడి అధికంగా పెరిగిన పంటలకు మద్దతు ధరలు మాత్రం స్వల్పంగా పెరగడం రైతులను కొంత అసంతృప్తికి గురిచేస్తోంది. ఉమ్మడి జిల్లాలో పంటల సాగుపై నవతెలంగాణ ప్రత్యేక కథనం..



వివరాలు 3లో...

ప్రత్యామ్నాయ పంటలతో అధిక లాభాలు



నవతెలంగాణ-లోకేశ్వరం

సాంప్రదాయేతర పంటలతో పాటు ప్రత్యామ్నాయ పంటలు పండిస్తూ లాభాలను గడిస్తున్నాడు మాదరి అంజనేయులు. మండలం ధర్మోర గ్రామానికి చెందిన మాదరి ఆంజనేయులు 20సంవత్సరాల నుంచి తనకున్న 9 ఎకరాల వ్యవసాయ భూమిలో 4 ఎకరాల్లో వరి, 2 ఎకరాల్లో మొక్కజొన్న, ఒక ఎకరంలో చేపల పెంపకం చేస్తున్నారు. మిగతా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. వ్యవసాయం రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. వ్యవసాయ రంగానికి ప్రకృతి సహకరించకపోవడంతో అధిక దిగుబడిని పొందలేకపోవడంతో రైతు ముందు చూపుతో ప్రత్యామ్నాయ పంటల సాగుతో పాటు ఇతర ఉపాధి పొందే లాభాల వైపు రైతు అడుగులు వేసి, మూడు సంవత్సరాలుగా వ్యవసాయంతో పాటు జలాచర జీవులైన కొర్ర మీను చేపలను పెంచుతున్నారు.

చేపల పెంపకంపై రైతు ఆంజనేయులు అనుభవాలు...

చేపల పెంపకాన్ని ఎవరైనా నిర్వహించవచ్చు. కానీ సలహాలు, సూచనలు పాటించకపోతే నష్టం కలిగే ప్రమాదం ఉందంటున్నారు. చేపల పెంపకంపై అనుభవం ఉన్న వ్యక్తుల సలహాలు తీసుకొని దానికి అనువైన రీతిలో ఈ సాగు చేయాల్సి ఉంటుందని తెలిపారు. చేపల పెంపకం ప్రారంభించిన సమయంలో చిన్నపిల్లలను తీసుకొచ్చి నీటిలో పెంచుతామని, ఆ క్రమంలో నీరు శుభ్రంగా లేకపోతే చేప పిల్లలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఎటువంటి నీటిని నిల్వ ఉంచాలి. ఎటువంటి ఆహారాన్ని చేపలకు అందిస్తే త్వరగా ఎదుగుతాయనే సలహాలు, సూచనలు నిపుణులను అడిగి తెలుసుకుని చేసినట్లయితే చేపల ఉత్పత్తి అధికంగా ఉంటుందన్నారు. వ్యవసాయం చేస్తూనే 13 సంవత్సరాల క్రితం అమ్మ నాన్న ఫౌండేషన్‌ను స్థాపించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో 13 సంవత్సరాలుగా నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉచిత వైద్య శిబిరాలు, ఉచిత కంటి వైద్య శిబిరాలు, ఉచిత రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి నిరుపేదలకు సేవలందించారు. అనాధాశ్రమాలకు దాదాపు 150 క్వింటాళ్ల వరకు బియ్యం



పంపిణీ చేసి 3,000 నుంచి 4,000 మందికి నిరుపేదలకు, అభాగ్యులకు మానసిక రోగులకు దుస్తులు పంపిణీ చేశారు. మూడు సంవత్సరాలు క్రితం ఫుడ్ బ్యాంక్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఇప్పటివరకు నిర్మల్, నిజామాబాద్ జిల్లాలో 19వేల మంది అభాగ్యులకు, రోడ్డు పక్కన ఉండే మానసిక రోగులకు అనాధలకు, వలస కార్మికులకు అన్నదానం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో నివసించే ఒక సామాన్య రైతు చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం అతనికి 2014 లో 23 రాష్ట్ర, జిల్లా, జాతీయ, అంతర్జాయస్థాయి అవార్డులు అందుకున్నారు. అందులో తెలంగాణ రత్న రాష్ట్ర స్థాయి అవార్డుతో పాటు జాతీయ కిసాన్ అవార్డు, స్వామి వివేకనంద జాతీయ అవార్డు, మదర్ థెరిస్సా రాష్ట్ర స్థాయి అవార్డులతో సత్కరించారు.







నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులు

- మండల వ్యవసాయాధికారి భగత్ రమేష్

నవతెలంగాణ-బోథ్



రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు నాణ్యమైన విత్తనాలు వాడాలని అవసరమైతే సలహాలు, సూచనలు అందజేస్తామని బోథ్ వ్యవసాయాధికారి భగత్ రమేష్ అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. మండలంలోని 46వేల 549 ఎకరాల్లో సాగుభూమి ఉందని అందులో 28వేల 572 ఎకరాల్లో పత్తి, 14వేల 755 ఎకరాల్లో సోయా, 3వేల 715 ఎకరాల్లో కంది, 239 మొక్కజొన్న పంటలు సాగువుతున్నాయని అన్నారు. మండలంలోని మొత్తం రైతులు 20వేల 228 మంది ఉన్నారని అన్నారు. ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. రైతులు వేసవి వర్షకాలంలో వేసుకునే పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తున్నాం. ముఖ్యంగా ఖరీఫ్‌లో వేసే పత్తి పంటలు పండించే రైతులకు రైతు వేదిక భవనాల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఎరువులు, మందుల పిచికారిపై ఎప్పటికప్పుడు సూచనలు అందిస్తున్నాం. నకిలి విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించాము. అనుమతులు ఉన్న సీడ్స్, పెస్టిసైడ్, ఎరువుల దుకాణాల్లో మాత్రమే కొనుగోలు చేయాలని రైతులకు సూచనలు అందిస్తున్నాం. కొనుగోలు చేసిన వాటికి వెంటనే రసీదులు పొందాలని రైతులకు తెలియజేస్తున్నాం. అనుమతి లేని గడ్డి మందులు ఎట్టి పరిస్థితుల్లో రైతులు వాడకుండా నివారించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు బీమా పథకంలో వివిధ కారణాలతో మృతి చెందిన రైతులకు రైతు బీమా డబ్బులు లబ్ధిదారుల కుటుంబాలకు అందజేయడం జరిగింది. రైతులు కేంద్ర పథకంలో అర్హులైన రైతు కుటుంబానికి సంవత్సరానికి 6వేలు ఇవ్వడం జరిగింది. మండలంలోని 10, 200 మంది రైతులకు రైతుబంధు తమ ఖాతాల్లో ప్రభుత్వం వేయడం జరిగిందన్నారు. వేసవి కాలంలో వేసవి పంటలు అకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదిక పంపడం జరిగింది. రైతులకు మేము మా సిబ్బంది అందుబాటులో ఉంటూ రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. అలాగే రైతులకు అవసరమైన ఎరువులు సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని అన్నారు.

అధిక దిగుబడులకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-బోథ్



రైతులు పంటల దిగుబడులకు యాజమాన్య పద్ధతులు పాటించాలని మర్లపల్లి ఏఈఓ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. మనిషి జీవించడానికి ఆహారం చాలా ముఖ్యమైంది. అటువంటి ఆహారాన్ని ఉత్పత్తి చేస్తూ, మనిషి మనుగడకు తోడ్పాటునందిస్తున్న, రైతులు అభివృద్ధి చెందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అవగాహన లేమితో రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతులు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవసరమైన సలహాలు అందిస్తూ వారి పంటల దిగుబడులకు సలహాలు, సూచనలు అందిస్తున్నాం. మండలంలోని మర్లపల్లి, బాబేరా, నిగిని, కంఠేగావ్, గొల్లపూర్, ఆరు గ్రామపంచాయతీ క్లస్టర్‌లోని 7వేల52 ఎకరాలు సాగు భూమిలో ఉంది. అందులో 4,990 ఎకరాల్లో పత్తిని సాగు చేస్తున్నారు. 1540 ఎకరాల్లో సోయా, 200 ఎకరాల్లో కందులు సాగు చేస్తున్నారు. 242 ఎకరాల్లో మొక్కజొన్న, మిరప, పెసరు, మినుము సాగవుతుందని తెలిపారు. తమ పరిధిలోని రైతులకు ఇప్పటికే ఎరువులను పంపిణీ చేశామన్నారు. భవిష్యత్తులో కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచినట్టు వివరించారు. నకిలీ విత్తనాలు రైతులు కొనకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం సంవత్సరం వర్ష భావం ఉన్న నేపథ్యంలో రైతుల పంటలకు సంబంధించిన అవసరమైన సలహాలు, సూచనలు చేస్తున్నాం. చిరుధాన్యాల పంటల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని ఆ దిశగా రైతులను సిద్ధం చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అందిస్తున్న రైతుబంధు, రైతు బీమా, కేంద్ర ప్రభుత్వం ప్రతి రైతుకు సంవత్సరానికి రూ.6వేల అందించడం జరుగుతుందన్నారు. పంటలు ఉత్పత్తి దిగుబడిపై ఎప్పటికప్పుడు రైతు వేదికలలో సమావేశాలు నిర్వహించి, ప్రతి ఒక రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. తమ క్లస్టర్‌లోని రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని, రైతులు ఏ సమయంలోనైనా తమకు సంప్రదించవచ్చని తెలిపారు. రైతులు పంటలపై అధిక మందులు పిచాకారి చేయకుండా, మోతాదు ప్రకారం వాడే విధంగా రైతులకు సూచనలు చేస్తున్నాం.

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తాం

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్



నవతెలంగాణ-కుభీర్

రైతులకు ఎరువుల కొరత లేకుండా చూస్తామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ రేకుల గంగాచరణ్ అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రైతులకు ఎల్లపుడు ఎరువులు అందుబాటులో ఉండే విధంగా కుభీర్ పీఏసీఎస్ చర్యలు తీసుకుంటుందని అన్నారు. రైతులకు అవసరమైన ఖరీఫ్, రబీ సీజన్‌లో సంఘం ద్వారా రుణాలు అందించి, వారికి ఇబ్బందులు రాకుండా చూస్తామని అన్నారు. దీంతో పాటు గ్రామంలో ఉన్న రైతులు తమ తమ పంట క్షేత్రలో పండించిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కొనుగోళ్ల కేంద్రాలను ఏర్పాటు చేసి పంటలను పూర్తి స్థాయిలో ప్రభుత్వం ద్వారా మద్దతు ధరలను కల్పించి, కొనుగోళ్ల చేపట్టేలా చూస్తామని తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోళ్లకు అమ్మిన వెంటనే వారి ఖాతాల్లో డబ్బులు జమ చేసే విధంగా కృషి చేస్తాం. ఈ ఏడాది రబీ సీజన్‌లో జొన్న పంటలను ప్రభుత్వం ద్వారా 28వేల 223 క్వింటాళ్లు కొనుగుళ్లు చేసి వారికి క్వింటాల్‌కి రూ.3,180 మద్దతు ధర కల్పించి రైతుల ఖాతాలో డబ్బులు జమచేయడం జరిగింది. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా 6300 బస్తాలు పంపిణీ చేశాం. డీఏపీ 1239 బస్తాలు, వంటి ఎరువులు కూడా రైతులకు అందించడం జరుగుతుంది. సంఘం ద్వారా వచ్చిన ఆదాయా వ్యాయాలు ప్రతి 6నెలలకు ఒక్కసారి సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి సభ్యుల ముందర వివరించడం జరుగుతుంది. వచ్చిన ఆదాయంతో సంఘ అభివృద్ధికి ఖర్చు చేస్తాం. అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందించే రూ.2లక్షల రుణాలను రైతులకు అందేలా చూస్తామని అన్నారు.

పంట పండాలి..సిరులు కురవాలి..!

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో 80శాతం ప్రజల జీవనాధారం వ్యవసాయమే. అనేక కష్టనష్టాల కోర్చి పంటలు పండిస్తున్నారు. ఏటా ప్రకృతి వైపరీత్యాలు పలకరిస్తున్నా పంటలు పండించడం మాత్రం ఆపడం లేదు. ఈ ఏడాది సైతం అన్నదాతలు అనేక ఆశలతో ఖరీఫ్ సాగును ప్రారంభించారు. సీజన్ ప్రారంభంలో అవసరమైన విత్తనాల కొరత రైతులను కొంత ఇబ్బందులకు గురిచేసింది. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని సదరు విత్తన కంపెనీలతో మాట్లాడి అవసరం మేరకు తెప్పించారు. దీంతో అన్నదాత ఆందోళన సద్దుమణిగింది. దీనికి తోడు తొలుత వర్షాలు రాక సైతం ఆలస్యమైంది. వర్షాకాలం ప్రారంభమైన నెల రోజుల వరకు లోటు వర్షపాతమే నమోదైంది. ఎట్టకేలకు గత వక్షం రోజుల నుంచి పంటలకు అవసరమైన వర్షం కురవడం..ప్రస్తుతం వర్షపాతం సాధారణ స్థితికి రావడంతో అన్నదాతలకు ఊరట దక్కింది. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాకు అవసరమైన ఎరువులు సైతం అందుబాటులో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 33క్లస్టర్లు ఉండగా వీటి పరిధిలో అన్ని చోట్ల వ్యవసాయ విస్తరణ అధికారులు పనిచేస్తున్నారు. జిల్లాలో ఎరువుల విషయానికి వస్తే ఆదిలాబాద్ జిల్లాలో 90వేల మెట్రిక్ టన్నులు అవసరం కాగా.. నిర్మల్‌లో 65వేలు, మంచిర్యాలలో 78వేలు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 73వేల మెట్రిక్ టన్నులు అవసరమవుతాయని అధికారులు అంచనా వేశారు.

స్వల్పంగా పెరిగిన ధరలు

పంట పెట్టుబడి భారీగా పెరిగినా.. మార్కెట్‌లో మద్దతు ధరలు మాత్రం స్వల్పంగా పెరిగాయి. కేంద్రప్రభుత్వం ఇటీవల ఆయా పంటలకు మద్దతు ధరలు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. జిల్లాలో ప్రధాన పంటగా భావించే పత్తికి(మధ్యరకం) కిందటేడాది క్వింటాల్‌కు మద్దతు ధర రూ.6620 ఉండగా రూ.510పెంచింది. దీంతో రానున్న సీజన్‌లో రూ.7121 పలకనుంది. పొడవు రకం పత్తికి ఇదే ధరను ఖరారు చేయగా ప్రస్తుతం క్వింటాల్‌కు రూ.7521 వరకు దక్కనుంది. కానీ జిల్లాకు చెందిన పత్తికి అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్నప్పటికీ గిట్టుబాటు ధర మాత్రం రావడం లేదనే రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కనీసం క్వింటాల్‌కు రూ.10వేల వరకు చెల్లిస్తేనే ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా రైతులకు గిట్టుబాటు అవుతుందని రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. ఇక వరికి క్వింటాల్‌కు రూ.2183 ఉండగా ప్రస్తుతం రూ.117 పెరిగింది. మొక్కజొన్నకు రూ.135, కందికి రూ.550, వేరుశనగకు రూ.406, జొన్నకు రూ.191, సోయాకు రూ.292లు మాత్రమే పెరిగాయి.

రుణమాఫీతో ఆనందం..!

పంటలు సక్రమంగా పండక..పండిన పంటలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర రాక అప్పుల పాలైన అన్నదాతలకు ప్రభుత్వం కొంత ఆసరా కల్పించింది. ఒక్కో రైతు కుటుంబానికి రూ.2లక్షల వరకు రుణమాఫీ వర్తింపజేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే రూ.లక్ష రుణం కలిగిన వారి ఖాతాల్లో డబ్బులను జమ చేసిన ప్రభుత్వం మిగితా వారికి సైతం ఆగస్టు 15లోపు పూర్తి చేస్తామని స్పష్టం చేసింది. దీంతో ప్రభుత్వ నిర్ణయం ఉమ్మడి జిల్లాలో సుమారు 6లక్షల మంది రైతులకు ఊరట కలిగిస్తోంది. బ్యాంకుల్లో ఏండ్లుగా పేరుకుపోయిన అప్పులను చెల్లించలేక సతమతమవుతున్న రైతుల ఇబ్బందులు దూరం కానున్నాయి. వీటితో పాటు ప్రభుత్వం రైతుభరోసా కింద పెట్టుబడి సాయాన్ని కూడా ఈ ఏడాది పెంచింది. ఎకరానికి రూ.15వేల చొప్పున రెండు విడతల్లో అందజేయనుంది. ఇందుకు సంబంధించి విధివిధానాలు ఖరారు చేసేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఉమ్మడి జిల్లాల వారీగా అభిప్రాయ సేకరణ చేపడుతోంది. రైతులతో పాటు కౌలు రైతులకు సైతం ఈ సాయం అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. దీంతో అన్నదాతలకు పంట పెట్టుబడికి కాస్త ఉపశమనం లభించనుంది.

ఖేదం..మోదం..!

- కొన్నేండ్లు అనావృష్టి..మరికొన్నాండ్లు అతివృష్టి
- పంట దిగుబడి రాక అన్నదాతలకు తప్పని కష్టాలు
- జిల్లాలో గత పదేండ్ల వర్షపాతం తీరిది

జిల్లాలో వర్షపాతం ఖేదం..మోదాన్ని తలపిస్తోంది. వాస్తవానికి ఉమ్మడి జిల్లాలో ఏటా అనూహ్య వాతావరణ పరిస్థితులు కనిపిస్తుంటాయి. ఓ ఏడాది వర్షాలు లేక అనావృష్టిని తలపిస్తే.. మరో ఏడాది అధిక వర్షాలతో అతివృష్టిని సృష్టిస్తుంటాయి. గత పదేండ్లుగా జిల్లాలో నమోదైన వర్షాపాతాన్ని పరిశీలిస్తే ఇది నిజమే అనిపిస్తోంది. ఫలితంగా వర్షాధారం మీద ఆధారపడి పంటలు పండిస్తున్న అన్నదాతలకు ప్రతి ఏటా సమస్య ఉత్పన్నమవుతోంది. సరైన పంటలు పండక దిగుబడి రాక అన్నదాతలు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ప్రకృతి కరుణిస్తే పంట.. లేదంటే తంటా అనే పరిస్థితి కనిపిస్తోంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో గత పదేండ్లుగా నమోదవుతున్న వర్షపాతాన్ని పరిశీలిస్తే ఐదేండ్లు తక్కువగా..మరో ఐదేండ్లు అధికంగా నమోదవుతోంది. 2014-15లో 16మి.మి వర్షపాతం తక్కువగా నమోదుకాగా 2015-16లోనూ 1.54మి.మి, 2016-17లో 1.15మి.మి, మళ్లీ 2019-20లో, 2020-21లోనూ 9.57మి.మి తక్కువగా వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే తక్కువగా కురవడం కారణంగా పంటలు ఎదుగుదల లోపించి దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపించింది. వివిధ రకాల తెగుళ్ల ఆశించడంతో పంటలు సక్రమంగా పండలేని పరిస్థితి కనిపించింది. దీంతో రైతులు పంట కోసం పెట్టుబడి కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. మరోవక్క జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అప్పట్లో ఉమ్మడి జిల్లా పరిషత్‌లోనూ సభ్యులు తీర్మానం చేసినా సాధారణం కంటే కొంచెమే తక్కువగా ఉండటంతో కరువు జిల్లాగా ప్రకటించలేదు. సాధారణం కంటే 50శాతం తక్కువగా కురిసి, భూగర్భజలాలు పూర్తిగా అడుగంటిపోయి, పంటలు ఎండిపోతేనే కేంద్రం కరువు ప్రాంతంగా ప్రకటించేందుకు అవకాశం ఉంటుంది. కానీ జిల్లాలో అలాంటి దుర్భిక్ష పరిస్థితులు తలెత్తకపోవడంతో కరువు ప్రాంతంగా ప్రకటించలేకపోయినట్లు తెలిసింది.

అధిక వర్షాలతోనూ అనర్థమే..!

అనావృష్టి కారణంగా పంటలు పండక దిగుబడి రాక అన్నదాతలు నష్టపోతుంటే..మరోవక్క అతివృష్టి కూడా ఇదే పరిస్థితిని తెచ్చిపెడుతోంది. గత కొన్నేండ్లలో సాధారణం కంటే అధికంగా వర్షం కురుస్తుండటంతో వరదలు సంభవించడం..పంటలు నీటమునగడం.. వంట చేన్లు చెరువులను తలపించడం వంటి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. 2017-18లో 11.25మి.మి అధికంగా వర్షం కురవగా.. 2018-2019లో 27.49మి.మి, మళ్లీ 2021-22లో 47.36మి.మితో పాటు 2022-23 ఏడాదిలో 47మి.మి వర్షపాతం అధికంగా నమోదైంది. దీంతో వరదలు సంభవించడం, పంటలు నీట మునగడం కారణంగా వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. దీంతో ఒక ఏడాది మినహా నష్టపోయిన రైతులకు పరిహారం కూడా దక్కని పరిస్థితి ఉంది.

జిల్లాలో పదేండ్లుగా నమోదైన వర్షపాతం వివరాలు(మి.మీ)

సంవత్సరం	సాధారణం	కురిసింది	వ్యత్యాసం
2014-15	843	705	-16.37
2015-16	843	830	-1.54
2016-17	866	856	-1.15
2017-18	1004	1117	11.25
2018-19	1004	1280	27.49
2019-20	1004	935	-6.87
2020-21	1005	908.7	-9.57
2021-22	1005	1481	47.36
2022-23	1005.0	1481.3	47

రైతులకు అన్ని విధాలా అండగా ఉంటాం

- సలహాల కోసం అధికారులను సంప్రదించాలి
- రుణమాఫీపై సందేహాలు ఉంటే పరిష్కరిస్తాం
- జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలోని రైతులకు వ్యవసాయ అధికారులు అన్ని విధాలా అండగా ఉంటారని జిల్లా వ్యవసాయశాఖ అధికారి పుల్లయ్య అన్నారు. పంటల సాగులో ఏమైనా సందేహాలు..సమస్యలు ఉంటే వెంటనే స్థానికంగా ఉండే అధికారులను సంప్రదించాలని సూచించారు. మరోవక్క రైతులకు తొలి విడత రుణమాఫీని అమలు చేసిందని..ఇప్పటికే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాయని వివరించారు. ఎవరికైనా సమస్య ఉంటే ఏఈఓలకు ఫిర్యాదు చేస్తే నెలరోజుల్లోగా పరిష్కరించేందుకు ఆస్కారం ఉంటుందని చెప్పారు. జిల్లాలో వ్యవసాయం తీరుతెన్నులపై ఆయన నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు.

సరిపడా ఎరువులున్నాయి

జిల్లాలో రైతులకు అవసరమైన వివిధ రకాల ఎరువులు అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయి. జిల్లాలో 5.62లక్షల ఎకరాల్లో పంటల సాగు జరుగుతుండగా.. జిల్లాకు అవసరమైన 1.10లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వచ్చాయి. ఇందులో ఇప్పటికే 95వేల మెట్రిక్‌టన్నులు రైతులు తీసుకెళ్లారు. మిగిలిన వాటిలో యూరియా 17,856మె.టన్నులు, డీఏపీ 1139మె.టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 13,968మె.టన్నులు, పొటాష్ 2056మె.టన్నులు, సూపర్ 690మె.టన్నులు కలిపి 35,710మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వ ఉన్నాయి. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులు ఎలాంటి మందులు, ఎరువులు పిచికారి చేయవద్దు.

రైతువేదికల్లో సలహాలు ఇస్తున్నాం

జిల్లాలోని రైతులకు వివిధ రకాల పంటల సాగుపై ప్రతి మంగళవారం వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలతో వీడియోకాన్ఫరెన్సు ద్వారా సలహాలు, సూచనలు అందజేస్తున్నాం. రైతువేదికల్లో ఇప్పటికే ప్రతి వారం ఈ కార్యక్రమం జరుగుతోంది. ఉదయం 10గంటల నుంచి 11గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. రైతులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలి. ముఖ్యంగా ఈ ఏడాది పంటల నమోదును కూడా చేపట్టాం. 5.60లక్షల ఎకరాల్లో ఇప్పటికే 2.30లక్షల ఎకరాల పంటల నమోదు పూర్తయింది. జిల్లాలో ఎక్కువగా పత్తి, కందులు, సోయా, మొక్కజొన్నతో పాటు పెసరి, మినుము, కూరగాయల పంటలను సాగు చేస్తున్నారు. ఇప్పటికే



తొలి విడత రుణమాఫీ ప్రక్రియ పూర్తయిందని.. ఇందులో ఎవరికైనా సమస్యలు ఉంటే స్థానిక ఏఈఓల దృష్టికి తీసుకెళ్లాలి. రెండో విడతలో మిగితా రైతులకు రుణమాఫీ జరుగుతుంది. వీటితో పాటు రైతు బీమాను కూడా రెనివల్ చేస్తున్నాం. కొత్త వారి పేర్లను నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నాం. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన కింద ప్రతి ఐదేండ్లకు ఒకసారి రైతుల వివరాలను నమోదు చేస్తున్నాం. 2019 వరకు నమోదు చేసిన రైతులకు కిసాన్ నిధులు జమ అవుతున్నారు. కేంద్రప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే మిగితా కొత్త వారికి పేర్లను కూడా ఇందులో నమోదు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. పంటల సాగులో రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాకాలంలో పంటపొలంలో నీళ్ల నిల్వ ఉండకుండా చూసుకోవాలి.

ఆయిల్‌పామ్ పంటలకు అధిక ప్రాధాన్యం

- అవసరమైన ప్రోత్సాహకాలు అందిస్తున్నాం
- పండ్లు, కూరగాయల సాగుకు రాయితీపై స్ప్రింకర్లు
- జిల్లా ఉద్యానవనశాఖాధికారి ఎస్.సుధాకర్



నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి

జిల్లాలో రైతులకు అవగాహన కల్పిస్తూ ఆయిల్‌పామ్ పంటలు సాగు చేసేలా అవసరమైన ప్రోత్సాహం అందించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని జిల్లా ఉద్యానవనశాఖ అధికారి ఎస్.సుధాకర్ అన్నారు. ప్రతి ఏటా పంటల విస్తీర్ణం పెరుగుతోందని.. ఈ ఏడాది 671మంది రైతులు 2100 ఎకరాల్లో సాగు చేసేందుకు ముందుకొచ్చినట్లు తెలిపారు. 2022 నుంచి ఈ క్రమంగా రైతులు ఈ పంట వైపు దృష్టిసారిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలో ఆయిల్‌పామ్‌తో పాటు పండ్లు, కూరగాయల సాగును కూడా పెంచుతున్నామని చెప్పారు. వీటికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తోందని వివరించారు. రైతులు ఆధునిక పంటల సాగు వైపు దృష్టిసారించాలని ఆయన కోరారు. జిల్లాలో ఉద్యానవన పంటల సాగుపై నవతెలంగాణతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు.



ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నాం

ఆయిల్‌పామ్ పంటలను సాగు చేసే రైతులకు ఎకరానికి మొక్కల కోసం రూ.11,600 చొప్పున అందజేయడంతో పాటు ఎరువులు, అంతర పంటల కోసం ఏడాదికి రూ.4200చొప్పున నాలుగేండ్లలో రూ.16,800చొప్పున అందిస్తున్నాం. వీటితో పాటు డ్రిప్ సిస్టమ్ కోసం మరో రూ.22,518 అందిస్తున్నామని..నాలుగేండ్లలో ఈ పంట కోసం ఎకరానికి రూ.4200చొప్పున మొత్తం రూ.50,918లను ప్రభుత్వం అందిస్తోంది. జిల్లాలో రైతులకు అవసరమైన మొక్కలు కూడా అందుబాటులో ఉన్నాయి. వరి సాగు నుంచి రైతులను క్రమంగా ఆయిల్‌పామ్ వైపు దృష్టిసారించేలా అవగాహన కల్పిస్తున్నాం. ఈ పంటను ఏ రకం నేలలోనైనా సాగుచేసేందుకు వీలుంటుంది. కానీ నీటి వసతి పుష్కలంగా ఉండాలని.. మొక్కకు రోజుకు 200లీటర్ల నీటిని అందించగా..వేసవిలో 300లీటర్లు అవసరమవుతాయి. కేవలం మూడున్నర ఏండ్లలోనే పంట దిగుబడి వస్తుంది. ఎకరానికి రూ.లక్ష ఆదాయం వచ్చేందుకు ఆస్కారం ఉంటుంది. ముఖ్యంగా పండించిన పంటను కూడా ఆయా కంపెనీల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. ఇందులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇందులో దళారీ వ్యవస్థ ఏ మాత్రం ఉండదు. కూలీల ఖర్చు కూడా ఏ మాత్రం ఉండదు. మరింత మంది రైతులు ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

పండ్లు, కూరగాయల తోటలకు ప్రోత్సాహం

జిల్లాలో గతంలో పోల్చితే పండ్ల తోటలతో పాటు కూరగాయల సాగు గణనీయంగా పెరిగింది. జిల్లాలో పండ్ల తోటలు వెయ్యి ఎకరాల్లో సాగవుతుండగా.. 2430 ఎకరాల్లో కూరగాయాలు, రెడ్‌మిర్చి/పసుపు పంటలను 1100 ఎకరాలు, ప్లాంటేషన్ 2100 ఎకరాలు, పూల సాగు 10 ఎకరాలు, ఆగ్రో ఫారెస్ట్రీ సాగు మరో 210 ఎకరాల్లో సాగవుతోంది. ఈ పంటల సాగు కోసం ప్రభుత్వం స్ప్రింకర్లను రాయితీపై అందజేస్తోంది. ముఖ్యంగా ఈ పంటల సాగు కోసం లైసెన్సులు కలిగిన నర్సరీలు కూడా ఉన్నాయి. రసాయనిక ఎరువులు తగ్గించడం కారణంగా కూరగాయల సాగులో మంచి దిగుబడులు వస్తున్నాయి. వీటితో పాటు బాంబో(వెదురు)సాగు కోసం రాయితీలపై మొక్కలను పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుంది. కూరగాయలు, పండ్ల తోటలకు గతంలో ప్రభుత్వం రాయితీలు ఇవ్వలేదు. కానీ ఈ పంటల సాగును పెంచాలనే ఉద్దేశంతో ప్రస్తుతం రాయితీలు అందజేస్తోంది. ముఖ్యంగా ఆయా పంటల సాగు పద్ధతులపై ప్రత్యక్షంగా రైతులకు అవగాహన కల్పించేందుకు వివిధ ప్రాంతాలకు తీసుకెళ్తున్నాం. ఈ ఏడాది కూడా రైతులను వివిధ పంటల సాగును ప్రత్యక్షంగా చూపించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలకు తీసుకెళ్తాం. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులు అవలంబిస్తూ నూతన పంటల సాగుపై దృష్టిసారిస్తే బాగుంటుంది.



ఆయిల్ ఫామ్ సాగుతో ఆర్థికాభివృద్ధి

- జిల్లాలో 2770 ఎకరాల్లో సాగు
- సబ్సిడీపై మొక్కలు అందిస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-మంచిర్యాల

జిల్లాలో ఆయిల్ ఫాం సాగుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. మొదటి సారిగా 2020లో పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో కేవలం 284 ఎకరాల్లో ఫామాయిల్ సాగు చేయగా దాని నుంచి అద్భుతమైన లాభాలు రావడంతో జిల్లా రైతులు వరుసగా ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. ప్రభుత్వం నుంచి సబ్సిడీ లభించడంతో 2770 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేస్తూ అంతర పంట కింద కూరగాయలు, ఇతర వానిజ్య పంటలు సాగు చేస్తున్నారు.

మొదట రైతులకు అవగాహన

ఒకప్పుడు జిల్లాలో ఎక్కువ శాతం వరి, పత్తి, సోయా వంటి పంటలే ఎక్కువ సాగు చేసేవారు. గతంలో జిల్లాల వారీగా ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి రాష్ట్ర బృందం సర్వే చేపట్టి జిల్లా లో ఏయే మండలాలు అనుకూలంగా ఉన్నాయి అనేది ముందే జిల్లా అధికారులకు వివరించారు.దీంతో అధికారులు రైతుల వద్దకు వెళ్లి ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో ఇప్పటివరకు సాగు చేయని పంట కాబట్టి రైతులు సైతం సాగు చేసేందుకు ముందుకు వచ్చారు. మొదట ఆసక్తి ఉన్న రైతులను గుర్తించి వారికి మొక్కలు అందించి సాగు చేసేందుకు ప్రోత్సహించారు. అధికారులు అనుకూలమైన పంట, అధిక లాభాలు పలకడంతో రైతులు ఒక్కొకరిగా ముందుకు వచ్చి సాగు చేసేందుకు సిద్ధం అయ్యారు.

మూడు మండలాల్లో ప్రారంభం

మంచిర్యాల జిల్లాలోని జైపూర్ లో ఆయిల్ మిల్లు ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు సైతం ఇచ్చింది.మొదట జిల్లాలోని చెన్నూరు, జైపూర్, భీమారంలో ఆయిల్ ఫామ్ సాగు ప్రారంభించారు. క్రమేనా జిల్లాలోని బెల్లంపల్లి, నెన్నెల, లక్షెట్టిపేట్ మండలాలకు సాగు విస్తరించింది. సాగుకు ఎకరానికి రూ.30 వేల నుంచి రూ.40 వేల వరకు మాత్రమే ఖర్చవుతుంది. దానికి తోడు ప్రభుత్వం నుంచి రూ.40 వేల వరకు సబ్సిడీ లభించడంతో పెట్టుబడి కర్చులేదు.

తక్కువ నీటితో సాగు

ఆయిల్ ఫాం సాగుకు మొక్కలకు డ్రిప్ ద్వారా నీరు అందించాల్సి ఉంటుంది. ఈ మొక్కల మధ్య అంతర పంటలు కూడా సాగు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఎకరం వరి పంటకు అవసరం అయ్యే నీటితో ఆయిల్ పామ్ నాలుగు ఎకరాల్లో సాగు చేయవచ్చని అధికారులు చెబుతున్నారు. ఆయిల్ ఫాం సాగుకు మొక్కలపైన, డ్రిప్ ఇరిగేషన్‌కు, సాగు నిర్వహణ కోసం ప్రభుత్వం సబ్సిడీ అందించడంతో రైతులపై పెద్దగ భారం పడే అవకాశం లేదు. ప్రకృతి వైపరిత్యాలు, చీడ, పీడలతో ఆయిల్ ఫాం సాగుకు ఎటువంటి ఇబ్బంది కలగదు. ఒక ఎకరానికి 8 నుండి 12 టన్నుల దిగుబడి వస్తుండడంతో అన్నదాతలకు ఎకరానికి నికరంగా రూ.లక్ష వరకు ఆదాయం వస్తుంది. దాదాపు 3 సంవత్సరాల వరకు ఎటువంటి అంతర పంటలు అయిన సాగు చేసుకునే అవకాశం ఉంది. ఆయిల్ ఫామ్ పంట అనేది మూడున్నర ఏళ్ల తర్వాత ప్రారంభమై 30 ఏళ్ల వరకు నిరంతరంగా పంట దిగుబడి వస్తుంది. అన్ని విధాల రైతులకు ఆయిల్ ఫామ్ పంటతో ఆర్థిక అభివృద్ధి మెరుగు పడుతుంది. మండలానికి ఒక ఫీల్డ్ ఆఫీసర్‌ను నియమించి పంటలపై పర్యవేక్షణ, రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించే ఏర్పాట్లు చేస్తున్నారు.



రైతుకు ఎలాంటి నష్టం లేదు

వి.ఉదయ్ కుమార్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి.

వ్యవసాయంలో రైతులు కొత్త పద్ధతులు అనుసరించాలి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు ఆయిల్ పామ్ సాగుతో ఆర్థికంగా అధిక లాభాలు పొందే అవకాశాలు ఉన్నాయి. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు ఆయిల్ ఫాంతో పొందవచ్చును. ఒక్క ఎకరానికి 10 నుంచి 15 టన్నుల వరకు దిగుబడి వస్తుండడంతో రైతులు పండించిన పంట ను ఆయిల్ పామ్ కంపెనీ వారు కొనుగోలు చేస్తారు. పంటకు చీడ, పీడలో బెడద తక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలను రైతులు. సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదిగేందుకు ఆయిల్ పామ్ సాగు అనువైనది. ఆయిల్ ఫాం మొక్కలు భీమరంలో అందుబాటులో ఉన్నాయి.




















రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం

నవతెలంగాణ-లక్షట్టిపేట

మండంలో పంటలు సాగు చేసే రైతులకు ఎప్పటికప్పుడు అవగహాన కార్యక్రమాలు చేపడుతున్నామని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. తవతెలంగాణతో మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు అందింస్తున్న సేవలను వివరించారు.వానాకాలం సీజన్‌కి గాను వ్యవసాయ ప్రణాళిక తయారు చేకశామని తెలిపారు. మొత్తం 23850 ఎకరాలలో పంట సాగు అవుతుందని ఇందులో వరి 17460 ఎకరాలు, పత్తి 5950 ఎకరాలు, 440 ఎకరాలలో పప్పు దినుసులు, కూరగాయల పంటలు సాగు అవుతాయని



అంచనా వేయడం జరిగిందన్నారు. అలాగే వానాకాలం పంటల ప్రణాళిక ప్రకారం విత్తనాలు, ఎరువుల ప్రణాళిక తయారు చేసుకొని తగినన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. పచ్చి రొట్ట విత్తనాలు అయిన జీలుగా, జనుము విత్తనాల పంపిణీ, అలాగే రైతులకు నకిలి విత్తనాల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టామన్నారు. విత్తనాలు, ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి నకిలీ విత్తనాలను అరికట్టామన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని రైతివేదికలో వీడియో కన్వరెన్స్ ద్వారా ప్రతి మంగళ వారం రైతు నేస్తం కార్యక్రమం ద్వారా వానాకాలం సాగు చేసే వివిధ రకాల పంటల సాగు విధానాలు, సేంద్రియ వ్యవసాయం, సమగ్ర వ్యవసాయం, ఉత్తమ వంగడాలు, వంటి ఇతర కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. నేరుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో అవగాహన, ఉత్తమ రైతుల అనుభవాలు, చర్చా కార్యక్రమంలో రైతులను పాల్గొనే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. పంట పొలాల సందర్శించి చీడ పీడలకు నివారణ చర్యలు, సాగులో మెలుకువలు తెలియజేయడం, వ్యవసాయ విస్తరణ అధికారులు ద్వారా ఆన్‌లైన్‌లో పంటల నమోదు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.





రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

నవతెలంగాణ-కౌటాల

రైతులకు వ్యవసాయపరంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని డీసీఎంఎస్ వైస్ చైర్మెన్ కొమురం మాంతయ్య పేర్కొన్నారు. కౌటాల, చింతలమానేపల్లి రైతులందరికీ సకాలంలో విత్తనాలు, ఎరువులు అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలతో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పంటల విస్తీర్ణాలను, ఏఏ కాలాలలో ఏ పంటలు వేశారని వ్యవసాయ విస్తరణ అధికారులతో పంటల నమోదు చేయించి వాటికి తగిన ఎరువులను అందుబాటులోకి తెచ్చాం. ఇక ముందు కూడా పదవిలో ఉన్న లేకపోయినా రైతుల కోసం పని చేసుకుంటూ పోతామన్నారు.

ఆలోచనకు రూపం..కష్టానికి ప్రతి'ఫలం'..!

- విరగబూసిన డ్రాగన్ ఫ్రూట్ పంట
- ఫలించిన బారెమోడీ రైతు సత్తయ్య కృషి

వ్యవసాయంలో ప్రయోగాలు చేయాలని భావించారు. ఆధునికంగా ఆలోచించి కొత్త పంట సాగు చేయాలని నిర్ణయించుకున్నారు. అందరి రైతుల్లా కాకుండా వినూత్నంగా ఆలోచించిన ఈ రైతు ఎవరూ చేయని సాహసం చేశారు. సాగులో కష్టమైనా..ఆలోచనకు కార్యరూపం ఇచ్చారు. ఫలితంగా తన కష్టం ఫలించింది. డ్రాగన్ ఫ్రూట్ పండించి మిగితా రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలోనూ ఈ పంటకు ప్రాణం పోశారు. ఈయనే కెరమెరి మండలం భారెమోడీ గ్రామానికి చెందిన రైతు మొహర్లే సత్తయ్య. డ్రాగన్ ఫ్రూట్ పంటలో అయన అనుసరించిన విధానంపై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ- కెరమెరి



ఏండ్లుగా పత్తి పంటను నమ్ముకుని సాగు చేస్తున్నప్పటికీ, అనుకున్న విధంగా పంట దిగుబడి రాక నష్టాలు చవిచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రతి ఏడాది పత్తి స్థాయిలో అనుకున్న స్థాయిలో దిగుబడి రాక వినిత్వంగా ఆలోచించాడు మారుమూల గ్రామానికి చెందిన ఈ రైతు ప్రత్యామ్నాయ పంటల వైపు ఆలోచించాడు. వచ్చింది ఆలోచన వచ్చిందే తడవుగా తన కుమారుడి సూచన మేరకు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి వచ్చే పంటను ఎంచుకున్నాడు.దీంతో కష్టానికి తగిన ఫలితాన్ని రాబట్టాడు. జిల్లాలో తొలిసారిగా డ్రాగన్ ఫ్రూట్ మేలని భావించి ఈ సాగు వైపు మొగ్గు చూపారు. తెలిసిన వారి సహాయంతో డ్రాగన్ మొక్కలను నాటగా.. ప్రస్తుతం పూత, కాతదశకు చేరుకున్నాయి. గతేడాది కొంతమేరకు పంట దిగుబడి రాగా ఈ ఏడాది అధిక దిగుబడికి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆ రైతు కృషి ఫలించినట్టయింది.

మెలుకువలు తెలుసుకుని..

డ్రాగన్ ఫ్రూట్ సాగుపై మెలకువలు తెలుసుకోవాలనే పట్టుదలతో జగిత్యాల లోని అంతర్గాం సంగారెడ్డి లోని అలియాకు వెళ్లారు. డ్రాగన్ ఫ్రూట్ సాగు పంట విధానం పై ఎక్కడికి రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కకు 100 చొప్పున 12 మొక్కలను 12వేలు వెచ్చించి, ఎకరం పొలంలో నాటారు అందులో 3 మొక్కలు ఫంగస్ తో చనిపోయాయి. వాటి స్థానంలో మరో 300 మొక్కలను తీసుకువచ్చినాటారు. డ్రాగన్ ఫ్రూట్ మొక్కలు నాటి రెండేళ్లు కావస్తుంది. గత సంవత్సరం రెండు క్వింటాల్‌ల పంటను పండించి విక్రయించారు. మొక్కల కొనుగోలు నుంచి ఇప్పటివరకు సుమారు 7 లక్షల వరకు పెట్టుబడి పెట్టినట్లు రైతు సత్తయ్య తెలిపారు. ఒక్క డ్రాగన్ ఫ్రూట్ మార్కెట్లో 200 రూపాయల వరకు ధర పలుకుతుంది.



30 ఏళ్ల వరకు దిగుబడి

డ్రాగన్ మొక్కలు ఐదు నుంచి నాలుగు నెలల పాటు నర్సరీలో పెంచుకోవాలి. ఆ తర్వాత పొలంలో నాటుకోవాలి. ఏడాది లోపు మొదటి పంట చేతికి వస్తుంది. ఏటా ఫిబ్రవరి నుంచి నవంబర్ వరకు ఏడాదికి మూడు పంటల చొప్పున 30 ఏళు వస్తుంది. ఏటా ఎకరాకు 50 వేల నుంచి 65 వేల వరకు పెట్టుబడి ఖర్చు వస్తుంది. దిగుబడి మాత్రం ఏటేటా పెరుగుతుంది.



సాగు ఇలా...!

ఎకరం పొలంలో డ్రాగన్ ఫ్రూట్ సాగుకు 7 లక్షల వరకు పెట్టుబడి తరచూ వస్తుంది. ఎకరాకు 400 నుంచి 600 వరకు సిమెంటు బస్తాలు అవసరం ఇందులో 2000 వరకు మొక్కలు నాటుకోవచ్చు. తొలి ఏడాది మొక్కల ఖర్చు సిమెంట్ బస్తాలు రింగులు కంచె తదితర వాటిని పరిగణలోనికి తీసుకుంటే ఎకరాకు రూ.7 లక్షల వరకు పెట్టుబడి ఖర్చు అవుతుంది. ఒక్కో మొక్కకు 10 నుండి 20 కాయలు కాస్తుంది. తర్వాత మూడేళ్ల నుంచి ఒక్కో మొక్కకు 80 నుంచి 150 కాయలు కాస్తుంది. ఈ లెక్కన ఏడాదికి ఆరు లక్షల నుంచి పది లక్షల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

- జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

భారతదేశం ఎక్కువగా వ్యవసాయ ఆధారిత దేశం. రైతు పండిస్తేనే సాధారణ వ్యక్తికి తిండి దొరుకుతుంది. అనేది అందరికీ తెలిసిన విషయమే రాష్ట్ర ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టింది. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై రైతన్న పొలం పనుల్లో బిజీగా గడుపుతున్నాడు. అయితే రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కాలానుగుణంగా వారు వేసే పంటల గురించి తెలియజేయడంలో వ్యవసాయ అధికారుల పాత్ర ఎంతో గొప్పదని చెప్పవచ్చు. అటువంటి పాత్రను పోషిస్తూ రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామని చెబుతూ వారి ఆర్థిక అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తామని చెప్తున్న జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు నవతెలంగాణతో మాట్లాడారు. జిల్లాలో 138588 మంది రైతుబంధు లబ్ధిదారులున్నారని వీరిలో 1,32,637 మంది రైతులకు ఖాతాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్టు తెలిపారు. రైతు బీమా ద్వారా 393 మందికి బీమా మొత్తాన్ని అందజేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 362 మందికి అందజేశామని మిగతా వారికి కూడా త్వరలోనే అందజేస్తామన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి పత్తి 340,000 ఎకరాలు, వరి 59212 ఎకరాల్లో పంట పండిస్తున్నారని తెలిపారు. దీనికోసం డీఏపీ 609 మెట్రిక్ టన్నులు, యూరియా 18 వేల మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 2 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉంచామని ఇప్పటికే రైతులు కొంతవరకు తీసుకువెళ్లారని తెలిపారు. ఇంకా పత్తి గింజల ప్యాకెట్లు రైతులకు సరిపడా అందుబాటులో ఉన్నాయని, 7900 కందుల ప్యాకెట్లు అందుబాటులో ఉంచామన్నారు. జిల్లాలో 112 క్వింటాళ్ల పచ్చి రొట్ట ఎరువు విత్తనాలు రాయితీతో పంపిణీ చేసినట్లు వివరించారు. రైతులు కొనుగోలు చేసిన గింజల ద్వారా పంట రాకుంటే జిల్లాలో రెండు లీగల్ అడ్వైజర్ కౌన్సిల్ ఫిర్యాదు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసిఫాబాద్‌తో పాటు సిర్పూర్(టి) రైతు వేదికల్లో ఈ ఫిర్యాదు కేంద్రాలుంటాయని వీటి ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా విత్తనాలతో పాటు ఎరువులు కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఎవరైనా ఇబ్బంది పడితే నేరుగా తన దృష్టికి సమస్య తీసుకువస్తే వెంటనే పరిష్కారం కోసం కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఆన్‌లైన్‌లో ప్రత్యేక అప్లికేషన్ ద్వారా రైతుల వేసిన పంట నమోదు చేయడం జరిగిందని వివరించారు. రైతులు విత్తనాలు వేసినప్పటినుండి పంట చేతికి వచ్చేవరకు వారికి నిరంతరం అందుబాటులో ఉంటామని తెలిపారు.



రైతుల సహకారమే తమ లక్ష్యం

నవతెలంగాణ-సిర్పూర్(టి)



సిర్పూర్ పీఏసీఎస్ పరిధిలో ఉన్న రైతులందరికీ ఖరీఫ్, రబీ సీజన్‌లో వారికి కావాల్సిన ఎరువులను సకాలంలో అందించేలా పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని సిర్పూర్(టి) పీఏసీఎస్ సీఈఓ జే.రాకేష్ తెలిపారు. మండలంలో గ్రామీణ ప్రాంతాల రైతులందరూ మా బ్యాంకులో సభ్యత్వం కలిగి ఉన్నారని, ప్రతి పంట సాగు సీజన్‌లో వారికి కావాల్సిన రుణాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందిస్తున్నామన్నారు. మా సహకార బ్యాంకులో 2600 మంది సభ్యులు, 1500 మంది రుణాలు తీసుకొని లబ్ధిపొందుతున్నారు. ఖరీఫ్ సీజన్‌లో 860 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ రైతులకు అందించామని వివరించారు. ఈ పంట కాలపు సీజన్‌లో 1000 మెట్రిక్ టన్నుల యూరియా, డీఏపీ సబ్సిడీ ద్వారా అందివ్వాలని ఆదిలాబాద్ మార్క్‌ఫెడ్‌కు ప్రతిపాదన పంపించామన్నారు. ఇప్పటి వరకు240 మెట్రిక్ టన్నులు యూరియా, డీఏపీ మాత్రమే పంపించారని తెలిపారు. రైతులందరికీ ఒకే దఫాలో 8 లారీల లోడు పంపిణీ చేయాలని చెప్పితే, వారు మాత్రం వారానికి రెండు లోడ్స్ మాత్రం పంపిస్తున్నారని, ఈ సంవత్సరం ఆదిలాబాద్ మార్క్‌ఫెడ్‌కు రూ.10 లక్షల గ్యారెంటీ హామీ ఇచ్చామని పేర్కొన్నారు. ఈ విధంగా పంపిస్తే రైతులకు సకాలంలో యూరియా, డీఏపీ అందించడంలో ఇబ్బందిగా ఉంటుందన్నారు. అధికారులు స్పందించి రైతులందరికీ సకాలంలో ఎరువులు అందించాలని కోరుతున్నారు. మండలంలోని రైతులు దళారులను నమ్మి అధిక రేట్లు పెట్టి ఎరువులను కొనవద్దని, ఎరువులు కావాల్సిన రైతులు నేరుగా బ్యాంక్ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

రైతులకు అందుబాటులో ఉంటాం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రైతులకు వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయ ఫలితంపై ఆధారపడడమే కాకుండా వంశపారంపర్యంగా వస్తున్న మూసపద్ధతిలో ఎటువంటి అవగాహన లేకుండా కూడా పంటలు వేసే ప్రమాదం ఉంది. ఆదివాసి ప్రాంతమైన ఆసిఫాబాద్ జిల్లాలో ఇటువంటి సందర్భం సర్వసాధారణం. అటువంటి వారికి అవగాహన కల్పించడంతోపాటు రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటామని చెబుతున్న వావుదాం ఏఈఓ గంట రాము నవ తెలంగాణతో మాట్లాడారు. తాను పనిచేసే ప్రాంతంలో ఎక్కువగా గిరిజనులు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. వీరికి నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు ఎప్పటికప్పుడు ఎరువులు అందజేస్తున్నట్లు వివరించారు. ప్రభుత్వ పథకాలు సరైన విధంగా అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రైతు బంధు, రైతు బీమా సరైన సమయంలో వచ్చే విధంగా చూస్తున్నట్లు వివరించారు. దుక్కి దున్నిన నాటినుండి పంట చేతికి వచ్చేవరకు వారికి సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో రైతులు వేసిన పంటలను గుంటల వారీగా ఆన్లైన్ పోర్టల్ లో నమోదు చేస్తున్నట్లు వివరించారు. రైతులకు అండగా ఉంటామని వారి సంక్షేమమే తమ లక్ష్యమని తెలుపుతూ, ఖరీఫ్ సీజన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



ప్రభుత్వ నిబంధనల మేరకు అమ్మకాలు

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రభుత్వ నిబంధనల మేరకు ఎరువులు అమ్ముతున్నట్లు కళావతి ట్రేడర్స్ యజమాని మహేందర్ తెలిపారు. ఖరీఫ్ పంట కాలం సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ రైతులకు ఎరువులు ప్రభుత్వం నిబంధన మేరకు అమ్ముతున్నామన్నారు. వ్యవసాయ అధికారుల సూచనల మేరకు రైతులు ఎరువులు వాడాలన్నారు. గతంలో లాగా ఇంకా మూస పద్ధతి రైతుల్లో పోవడం లేదని పేర్కొన్నారు. తాను వ్యవసాయంతో అనుబంధం కలిగి ఉండడంతో పాటు వ్యవసాయ విద్యను చదువుకున్నానని రైతులకు పంట దిగుబడికి సంబంధించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా ఫెర్టిలైజర్ దుకాణ యజమానుల బాధలను గుర్తించి వాటిని తీర్చే దిశగా ప్రయత్నం చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.




పొద్దున్నే లేచి పొలం బాట పట్టి
ఆరుగాలం శ్రమించి ఆకలి తీర్చేవారే రైతులు
రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
ప్రొ॥ శంకర్ నాయుడు
శ్రీ హర్ష సీడ్స్, పెస్టిసైడ్, ఫర్టిలైజర్
గ్రామం, మండలం నేరడిగొండ, జిల్లా ఆదిలాబాద్



వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
మీ శ్రేయోభిలాషి - తాంసి, భీంపూర్


వర్షాలు విరివిగా కురవాలి. రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
జై గురు దత్తా సీడ్స్, ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్
ఏనుగు రవీందర్ రెడ్డి
కాన్పమేడిగూడ(ఆర్), మం॥ జైనథ్, సెల్: 7013362625


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ రాజేశ్వర్
సెల్: 9912025509
రాజశ్రీ సీడ్స్ & ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్
గ్రామం దన్నూర్ (బి), మండలం బోథ్, జిల్లా ఆదిలాబాద్


వర్షాలు విరివిగా కురవాలి. రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ సి.హెచ్. కిరణ్
సెల్: 8317678873
శ్రీ లక్ష్మీ సీడ్స్ & ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్స్
గ్రామం సొనాల, మండలం బోథ్, జిల్లా ఆదిలాబాద్


ఆదిలాబాద్ జిల్లా, తలమడుగు మండల రైతు సోదరులకు, రైతు కూలీలకు
ఏరువాక శుభాకాంక్షలు
మా వద్ద : అన్ని కంపెనీల ఎరువులు, పురుగు మందులు,
విత్తనములు, నాణ్యమైనవి సరసమైన ధరలకు లభించును.
ప్రొ॥ గడ్డం నవీన్
సెల్ నెం. 9491962285
9490141770
M/s. MANIKANTA TRADERS
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
D.No. 1-158/1, Main Road, SUNKIDI, Mdl Talamadugu, Dist Adilabad (T.S)


మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే రైతు సోదరులకు
ఏరువాక
శుభాకాంక్షలు
Pro. B. DATTHU
Cell : 9676159919
INDU SEEDS & PESTICIDES
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
Vill KUCHALAPUR, Mdl Talamadugu, Dist: ADILABAD


ఓం సాయి సీడ్స్ & పెస్టిసైడ్స్
మా వద్ద ఎరువులు, పురుగు మందులు
మరియువిత్తనములు లభించును
గ్రా॥ వడూర్, మం॥ భీంపూర్, జి॥ఆదిలాబాద్


మట్టితో మమేకమై
ఆరుగాలం శ్రమించి.
హలాలు పట్టి పొలాలు దున్ని
నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతన్నలకు ఏరువాక
శుభాకాంక్షలు
ప్రొ॥ ఎం. రవీందర్ యాదవ్
సెల్: 9949622317


సాత్విక్ ట్రేడర్స్
సీడ్స్, పెస్టిసైడ్ అండ్ ఫర్టిలైజర్
గ్రా॥, మం॥ భీంపూర్, జిల్లా ఆదిలాబాద్


వానాకాలం సీజన్
వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు
శుభాకాంక్షలు
ప్రొ॥ కొమ్మవార్ మనోజ్
సెల్ : 9849075836
మా వద్ద అన్ని రకముల విత్తనములు,
పురుగు మందులు, ఎరువులు లభించును



వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ గంగారెడ్డి
సెల్ : 773088151
మణికంఠ సీడ్స్ & పెస్టిసైడ్స్
కాన్పమేడిగూడ(ఆర్), మం॥ జైనథ్,జి॥ ఆదిలాబాద్


రైతు సోదరులకు శుభాకాంక్షలు
ప్రొ॥ అనిల్
సెల్:9490231344
సాయికృప
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రామం మర్లపల్లి, మండలం బోథ్
జిల్లా ఆదిలాబాద్


రైతు సోదరులకు శుభాకాంక్షలు
ఎన్ రాజేశ్వర్ రెడ్డి
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రామం పొచ్చెర, మండలం బోథ్
జిల్లా ఆదిలాబాద్, సెల్ 9440367922


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
సీడ్స్, ఫర్టిలైజర్స్ & పెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ - కప్పర్ల, మం॥ తాంసి


పొద్దున్నే లేచి పొలం బాట పట్టి
ఆరుగాలం శ్రమించి ఆకలి తీర్చేవారే రైతులు
రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
జై హనుమాన్ ట్రేడర్స్
సిరికొండ, జిల్లా ఆదిలాబాద్. సెల్ నెం: 6303681103
ప్రొ॥ జాదవ్ రమేష్



సిరికొండ మండల రైతులకు, ప్రజలకు, మిత్రులకు,
అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు
రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
మా వద్ద : అన్ని కంపెనీల ఎరువులు, పురుగు మందులు,
విత్తనములు, నాణ్యమైనవి సరసమైన ధరలకు లభించును.
ప్రొ॥ సూర్యవంశీ భానుదాస్
సెల్ నెం. 9110501815, 8008770708
M/S. ANNADATA FERTILIZERS
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
D.No. 4-47 PONNA X ROAD, Mdl. Sirikonda, Dist: Adilabad (T.S)


సిరికొండ మండల రైతులకు, ప్రజలకు, మిత్రులకు,
అధికారులకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు
రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
మా వద్ద: అన్ని కంపెనీల ఎరువులు, పురుగు మందులు,
విత్తనములు, నాణ్యమైనవి సరసమైన ధరలకు లభించును.
జగదాంబ ఫెర్టిలైజర్స్, సీడ్స్ & పెస్టిసైడ్స్
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
Sirikonda, Dist: Adilabad (T.S)
ప్రొ॥ రాథోడ్ ప్రతాప్
సెల్: 9398488879


మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని
నేల తల్లి కడుపులో బంగారు పంటలు పండించే
రైతులకు ఏరువాక శుభాకాంక్షలు
కదం సూర్యకాంత్
మాజీ సర్పంచ్-సొంపల్లి,
బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు


రైతు సోదరులకు
శుభాకాంక్షలు
ప్రొ॥ జానకొండ శ్రీకాంత్
శివ గణేష్
పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥, మం॥ తాంసి, జి॥ఆదిలాబాద్


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు
శుభాకాంక్షలు
రాజారాజేశ్వర
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రామం, మండలం భీంపూర్
జిల్లా ఆదిలాబాద్
వర్షాలు విరివిగా కురవాలి...
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
సేంద్రీయ ఎరువులు వాడండి.
భూసారాన్ని పెంచండి...
ప్రొ॥ ముత్యపు రాజు
సెల్:8106322281
మా వద్ద ఎరువులు, పురుగు మందులు మరియు
విత్తనములు లభించును


పొద్దున్నే లేచి పొలం బాట పట్టి
ఆరుగాలం శ్రమించి
ఆకలి తీర్చేవారే రైతులు
రైతు సోదరులకు
శుభాకాంక్షలు
ప్రొ॥ సంతోష్
గాదేవార్ ఆగ్రో
ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ & సీడ్స్
గ్రా॥, మం॥ భీంపూర్, జి॥ఆదిలాబాద్

రైతులు ఆయిల్ పామ్‌పై దృష్టి సారించాలి

- ఇన్‌చార్జీ ఏఓ అరుణ



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రైతులు ఆయిల్ పామ్ మొక్కల పెంపకంపై అధిక దృష్టి సారించాలని మండల ఇన్‌చార్జీ వ్యవసాయ అధికారిని అరుణ అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా నవ తెలంగాణతో ఆమె మాట్లాడారు. మన దేశంలో నూనె గింజలకు అధిక డిమాండ్ ఉందన్నారు. రైతులకు అధిక లాభాలు వచ్చే ఆయిల్ పామ్ వంటి నూనె గింజలతో పాటు పప్పు దినుసుల సాగుచేయాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం హార్టికల్చర్ శాఖ ద్వారా 90శాతం రాయితీని అందిస్తుందన్నారు. పప్పు దినుసులైన మినుములు, పెసర్లు, సోయా వంటి అంతర పంటలకు సాగు చేయవచ్చునని పేర్కొన్నారు. 3, 4 సంవత్సరాల లోపు ఆయిల్ పామ్ సాగుతో ప్రతియేటా ఆదాయం వస్తోందన్నారు. అంతర పంటలకు అయ్యే ఖర్చులు పెట్టుబడి సాయం సైతం ప్రభుత్వం అందిస్తుందని వెల్లడించారు. రాబోయే రోజుల్లో రసాయనిక ఎరువులు వాడటం వల్ల భూసారం తరిగిపోయే అవకాశముందని, దాని నివారణకు సేంద్రియ ఎరువులపై దృష్టి సారించాలన్నారు.

సేంద్రియ ఎరువులతో పండించిన వివిధ కూరగాయలకు ఇప్పుడే పట్టణాలలో, రైతు బజారులో మంచి డిమాండ్ ఉందన్నారు. దీంతో పాటు రైతులు మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పప్పు దినుసులు, మొక్కజొన్న వంటి పంటలను సాగు చేయాలని తెలిపారు.

సూచనల మేరకే రైతులు మందుల పిచికారి చేయాలి



నవతెలంగాణ-బోథ్

వ్యవసాయాధికారుల సూచనల మేరకే రైతులు మందుల పిచికారి చేయాలని ఏఈఓ వాజీద్ అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. రైతులు ఆరుగాలం కష్టించి పండించే పంటలకు సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే పంట దిగుబడి అధికంగా ఉంటుందని అదేవిధంగా పంటలకు ఎరువులు, పురుగుమందులు వాడకంలో కూడా విచ్చలవిడిగా వాడకుండా వ్యవసాయ అధికారుల సూచన మేరకు వాడినట్లయితే మంచి దిగుబడి సాధించవచ్చని అన్నారు. మండలంలోని సొనాల, గుర్రాల తండా, గుట్ట పక్క తండా, దేవుల నాయక్ తండ, చింతల్ బోరి, ఘన్‌పూర్, పంచాయతీల ఏఈఓగా విధులు నిర్వహిస్తూ, రైతులకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ, సలహాలు, సూచనలు అందిస్తున్నామని తెలిపారు. తమ పరిధిలో 7వేల 600 సాగు భూమి ఉండగా, అందులో 5వేల 120 పత్తి, 1730 సోయా, 300 ఎకరాల్లో మొక్కజొన్న, 450 ఎకరాల్లో కంది, పెసరు, మినుము సాగవుతుందని అన్నారు. ఇప్పటికే రైతులు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఈ తరుణంలో వారు వేసే పంటలు ఎలా ఉండాలి. వాటి యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించడం జరుగుతుందని అన్నారు. రైతులు ఎక్కువ సాగు పంటలు వర్షాధారం మీదనే ఆధారపడి ఉన్నది. ఈసారి పత్తి పంట సుమారు 75 శాతం సాగు చేయడం జరుగుతుందన్నారు. ఒకే పొలంలో ఎప్పుడు ఒకే సరళ రకమైన పంట వేయడం అంత శ్రేయస్కారం కాదు. అందుకే రైతులకు పంట మార్పిడి గురించి రైతు వేదికలో సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎరువులు పురుగుమందులు నిల్వ చేసి అమ్మడం చట్టరీత్యా నేరమని ఎవరైనా సరే ఎటువంటి అనుమతులు లేకుండా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు అమ్మితే శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. తమ పరిధిలోని ఈసారి కొత్త పోడు భూములు, రైతులకు ఇప్పటి వరకు రైతుబీమా చేయించుకొని, రైతులకు ప్రభుత్వం బీమా అవకాశాన్ని కల్పిస్తుందని అన్నారు. సేంద్రియ ఎరువులు వాడకం వలన నేల భౌతిక రసాయన సారవంతమైన సూక్ష్మ పోషకాల లోపాలు నివారించబడి అన్ని పోషకాల మధ్య భూమిలో సమతుల్యం ఏర్పడి, అధిక దిగుబడి వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. సేంద్రియ ఎరువులు, పశువుల కంపోస్ట్, పిండి ఎరువులు, వర్మి కంపోస్ట్, కోళ్ల పెంట, గొర్రెల పెంట, పంటలకు వాడాలని సూచించారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలి



నవతెలంగాణ-తాంసి

రైతులు పంటల యాజమాన్యం పద్ధతులపై అవగాహన కలిగి ఉండాలని ఏఓ రవీందర్ అన్నారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడారు. తాంసి మండలంలో మొత్తం 17 వేల 171 వందల ఎకరాల్లో పంటలు సాగు చేయడం జరుగుతుంది. అందులో 14 వేల 599 ఎకరాల్లో పత్తి సాగు, 1399 ఎకరాల్లో కంది సాగు, 1170 ఎకరాల్లో సోయా పంట సాగు చేయడం జరుగుతుంది. భీంపూర్ మండలంలో 30 వేల 309 ఎకరాలలో సాగుభూమి ఉండగా, 25వేల 690 ఎకరాల్లో పత్తి పంట సాగు చేస్తున్నారు. 3369 ఎకరాల్లో కంది పంట, 1138 ఎకరాల్లో సోయపంట సాగు రైతులు సాగు చేస్తున్నారు. రైతులకు వివిధ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు మా సిబ్బంది రైతులకు అందుబాటులో ఉంటూ అన్ని విధాల సూచనలు ఇస్తున్నారు. ఈ సంవత్సరం నకిలీ పత్తి విత్తనాలు అరికట్టడానికి పోలీస్ సిబ్బందితో పాటు మా సిబ్బంది కలిసి ఎప్పటికప్పుడు విత్తనాల విక్రయ దుకాణాలను తనిఖీ చేశాం. నకిలీ విత్తనాలను అరికట్టాం. రైతులకు అవసరమైన ఎరువులు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ ద్వారా అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుంది. పంటలపై పిచికారి చేసే క్రిమిసంహారక మందులను ప్రభుత్వం అనుమతి ఉన్న మందులను పిచికారి చేయాలని, రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వర్షాకాలంలో వేసిన పంటల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ప్రతి రైతులు తమ పంటలను ఏఈఓ దగ్గర నమోదు చేసుకోవాలని తెలియజేశారు. పంటలకు వేసే ఎరువులు క్రిమిసంహారక మందులను వ్యవసాయ అధికారుల సలహాల సూచనల మేరకే వినియోగించాలని రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం.

మార్కెట్‌లో అమ్మితేనే రైతులకు లాభం

- పీఏసీఎస్ సీఈఓ గోలి స్వామి



నవతెలంగాణ-బోథ్

మార్కెట్‌లో పంటలు అమ్మితేనే రైతులకు లాభం చేకూరుతుందని పీఏసీఎస్ సీఈఓ గోలి స్వామి తెలిపారు. వ్యవసాయ రంగం ప్రత్యేక సంచిక సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. రైతులు పండించిన పంటలు మార్కెట్‌లో అమ్మితేనే రైతు లాభాలు గడించవచ్చున్నారు. బయట వ్యాపారులకు అమ్మితే కాంటాలు ధర విషయాల్లో రైతుల దగా పడే ప్రమాదం ఉందన్నారు. అలాగే సహకార సంఘంలో 17వేల 200 మంది రైతులకు తక్కువ వడ్డీతో దీర్ఘ స్వల్పకాలిక రుణాలు ఇస్తుందని అన్నారు. వివిధ రకాల రుణాల మంజూరులో జిల్లా కేంద్ర సహకార బ్యాంకు రైతులకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. దీర్ఘకాలిక రుణాలు వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు రుణాలు అందిస్తున్నామన్నారు. అతి తక్కువ సమయంలో రుణాలు మంజూరు చేస్తున్నాం. రైతు సోదరులతో పాటు ఇతర సొంతింటి కల నిజం చేసేందుకు, హోమ్ లోన్స్ కూడా ఇస్తున్నాం. రైతులు పొలం సాగు వ్యవసాయ పనిముట్లు అందిచడం జరుగుతుందని అన్నారు. పీఏసీఎస్ పరిధిలో బోథ్, నేరడిగొండ, బజార్‌హత్నూర్, మండలాల రైతులకు బోథ్ మార్కెట్ యార్డులో జొన్న, సోయా, మొక్కజొన్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించడం జరుగుతుందని అన్నారు. రైతులు మార్కెట్ యార్డులో పంటలు అమ్ముకునే సమయంలో రైతులకు మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. రైతులకు పంటలకు సరిపడే ఎరువులు డీఏపీ, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు కొరత లేకుండా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఖరీఫ్, రబీ సీజన్‌లో ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై సోయా, శనగ, పంటలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందించడం జరుగుతుంది.

తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించాలి



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

రైతుకు పెట్టుబడి భారంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందాలని, ఏఈఓ కరుణ సూచించారు. వ్యవసాయ రంగ ప్రత్యేక సంచిక సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. అధిక సాంద్రత పద్ధతిలో పత్తిని సాగు చేయడం వల్ల మొక్కలు దగ్గర దగ్గర ఉండటంతో అధిక దిగుబడి వస్తుందని తెలిపారు. రైతులు ఈ పద్ధతిని అవ లంబించాలన్నారు. పత్తి, సోయా పంటలపై ఆశించే వివిధ రకాల చీడ పురుగుల నివారణకు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించాలని సూచించారు. విచ్చల విడిగా పురుగుమందులను స్ప్రే చేయొద్దని అన్నారు. అధిక పురుగుమందులు వాడటంతో పెట్టుబడి ఎక్కువవుతుందని అన్నారు. రైతులు పత్తి పంటకు ఒక ఎకరానికి కేవలం ఒక బ్యాగుకు 50కిలోల ఎరువును వాడాలన్నారు. మోతాదుకు మించి ఎరువులను వాడటం వలన భూసారం తగ్గుతుందని పేర్కొన్నారు. తమ భూమికి అనువుగా పంటలకు కావల్సిన వివిధ రకాల ఎరువులను, పోషకాలను వాడాలన్నారు. దీని కోసం రైతులు తమ పొలములో మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్షలను చేయించు కోవాలని కోరారు.

కోటి ఆశలతో ఖరీఫ్ సాగు

● జిల్లాలో 3.5 లక్షల ఎకరాల్లో పంటల సాగు ● ఇప్పటికే పత్తి విత్తుకున్న రైతులు ● వరి నారుమళ్లు సిద్ధం



ఈ ఏడాది రుతు పవనాలు ముందే వచ్చే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ ప్రకటించింది. కానీ జూన్ నెల వర్షాలు ఆశించిన స్థాయిలో కురవలేదు. జూలై రెండవ వారం నుంచి వర్షాలు కురువడంతో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు సన్నద్ధం అవుతున్నారు. ఇప్పటికే పత్తి విత్తిన రైతులు కలుపు దశకు చేరాయి. వరి నారు మల్లు సిద్ధం చేసి సాగు నీటికీ ఎదురుచూస్తున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఖరీఫ్ సాగు యాక్షన్ ప్లాన్ రూపొందించారు.

నవతెలంగాణ-హాజీపూర్

జిల్లా రైతులు కోటి ఆశలతో ఖరీఫ్ సాగు మొదలెట్టారు. జిల్లాలో 3.5లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో 1.7లక్షల ఎకరాల్లో పత్తి, 1.6 లక్షల ఎకరాల్లో వరి సాగు, ఇతర పంటలు సాగు చేస్తున్నారు. జూన్ నెలలోనే పత్తి విత్తుకున్నా రైతులు ఇప్పుడు కలుపు నివారణ పనుల్లో నిమగ్నం అయ్యారు. ఇక వరి సాగు రైతులు నారు మళు సిద్ధం చేసుకుని సాగు నీటికీ ఎదురు చూస్తున్నారు. బోర్లు, వ్యవసాయ బావులు వున్న రైతులు నాట్లు వేస్తున్నారు. కంది, పెసర, కూరగాయల సాగు మొదలైంది. ఇక ఎరువులు, పంట రుణాలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

రుణ ప్రణాళిక సిద్ధం


పంటల సాగుకు అనుగుణంగా పెట్టుబడి రుణం కోసం ఈ ఏడాది రూ.1970 కోట్లు అందించేందుకు బ్యాంకు అధికారులు సిద్ధమ య్యారు. గత ఏడాది రూ.1760 కోట్లు కాగా ఈఏడాది రూ.210 కోట్లు రుణ లక్ష్యం పెంచారు. దీంతోపాటు విత్తనాలు, ఎరువుల కొను గోలుకు కొత్త ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఈ ఏడాది రైతుబంధు పథకం ద్వారా ఖరీఫ్ పెట్టుబడి సాయం ఎకరానికి రూ.7,500 చొప్పున రైతులకు ఆందించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోం ది. ఈ ఖరీఫ్ నుంచి పంటల బీమా, వరికి క్వింటాలు రూ.500 బోనస్ ప్రకటించింది. రూ.2లక్షల రుణమాఫీకి ప్రక్రియ ప్రారంభం అయింది. మొదటి విడతలో జిల్లాలో 29 వేల మంది రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ అయినట్లు అధికారులు చెబుతున్నారు.

పెరగనున్న సాగు విస్తీర్ణం

వానాకాలం సాగు విస్తీర్ణానికి అను గుణంగా విత్తనాలు ఎరువులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. గతేడాది 3,35,517 ఎకరాల్లో పంటలు సాగు కాగా ఈయే డాది సాగు విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేశారు. 3.5 లక్షల ఎకరాలు సాగు అవు తుందని వ్యవసాయ అధికారులు ప్రణాళిక సిద్ధం చేసి వ్యవసాయ శాఖ కమిషనర్‌కు అందించారు. జిల్లాలో అత్యధికంగా పత్తి, వరి పంటలు సాగవు తాయని అంచనా వేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో డిమాండ్ నేపథ్యంలో పత్తి సాగు విస్తీర్ణాన్ని పెంచేలా ప్రభుత్వం సూచిస్తున్నట్లు తెలుస్తోంది. గత అనుభవాల దృష్ట్యా అధిక వర్షాలకు పంటలు మునిగి పోయే ప్రమాదం పొంచివున్న నేపథ్యంలో అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాల్సి ఉంది. గత పంట నష్టం తాలూకు పరిహారం ఇప్పటికీ అందలేదు. సాగు నీరు అందించే ఏర్పాట్లలో అధికారులు, ప్రజాప్రతినిధులు నిమగ్నమయ్యారు.

కూరగాయల నారుతో అధిక లాభాలు

● తక్కువ పెట్టుబడి ఎక్కువ ఆదాయం ● విభిన్న తరహాలో సాగు చేస్తున్న యువరైతు



నవతెలంగాణ-మంచిర్యాల

సాంప్రదాయ పంటలతో పెద్దగా లాభం చేకురక పోవడంతో ఈ మధ్య కాలంలో కొందరు రైతులు విభిన్న రకాల మార్గాలను ఎంచుకుంటున్నారు. కూరగాయలు, పూల మొక్కల నారు పెంపకంలో రాణిస్తూ మంచి ఆదాయాన్ని గడిస్తున్నారు. నెల్లూరుకు చెందిన రవి కుమార్ గత 10 సంవత్సరాల నుంచి పూల మొక్కలు, కూరగాయల నారు పెంచుతూ రైతులకు అందిస్తున్నాడు. ఆంధ్ర ప్రాంతంలో కొన్ని చోట్ల వెజిటబుల్ నర్సరీలు ఏర్పాటు చేసి రైతులకు కావాల్సిన నారు మడి అందిస్తుండేది. అదే క్రమంలో తెలంగాణలోని పలు చోట్ల నర్సరీలు ఏర్పాటు చేసి రైతుల అవసరాలకు తగ్గ కూరగాయలు, పూల మొక్కల నారును అందించాలనే ఉద్దేశ్యంతో మంచిర్యాల జిల్లాలోని అంకత్‌పల్లి, ఇటిక్యాల గ్రామాల్లో ఎకరం భూమి లీజుకు తీసుకొని కూరగాయలు, పూల మొక్కల నారు పెంచుతున్నాడు. ఎకరం విస్తీర్ణంలో షెడ్లను ఏర్పాటు చేసుకొని వివిధ రకాల కూరగాయల నారును పెంచుతూ రైతుల అవసరాలను తిరుస్తున్నాడు. కూరగాయలు సాగు చేయాలంటే రైతులు ముందుగా నారును సిద్ధం చేసుకోవాలి. ఇందుకోసం గతంలో రైతులు తమ పొలాల వద్ద నారుమడులు సిద్ధం చేనుకునేవారం. వాతావరణంలో మార్పులు తలెత్తడంతో నారు ఎదగక పాడై పోయేది. ప్రస్తుతం ఇలాంటి నర్సరీలు వచ్చాక రైతులకు మేలు జరుగుతుంది. నారు కోసం రైతులు ఇతర జిల్లాలకు వెల్ల వలసి వచ్చేది. స్థానికంగా ఇలాంటి నర్సరీలు ఏర్పాటు అవడంతో పెద్ద సంఖ్యలో అన్నదాతలు ఇక్కడికి వచ్చి నారును కొనుగులు చేస్తున్నారు. మరి కొందరు వారి సాగుకు కావాల్సిన నారును ముందుగానే నిర్వాహకుడికి తెలియజేసి ముందస్తుగా ఆర్డర్‌లు ఇస్తున్నారు.

తక్కువ కర్చు ఎక్కువ లాభాలు

ఒక ఎకరం విస్తీర్ణంలోలో నర్సరీ ఏర్పాటు చేస్తే రూ.50 నుండి రూ.60 వేల వరకు కర్చు అవుతుండగా సీజన్‌లో నెలకు రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం ఉంటుందని నిర్వాహకులు చెబుతున్నారు. ఎక్కువగ టమాటా, మిరప, వంకాయ, క్యాబేజి, క్యాలి ఫ్లవర్, బంతి, చామంతి నారును పెంచుతున్నారు. టమాటా, క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్ విత్తనాలు మొలకెత్తడానికి మూడు నుంచి నాలుగు రోజుల సమయం పడుతుండగా పొలాల్లో నాటేందుకు 15 నుంచి 20 రోజులు సమయం పడుతుంది. మిరప, వంకాయ 25 రోజుల నుంచి 30 రోజుల సమయానికి పూర్తి స్థాయి అందుబాటులోకి వస్తాయి. కల్తీ విత్తనాల ద్వార నారు, నాణ్యత లేని నారు పెంపకాన్ని అరికట్టేందుకు ప్రభుత్వం నర్సరీ యాక్టును తీసుకు వచ్చింది. నిర్వాహకులు ఇందులో తమ వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది, తద్వారా రైతులకు మంచి కూరగాయల నారును అందివ్వచ్చని వ్యవసాయ శాఖ అధికారులు చెప్తున్నారు.

అన్ని రకాల నారు పెంచుతున్నాం

రవి కుమార్, యువ రైతు



నర్సరీలో అన్ని రకాల కూరగాయల నారును పెంచుతున్నాం. రైతుల అవసరాల మేరకు పూర్తి స్థాయిలో నారును అందుబాటులో ఉంచి తక్కువ ధరకే అందిస్తున్నాం. నర్సరీ ద్వారా నేను ఉపాధి పొందడమే కాకుండా పది మందికి ఉపాధి కలుగుతుంది. రైతుల కోరిక మేరకు పూల మొక్కల నారును కూడా అందుబాటులో ఉంచుతున్నం, కూరగాయల నారు పండించే నర్సరీలను గుర్తించి ప్రభుత్వం నుంచి సబ్సిడీ లాంటి సదుపాయాలు కల్పిస్తే నాలాంటి యువకులకు ప్రోత్సహించినట్లు ఉంటుది.

సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు జాగ్రత్తలు పాటించాలి

● రాకేష్, పశువైద్యాధికారి భీమారం

నవతెలంగాణ-జైపూర్



సీజనల్ వ్యాధుల పట్ల పశుపోషకులు జాగ్రత్తలు పాటించాలని భీమారం పశువైద్యాధికారి రాకేష్ తెలిపారు. పశువుల్లో వ్యాప్తి చెందు వ్యాధులు, నివారణ చర్యల విషయమై నవతెలంగాణతో మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ఉచితంగా టీకాలు వేయడం ద్వార వ్యాధుల వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. వర్షాకాలంలో కలుషితమైన గాలి, నీరు తాగడం ద్వార పశువుల్లో గాలికుంటు వ్యాధి వ్యాప్తి చెందుతుందని అన్నారు. గిట్టలు కలిగిన ప్రతి జీవికి గాలికుంటు వ్యాధి వచ్చే అవకావం ఉంటుందని ముందుస్తుగా టీకా వేయించుకుంటేనే పశువుల్లో రోగ నిరోధక శక్తి పెరుతుందని తెలిపారు. గాలికుంటు వ్యాధి సోకిన పశువు 104 నుండి 105 డిగ్రీల జ్వరంతో నోటిలో, గిట్టల మధ్య పుండ్లు పుట్టి పశువులు నడువలేని స్థితికి చేరుకుంటాయని తెలిపారు. అదేవిధంగా గొంతు వాపు వ్యాధి లేదా గరిక వ్యాధి వర్షాకాలం సీజన్‌లోనే వస్తుందని అన్నారు. సూక్ష్మజీవుల ద్వార సంక్రమించే ఈ వ్యాధి కలుషితమైన నీరు, మేతతో రోగనిరోధక శక్తి తగ్గి కంటి నుండి నీరు, నోటి నుండి నురుగు కారుతుందని తెలిపారు. ఫలితంగా పశువులు శ్వాస పీల్చడానికి ఇబ్బంది పడుతుందని, గొంతు కింద నీరు ఆగి గొంతు వాపు వస్తుందని అన్నారు. ఈ వ్యాధి సోకిన పశువులను మంద నుండి వేరు చేసి ప్రత్యేకమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదేవిధంగా జబ్బ వాపు వ్యాధి బ్యాక్టీరియా ద్వార పశువుల్లో వ్యాప్తి చెందుతుంది. 6 నుండి 24 నెలల లోపు జీవాలకు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ వయస్సు గల పశువులకు రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటున్నందుని, వర్షాకాలం ముందే వ్యాధి నిరోధక టీకాలు వేయించడం ద్వార వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చునని తెలిపారు. వర్షాకాలంలో పచ్చిగడ్డి విపరీతంగా పశువులకు ఆహారంగా అందుతుంది. పచ్చిగడ్డి మేస్తున్నప్పుడు పశువుల కడుపులోకి పరాన్న జీవులు వెల్లడం ద్వార పశువుల్లో చిటుకు వ్యాధి వ్యాప్తి చెందుతుందని తెలిపారు. వ్యాధి సోకిన పశువు చాల తక్కువ సమయంలో మృత్యువాతన పడే అవకాశం ఉంటుంది. వ్యాధిని గుర్తించిన వెంటనే పశువైద్యాధికారిని సంప్రదించి ప్రత్యేక వైద్య సేవలు అందించాలని తెలిపారు.

వరి పంటకే అధిక ప్రాధాన్యత

● సంగీత, మండల వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-జన్నారం




మండలంలో మొత్తం 29 గ్రామపంచాయతీలు 33 గ్రామాల్లో అధికంగా వరి పంట సాగు చేసేందుకే రైతులు అధిక ప్రాధాన్యత చూపుతున్నారని మండల వ్యవసాయ అధికారి సంగీత తెలిపారు. మొత్తం మండలంలో ఇప్పటి వరకు 22037 ఎకరాలు, అందులో 17 563 ఎకరాలు వరి పండిస్తున్నారని అన్నారు. 3910 ఎకరాలలో పత్తి పండిస్తుండగా, 159 ఎకరాలు కంది, 140.34 ఎకరాల్లో మిరప పంటలతో పాటు ఇతర పప్పు దినుసుల పంటలు పండిస్తున్నారని అన్నారు. మొత్తం మండలంలో గతంలో 14792 మంది రైతులు రైతు బంధు తీసుకున్నారు. మొత్తం మండలంలో 259 ఎకరాల బీడు భూమి ఉన్నట్లు, రెవెన్యూ అధికారులు గుర్తించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష లోపు రుణమాఫీ చేసిన సందర్భంలో జన్నారం మండలంలో 4273 మంది రైతులకు ఈ లబ్ధి చేకూరిందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో రైతులు వేసుకునే పంటలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించామన్నారు. కడెం ప్రాజెక్టు ద్వారా నీరు విడుదలైన వెంటనే నార్లు పోసుకున్న రైతులు నాటు వేసుకోవాలని సూచించారు. వరి నారు ముదిరిపోకముందే నాట్లు వేసుకుంటే మంచి దిగుబడి వస్తుందన్నారు. మండలంలో ఇప్పటికే బోరు బావుల కింద నాట్లు వేసుకుంటున్నారన్నారు. రైతులకు కావలసిన ఎరువులు అందుబాటులో ఉంచామని తెలిపారు. రైతులకు ఎప్పటికప్పుడు అన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి సలహాలు సూచనలు అందిస్తున్నామన్నారు.


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
S.K. BASEER
Cell : 8328609427
H.K.G.N TRADERS - KERAMERI
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS


పొద్దున్నే లేచి పొలం బాట పట్టి
ఆరుగాలం శ్రమించి
ఆకలి తీర్చేవారే రైతులు
రైతన్నలకు ఏరువాక శుభాకాంక్షలు
ప్రేమ్ సింగ్
అగ్రోస్ రైతు సేవా కేంద్రం
గ్రా॥ మున్యాల్, మం॥ దస్తురాబాద్, జి॥ నిర్మల్


ఏరువాక శుభాకాంక్షలు
మట్టితో మమేకమై
ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని
నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే
రైతు సోదరులకు
శుభాకాంక్షలు
ప్రో॥ ఎన్. రాజేష్
సెల్:91779812360
8919892975
మా వద్ద అన్ని రకముల నాణ్యమైన విత్తనాలు, పురుగు మందులు
మరియు స్ప్రేయర్ పంపులు, చార్జింగ్ పంపులు, చేతి పంపులు లభించును.
శ్రీ సీతరామ
మన అగ్రిటెక్ ట్రేడర్స్
సీడ్స్, పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్
ఇ. నెం : 4-136 ఎ.బి. తాండూర్, జి. మంచిర్యాల


మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే రైతు సోదరులకు
ఏరువాక శుభాకాంక్షలు
Pro. S.D. AJAZ
Cell : 9441587894
KHAJA TRADERS
VILL & MDL KERAMERI
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
మా వద్ద: అన్ని కంపెనీల ఎరువులు, పురుగు మందులు,
విత్తనములు, నాణ్యమైనవి సరసమైన ధరలకు లభించును.
S.K. YUSUB
Cell : 8919547965
S.K. SALMAN SEEDS, PESTICIDES & FERTILIZERS
Vil. Mdl. Kerameri, Dist: Kumrambheem(Asifabad)



వర్షాలు విరివిగా కురవాలి.
రైతన్నల ఇంట సిరుల పంట పండాలి.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
జి. వెంకటేశ్వర్ - మాయ
జి. సతీష్ - సుజాత
జి. శ్రీనిధి ఆర్కిటెక్చర్
జి. ఆదిత్య సిఎ
జి. శ్రీజ సిఎ
జి. రాకేష్ - హారిక
SRI RAJARAJESHWARA
Seeds, Pesticides & Fertilizers
G. SATISH & BROS
Kirana & General Marchant Gandhi Chowk, Asifabad


మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే రైతు సోదరులకు
శుభాకాంక్షలు
గోపికాంత్
ఏఓ-కెరమెరి


జిల్లా రైతు సోదరులకు, రైతు కూలిలకు
ఏరువాక శుభాకాంక్షలు
ఉద్యోగికి సెలవొచ్చినా, కంపెనీలకు తాళంపడినా,
ప్రభుత్వాలే స్తంభించినా ఆగని ప్రపంచాన్ని
నడిపించేందుకు పరిగెత్తేవారే "రైతన్నలు"
వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
ఖాదర్ హుస్సేన్
మండల వ్యవసాయ అధికారి
ఆసిఫాబాద్


వానాకాలం సీజన్ వ్యవసాయ
పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు
శుభాకాంక్షలు
మానేపల్లి బాపు చైర్మెన్
జె. రాకేష్ సీఈఓ
పీఏసీఎస్ కార్యాలయం-సిర్పూర్(టీ)


రైతన్నలకు ఏరువాక
శుభాకాంక్షలు
S.K. VIKAR
Deshmukh cotton Seeds Marchant
Cell : 9441868140
S.K. NISAR
Deshmukh Traders
Cell : 9491344895
DESHMUKH TRADERS
DEALERS: SEEDS & PESTICIDES & FERTILIZERS
Vill. Mdl. Kerameri, Dist: Komurambheem(Asifabad)


వర్షాలు విరివిగా
కురవాలి. రైతన్నల
ఇంట సిరుల పంట పండాలి.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
సి.హెచ్. పూర్ణచందర్
ఎఫ్ఆర్ఓ - సిర్పూర్(టి)


వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
మీ శ్రేయోభిలాషి -కౌటాల,ఆసిఫాబాద్ జిల్లా


మట్టితో మమేకమై ఆరుగాలం శ్రమించి,
హలాలు పట్టి పొలాలు దున్ని నేల తల్లి కడుపులో
బంగారు పంటలు పండించే రైతన్నలకు
ఏరువాక
శుభాకాంక్షలు
పొట్టె సుగుణాకర్
తెలంగాణ అగ్రోస్ రైతు సేవా కేంద్రం
గ్రా॥ ఎల్కపల్లి, మం॥ పెంచికల్‌పేట్
చౌదరి గోపాల్
గోపాలకృష్ణ ఫర్టిలైజర్
గ్రా॥ పోతపల్లి, మం॥ పెంచికల్‌పేట్


వ్యవసాయ అధికారుల సూచనలు పాటించండి. అధిక దిగుబడి పొందండి
నాణ్యమైన విత్తనాలు నాటండి. అధిక లాభాలు పొందండి.
విత్తనాలు, ఎరువులు లైసెన్స్ పొందిన డీలర్ వద్ద కొనుగోలు చేయండి.
వానాకాలం సీజన్ వ్యవసాయ పనుల్లో నిమగ్నమైన
రైతు సోదరులకు శుభాకాంక్షలు
దాసరి ప్రేమ్‌చంద్
చైర్మన్
ఎండి ఆరిఫ్
వైస్‌చైర్మన్
వ్యవసాయ మార్కెట్ కమిటీ - లక్షెట్టిపేట

నవతెలంగాణ

సేంద్రీయ సాగులో ఆదర్శం..!

- మహిళ రైతు సుగుణమ్మ కుటుంబానికి జాతీయ స్థాయి గుర్తింపు
- పది ఎకరాల్లో పది రకాల పంటలు
- మిశ్రమ వ్యవసాయంతో అధిక లాభాలు

నవతెలంగాణ-దండేపల్లి

సేంద్రియ సాగులో మహిళా రైతు కుటుంబం ఆదర్శంగా నిలుస్తోంది. ఔషధ గుణాలు మెండుగా ఉండే నల్ల వరి, ఎర్ర వరి పంటలను సేంద్రీయ పద్ధతుల ద్వారా సాగుచేస్తున్నారు. దండేపల్లి మండలం నాగసముద్రం గ్రామానికి చెందిన నందుర్క సుగుణ-నారాయణ దంపతులు. ఈ సాగులో వీరి కుమారులు పవన్ కళ్యాణ్, ప్రశాంత్ తోడుగా నిలుస్తున్నారు. పెద్ద కుమారుడు మురళీ అమెరికాలో ఉద్యోగం చేస్తు వీరికి సహాయసహకారాలు అందిస్తున్నారు. వ్యవసాయంలో ఎప్పటికప్పుడు వినూత్న ప్రయోగాలు చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాఉ. సేంద్రీయ వ్యవసాయంలో మారుమూల గ్రామం నుండి జాతీయస్థాయిలో గుర్తింపు పొంది అవార్డులు సైతం అందుకున్న వీరి ఘనతపై ప్రత్యేక కథనం..



-దేశవాళీ వంగడాల సాగు..

అందరిలా సన్న రకం దొడ్డు రకం వరి సాగు చేయకుండా దేశవాళీ వంగడాలైన నల్ల వరి, ఎర్ర వరి(కాల బట్, కాలబట్టి) వీటితో పాటు రెడ్ జాస్మిన్, నారాయణ కామిని, మల్ సుందరి, రతన్ చోడి ఇలా ఏడు రకాల దేసి విత్తనాలను సాగు చేస్తున్నారు. దేశి విత్తనాల సాగు వల్ల సాధరణ రకం కంటే ఎక్కువ దిగుబడి వస్తుందని నల్ల వరి తెగుళ్ల బెడద నుండి కూడా తట్టుకుంటుందని వారు తెలిపారు. మార్కెట్‌లో వీటి ధర కూడా సాధారణ రకం కటే ఎక్కువ ఉంటుందని సేంద్రీయ పద్ధతుల ద్వారా పండించిన ధాన్యం కాబట్టి డిమాండ్ ఎక్కువ ఉంటుంది. ఈ బియ్యానికి మార్కెటులో కిలోకు రూ.250 నుంచి 300 వరకు ధర పలుకుతుండగా స్థానికులకు రూ.150కే కిలో చొప్పున విక్రయిస్తున్నామన్నారు.

-పది ఎకరాలు.. పది రకాల పంటలు..

తమకున్న పది ఎకరాలలో పది రకాల పంటలు సాగు చేస్తున్నట్లు వారు తెలిపారు. వరి, మొక్కజొన్న, బబ్బెర, పెసర, పొద్దుతిరుగుడు, నువ్వులు, సామేలు, అరికెలు, స్వీట్ కార్న్, కూరగాయలు వంటి పంటలను సాగు చేస్తున్నారు. వీరు పండించే పంటలు అన్నీ కూడా దేశీయ వంగడాలని ఈ వంటలకు నీటి వినియోగం కూడా చాలా తక్కువగా ఉంటుందని తెలిపారు.

పెట్టుబడి తక్కువ.. లాభాలు ఎక్కువ

రసాయనాలకు అలవాటు పడ్డ నేల కావడంతో తొలి ఏడాది తక్కువ దిగుబడి వచ్చింది. తర్వాతి ఏడాది ఎకరం భూమిలో సాగుచేయగా 23 బస్తాలు, వానాకాలం సీజన్‌లో ఎకరాన్నరలో వేయగా 45 బస్తాల ధాన్యం చేతికందింది. అంటే 31 క్వింటాళ్ల ధాన్యంతో పాటు వీరే మర పట్టించి కావాల్సిన వారికి బియ్యంగానూ విక్రయిస్తున్నారు. కిలో బియ్యం రూ.100 నుంచి 150 వరకు అమ్ముతున్నారు. క్వింటాలుకు రూ.10-15 వేల ఆదాయం లభిస్తోంది. ప్రస్తుతం మూడు ఎకరాల్లో ఎర్రవరి సాగు చేస్తున్నారు. నల్ల వరి 135 నుంచి 145 రోజులు, నవారా ఎర్రబియ్యం, రత్నజోడి వంటి రకాలు 110 నుంచి 120 రోజుల్లో కోతకు వస్తాయని, అన్ని వాతావరణ పరిస్థితులను ఇవి తట్టుకుంటాయని సుగుణ, నారాయణ చెబుతున్నారు. సాగును పూర్తిగా సేంద్రియ పద్ధతిలోనే చేపడుతున్నామని, రసాయనాలకు బదులుగా జీవామృతం, ఘన జీవామృతాల కోసం దేశవాళీ ఆవులను పెంచుతున్నారు.

సేంద్రియ ఎరువులు ఇవే..

రసాయనిక ఎరువులు కాకుండా తామే స్వయంగా సేంద్రియ ఎరువులు తయారు చేసుకుంటున్నారు. ఘన జీవామృతం, నీమాస్త్రం పంటలకు వేయడం ద్వారా ఎలాంటి తెగుళ్ల బెడద లేకుండా అధిక దిగుబడి సాధిస్తున్నారు. ఆవు పేడ, మూత్రం, శనగపిండి, పుట్టమన్ను, బెల్లంతో ఘనజీవామృతం తయారు చేస్తున్నారు. ఇందులో ఎక్కువ శాతం ఆవు పేడ ఎరువుగా చల్లుతున్నారు. జీవామృతం తయారీకి ప్లాస్టిక్ డ్రమ్ములో ఆవు పేడ, మూత్రం, శనగపిండి, పుట్టమన్ను, బెల్లం, నీటిలో కలిపి జీవామృతం తయారుచేసి పంటలకు పిచికారి చేస్తున్నారు. ఆవు మూత్రం, వేపాకు, పేడ కలిపి నీమాస్త్రం తయారు చేస్తున్నారు. దేశి ఆవు పెరుగును పులియపెట్టి పిచికారి చేయడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి.

చేపల చెరువు సైతం..

30 గుంటల్లో చెరువు, 2 గుంటల్లో కుంట నిర్మాణం చేసి చేపల పెంపకం సైతం చేస్తున్నారు. తమకున్న 10 ఎకరాల్లో వివిధ పంటలు వేసి అద్భుతమైన ఫలితాలు సాధిస్తూనే.. చేపల పెంపకంపై దృష్టి పెట్టింది. 6 వేల కొర్రమీను, వేయి రాహు వంటి చేప రకాలను పెంచుతున్నారు. చేపల పెంపకం కూడా సేంద్రీయ పద్ధతుల ద్వారా పెంచడం అభినందనీయం. చేప పిల్లలు వ్యాధుల బారిన పడకుండా సేంద్రియ విధానాలు అనుసరిస్తున్నారు. చేపలను వదిలిన 15 రోజులకోసారి కళ్లుప్పు, పసుపును చెరువులో వేస్తున్నారు. ఆ తర్వాత వేపాకు రసాన్ని కలుపుతున్నారు. 15 రోజులకోసారి వెల్లుల్లి మిశ్రమాన్ని వేస్తున్నారు. ఇలా మూడు పద్ధతులను అనుసరించడం వల్ల ఇప్పటి వరకు చేపలు ఎలాంటి వ్యాధులకు గురి కాలేదని రైతులు అంటున్నారు.

సుగుణ అందుకున్న అవార్డులు..

భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్రసింగ్ తోమర్, ఢిల్లీ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కైలాష్ చౌదరి చేతుల మీదుగా ఉత్తమ సేంద్రియ వ్యవసాయ సాగు రైతుగా పురస్కారం అందుకున్నారు. గతంలో జిల్లా ఉత్తమ రైతుగా ఎంపికవడంతో అప్పటి కలెక్టర్ భారతి హోళికేరి నుంచి పురస్కారం అందుకున్నారు. రేడియో కిసాన్ దివాస్‌ను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లాలో ఉత్తమ రైతుగా ఆవార్డును అందుకున్నారు.జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ రైతుగా అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఆహార దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ అకాడమీ ఆఫ్ రూరల్ డైరెక్టర్ శ్రీనివాసరావు చేతుల మీదుగా హైదరాబాద్‌లోని భారతీయ వరి పరిశోధన కేంద్రంలో సత్కారం పొందారు.

ఖరీఫ్ సాగుకు సర్వం సిద్ధం

నవతెలంగాణ-హాజీపూర్



రైతులు ఇప్పటికే ఖరీఫ్ సాగు మొదలు పెట్టారు. పత్తి, పప్పు దినుసుల విత్తనాలు వేశారు. ఇప్పుడు కొన్ని ప్రాంతాల్లో కలుపుకు వచ్చాయి. వరి నారుమళ్లు సిద్ధం చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా పంటల సాగుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సిద్ధం చేశామని నవతెలంగాణతో జిల్లా వ్యవసాధికారి కల్పన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఈ వానాకాలం సీజన్‌లో పత్తిసాగు పెరిగే అవకాశం ఉదని అంచనా వెసినట్లు తెలిపారు. మొత్తంగా 3.5 లక్షల ఎకరాల్లో సాగు ప్రణాళిక సిద్ధం చేశామని అన్నారు. ఇందులో 1.62 లక్షల ఎకరాల్లో పత్తి, 1.6 లక్షల ఎకరాల్లో వరి, మరో 13వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు అంచనా వేశాసినట్లు వివరించారు. ఇందులో ఇప్పటికే 1.5 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయని ఆగస్టు చివరి వరకు అంచనా మేరకు పంటలు సాగయ్యే అవకాశం ఉందన్నారు.

పచ్చి రొట్టె విత్తనాలు సరఫరా

జిల్లా రైతాంగానికి కావల్సిన పత్తి, వరి విత్తనాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. వీటితోపాటు జీలుగ 4084 క్వింటాళ్లు, జనుము 1,141 క్వింటాలు, సబ్సిడీపై సరఫరా చేసేందుకు ముందుగానే తెప్పించామని అన్నారు. రైతులకు అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు నిల్వాలు ఆయా ప్రాంతాలకు తరలించామన్నారు.

40 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు

ఈ ఏడాది వానకాలం సాగుకు అనుకూలంగా 40 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉంచామని అన్నారు. యూరియా 19740 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,216, పొటాష్ 1295, ఎన్‌పీకే 10230, సుపర్ 642 మెట్రిక్ టన్నులు, సరఫరా చేశామని వివరించారు.

పశు సంతతి అభివృద్ధికి చర్యలు

నవతెలంగాణ-జన్నారం



మండలంలో పాడి రైతులకు అన్ని రకాల సహకారం అందిస్తూ పాశు సంతతి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామని మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ తెలిపారు. నవతెలంగాణలతో మాట్లాడుతూ పశు సవవర్ధక శాఖ తరపున అందిస్తున్న సేవలను వివరించారు. మండలంలోని 29 గ్రామపంచాయతీలు 33 గ్రామాలలో పశువైద్య సేవలను విరివిగా అందిస్తున్నాం. పాడి గేదెలు ఆవులు దూడలలో గాలికుంటు నివారణ టీకాలు ఉచితంగా అందించామని తెలిపారు. గొర్రెలలో సిపాక్స్ వ్యాక్సినేషన్ చేశామని వివిధ గ్రామాలలో ఉన్న గొర్రెల మేకలకు బ్లూ టాక్స్ నీలి నాలుక వ్యాధి నివారణ టీకాలను అందించామని వివరించారు. పాడి పశువులలో హెచ్ఎస్, బిక్కు జబ్బ వాపు గొంతువాపు, టీకాలు ఉచితంగా అందించడం జరిగిందన్నారు. గొర్రెలకు ఉచితంగా ఈటీ చీటకు రోగం వ్యాధుల నివారణకు టీకాలు అందించామని తెలిపారు. పెంపుడు జాతి కుక్కలకు పిల్లలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేశామన్నారు. సీహెచ్ఎఫ్ 24 ఎమ్మెఫ్, 19 క్వింటాళ్ల గడ్డి జాతి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, అవసరం ఉన్న రైతులు విత్తనాలను తీసుకోవాలని కోరారు.

స్వరాష్ట్రంలో పెరిగిన రైతు పరపతి

- జిల్లాలో గణనీయంగా సాగు
- 24 గంటల ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్మాణమే కారణం
- నాటి బీడు భూములు నేడు వరి మాగానులు

తెలంగాణ రాష్ట్రం సిద్ధించి మంచిర్యాల జిల్లా ఏర్పాటైన అనంతరం ఈ ప్రాంతంలో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. జిల్లాలో సాగునీటి సౌకర్యంతో పాటు, 24 గంటల ఉచిత విద్యుత్ వ్యవసాయరంగానికి ఇస్తుండడంతో సాగుతో పాటు అనుబంధ రంగాలు కూడా అభివృద్ధిలో దూసుకుపోతున్నాయి. జిల్లా చుట్టూ నీటి వనరులు ఉన్నా గత పాలకుల నిర్లక్ష్యంతో సాగు నీరు, కరెంట్ లేక జిల్లాలో బీడు వారిన భూముల్లో నేడు పచ్చని పంటలు పుట్లకొద్ది పండుతున్నాయి. వరి, పత్తి, పప్పులు, నూనె గింజలు, కురగాయలతో పాటు పండ్లు, ఫలాలు పుష్కలంగా పండుతున్నాయి. అనుబంధ రంగాలైన ఫౌల్ట్రీ, డైరీ ఫారాలు వందల కొద్ది వెలిశారు. ఏరువాక సందర్భంగా నవతెలంగాణ అందిస్తున్న ప్రత్యేక కథనం.

నవతెలంగాణ-హాజీపూర్



మంచిర్యాల జిల్లా చుట్టూ జీవ నదులతో పాటు వాగులు ఎన్నో ఉన్న కానీ గతంలో సాగు నీటికి కట కట ఉండేది. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో పాలకులు వాటిని ఒడిసిపట్టి సాగునీటి కాలువలు ఏర్పాటు చేశారు. అయిన ఇంకా కొద్ది భూములు బీడుగానే ఉండేవి. వ్యవసాయ రంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుండడంతో బీడు భూములను పంట పొలాలుగా మార్చుకున్న రైతులు ఆ మాగానుల్లో సిరులు పండిస్తున్నారు.

పెరిగిన సాగు విస్తీర్ణం

జిల్లాలో 10 .25 లక్షల ఎకరాల భూ విస్తీర్ణం ఉండగా ప్రస్తుతం 3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు అవుతున్నాయి. ఇందులో 3.64 లక్షల ఎకరాల్లో వ్యవసాయ, 21 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటలు సాగు చేస్తున్నారు. రైతులు .రాష్ట్ర ఏర్పాటుకు ముందు కేవలం 1.50 లక్షల ఎకరాల్లో మాత్రమే పంటలు సాగయ్యేవి. జిల్లాలో కడెం మేజర్ ప్రాజెక్టు కింద 25,081 హెక్టార్లు, మూడు మీడియం ప్రాజెక్టు (నీల్వాయి, ర్యాలీ వా గు, గొల్లవాగు కింద 2833 హెక్టార్లు, 897 మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల కింద 33,202 హెక్టార్లు, గూడెం లిఫ్ట్ కింద 25,081 హెక్టార్ల భూమి సాగవుతుంది.

జిల్లాలో లక్షా 84 వేల మంది రైతులు

మంచిర్యాల జిల్లాలోని 384 రెవెన్యూ గ్రామా ల్లో 1,84,998 మంది రైతులున్నారు. ఇందులో బెల్లంపల్లి వ్యవసాయ డివిజన్లోని బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు మండలాలోని 58 గ్రామాల్లో 22,425 మంది రైతులు, భీమిని పరిధిలోని భీమిని, కన్నెపల్లి, నెన్నెల, వేమనపల్లి మండలాల్లోని 104 గ్రామాల్లో 9,661 మంది రైతులు, చెన్నూరులోని భీమారం, చెన్నూర్, జైపూర్, కోటపల్లి, మందమర్రి మండలాల్లోని 117 గ్రామాల్లో 57,986 మంది రైతులు, మంచిర్యాల వ్యవసాయ డివిజన్‌లోని దండేపల్లి, హాజీపూర్, లక్షెట్టిపేట, జన్నారం, మంచిర్యాల, నస్పూర్ మండలాల పరిధిలో 105 గ్రామాల్లో 64,326 మంది రైతులున్నారు.

3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు

గతంలో 1.50 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవగా ఈ ఏడాది 3.85 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగుకానున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. అధికంగా పత్తి 1,90,300 ఎకరాలు, వరి 1.60లక్షలు, కందులు 12000, పెసర 1590 మినుములు 305, 332 ఎకరాల్లో సోయా మక్కజొన్న, జొన్న తదితర పంటలు సాగయ్యే అవకాశం ఉందని, మరో 21 వేల ఎక రాల్లో ఉద్యానవన పంటలు సాగవుతాయని అధికారులు చెబుతున్నారు.

ఎత్తిపోస్తున్న బోర్లు

జిల్లాలో మొత్తం 3.5లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉండ గా ఇందులో 2,45,382 గహావసరాల మీటర్లు ఉ న్నాయి. వ్యవసాయ మోటార్ల కనెక్షన్లు 45 వేలు న్నాయి. 24 గంటల విద్యుత్ సరఫరా ఉంటుండడంతో యాసంగిలో సైతం రైతులు 90 శాతం వరి సాగు చేస్తు న్నారు. గూడెం ఎత్తిపోతలు, ఎల్లంపల్లి, గోలివాడ ఎత్తిపోతల పంపులకు 6 నుంచి 8 మెగావాట్ల విద్యుత్ మోటార్లు నడుస్తున్నాయి. దీంతోపాటు బోరుబా వులు, గోదావరి నది ప్రాంతాల్లో పంటకు విద్యుత్ మోటార్ల ద్వారా నీటితడులు అందిస్తున్నారు. పంట పొట్ట దశలో నీటి తడులు అందించేందుకు బోరుబావులు, విద్యుత్ మోటార్లు 24 గంటలపాటు నడుస్తున్నాయి.

పెరిగిన వ్యవసాయ కనెక్షన్లు

నిరంతర విద్యుత్ సరఫరాతో రైతులు వరి సాగుకే ప్రాధాన్యం ఇస్తున్నారు. నీటి కోసం బోరుబావులు తవ్విస్తున్నారు. రాష్ట్రానికి ముందు జిల్లాలో వ్యవసాయ కనెక్షన్లు 25 వేలు ఉండగా ప్రస్తుతం 45 వేలు పెరిగాయి. విద్యుత్ మోటార్లు పెరగడంతో విద్యుత్ సరఫరా సాధారణ కోటా వినియోగం కంటే డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. జిల్లాలో రాష్ట్రం రాక ముందు కేవలం 70 వేల ఎకరాల్లో వరి సాగు విస్తీర్ణం ఉండగా ఇపుడు లక్ష 90 వేల ఎకరాల్లో సాగైతంది.

సమగ్ర సస్యరక్షణ చర్యలతో లాభసాటి పంటలు

- బొల్లంపల్లి అరుణ్ కుమార్, ఏఈఓ, భీమారం

నవతెలంగాణ-జైపూర్



లాభసాటి పంటల సాగుకు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని భీమారం వ్యవసాయ విస్తీర్ణాధికారి బొల్లంపల్లి అరుణ్ కుమార్ అన్నారు. మండల పరిధిలో ప్రధానంగా సాగవుతున్న పత్తి, వరి పంటల సాగు విషయమై నవతెలంగాణతో ఆయన మాట్లాడుతూ నాణ్యమైన దిగుబడి కోసం ముందస్తుగా చీడపీడల నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మూడు నాలుగు ఆకుల దశలో ఉన్న పత్తి పంట పూర్తికాలంలో 4 దఫాలుగా ఎరువులు వినియోగించాలని రైతులకు సూచించారు. యూరియా, డీఏపీ, పొటాష్ ఎరువులను 15, 40, 60, 80 రోజుల వ్యవధితో వినియోగించాలని తెలిపారు. అదేవిధంగా వరి పంటల సాగులో ప్రస్తుతం నారుమళ్ళ తయారు చేసుకుంటున్నందున ఆరోగ్యవంతమైన నారు పెంచడానికి తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రధానంగా 10 నుండి 12 రోజుల వ్యవధిలో నారుమడిని 3 దఫాలుగా దమ్ము కోసుకోవాలని తెలిపారు. నారుమడి నుండి నీరు తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకోవడంతో 5 సెంట్ల నారుమడికి 2 కిలోలల నత్రజని చల్లుకోవాలని తెలిపారు. కిలో భాస్వరం, 1 కిలో పోటాష్ కలిగిన ఎరువులను దుక్కిలో వేసుకోవాలని అన్నారు. రబీ సీజన్‌లో చలి ఎక్కువగా ఉన్నప్పుడు భాస్వరం రెట్టింపుగా వేసుకోవడం మంచిదని అన్నారు. శిలీంధ్ర నాశినితో విత్తనం శుద్ధి చేసి మొలక కట్టన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలని సూచించారు. ఆకు పూర్తిగా విచ్చుకునే వరకు ఆరుతడిగా నీరు ఇవ్వడంతో పాటు తదుపరి పలుచగా నీరు కట్టాలని తెలిపారు. అదేవిధంగా పత్తిలో కలుపు నివారణ, అంతర కృషి కోసం పెండిమిథాలిన్ 30 శాతం ఈసీ ఎకరాకు 1.3 నుండి 1.6 లీటర్లు విత్తిన వెంటనే లేదా మరుసటి రోజ పిచికారి చేయాలి. విత్తిన 25 నుండి 30 రోజుల వ్యవధిలో అంతరకృషిగా అవకాశం లేనప్పుడు మాత్రమే గడ్డి జాతి మొక్కల నివారణకు ఎకరాకు 400 మి.లీ క్విజలోఫాప్ ఇథైల్ 5 శాతం ఈసీ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. వెడాల్పాటి ఆకు కలుపు సమస్య ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరాకు 250 మి.లీ ఫైరిథయోబ్యాక్ సోడియం 10 శాతం ఈసీ 200 లీటర్ల నీటిలో కలిసి పిచికారి చేయడం, ఖరీఫ్‌లో వర్షాలు ఎక్కువగా ఉండి అంతరకృషి కుదరనప్పుడు ఎకరానికి ఒక లీటరు పెరాక్వాట్ 24 శాతం ఎస్ఎల్ మందును 200 లీటర్లు నీటితో కలిపి పత్తి మీద పడకుండా వరుసల మధ్య కలుపు మీద మాత్రమే పిచికారి చేసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పథకాలతో పశు సంతతి అభివృద్ధి

- వెంకటేశ్, పశువైద్యాధికారి, జైపూర్

నవతెలంగాణ-జైపూర్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంతతి అభివృద్ధికి ప్రవేశపెట్టిన పథకాలు విజయవంతంగా అమలు చేస్తున్నామని జైపూర్ పశువైద్యాధికారి వెంకటేశ్ అన్నారు. పశువుల్లో వ్యాప్తి చెందే వ్యాధుల నివారణతో పాటు పాడి పశువుల అభివృద్ధికి కృషి చేస్తున్నామని మాట్లాడారు. ప్రధానంగా ఆహార కొరత లేకుండా అధిక దిగుబడి వచ్చే పచ్చిమేత కొరకు గడ్డి గింజలు పశుపోషకులు 75 శాతం సబ్సిడీపై పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పచ్చిమేతతో పశువుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. అదేవిధంగా అధిక పాల దిగుబడి ఇచ్చే సంతాన ఉత్పత్తి మేలు జాతి సెమెన్ కృత్రిమ గర్భధారణకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా గొర్రె మేకల్లో వాటి ఆరోగ్య రక్షణకై ప్రభుత్వ పరంగా నట్టల నివారణ మందులు, రోగాల బారిన పడకుండా వివిధ రకాలైన టీకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. చూడి పశువుల ఆరోగ్య రక్షణ కోసం గర్భదారణ శిభిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నట్టల నివారణ చర్యల ద్వార పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని, పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. పశువులు తిన్న ఆహారం సక్రమంగా వినియోగించుకుని పాల దిగుబడి పెంచుకోవడానికి దోహదపడుతుందని, పశువుల్లో మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. పశువుల కడుపులో నట్టలు వృద్ధి చెందితే పశువుల మేతలో గల పోషకాలను రక్తం ద్వార నట్టలు పీల్చుకోవడం తద్వార పశువులు బలహీణ పడటం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కోళ్లలో కెక్కెర వ్యాధి నిర్మూలణ కోసం టీకాలు వేయించుకోవాలని, కోళ్ల పంపిణిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై మహిళలకు పెరటి కోళ్ల పంపిణీ చేస్తుందని తెలిపారు.

ఈజీఎస్ పనుల అవకతవకలపై రూ.11,279రికవరీ

నవతెలంగాణ-జైపూర్

భీమారం మండల పరిధిలో ఉపాధి హామీ చట్టం ద్వారా నిర్వహించిన చెల్లింపుల్లో రూ.11,279 రికవరీ చేయాలని అధికారులు నిర్ణయించారు. ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా వేదిక ద్వారా మండల పరిధి పనుల నిర్వహణకు సంబంధించి వివరాలు వెల్లడించారు.. రూ.2కోట్ల79 లక్షలు వేజ్ పేమెంట్ చేసినట్టు వెల్లడించారు. 2023-24 సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలో సోషల్ ఆడిట్ జరిగింది. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ కిషన్, ఎంపీడీవో రాధా రాథోడ్, ఎంపీఓ శ్రీపతి బాబురావు, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో ప్రతిభ

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

మండలంలోని అందుతండా గ్రామానికి చెందిన పడ్వాల్ లక్ష్మి రాష్ట్ర స్థాయి పరుగు పందెంలో ప్రతిభ కనబరిచింది. ఎస్సై సోమవారం బాలికను సన్మానించి అభినందించారు. ఇటీవల అండర్-9 బాలికల రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలు హైదరాబాద్‌లో జరిగాయి. 100 మీటర్ల పరుగు పందెంలో మొదటి స్థానం, 200 మీటర్ల పరుగు పందెంలో మూడవ స్థానం సాధించింది. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమములో నానక్‌రామ్ పాల్గొన్నారు.



సొంతింటిపై ఆశలు..!

- వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్లకు శ్రీకారం
- మంత్రి ప్రకటనతో అర్హులైన లబ్ధిదారుల్లో ఆనందం
- ఉమ్మడి జిల్లాలో 7.57లక్షల మంది ఎదురుచూపు

సొంతింటి కోసం ఏండ్లుగా ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలు నెరవేరనున్నాయి. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుడుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రకటించడంతో అర్హులైన వారిలో ఆశలు రేకెత్తిస్తున్నాయి. ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రభుత్వం ఇది వరకే వివిధ పథకాలను అమలు చేస్తోంది. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500లకే గ్యాస్ సిలిండర్ తదితర వాటిని అందజేస్తోంది. వీటితో పాటు ఇందిరమ్మ ఇండ్లు కూడా అందజేస్తామని ప్రకటించడంతో ఉమ్మడి జిల్లాలో లక్షలాది మంది నిరుపేదలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఇది వరకే ప్రజాపాలన పేరిట సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించింది. వీటిలో అర్హులను గుర్తిస్తున్న అధికార యంత్రాంగం.. లబ్ధిదారులకు ఆగస్టు నెల నుంచి ఇందిరమ్మ ఇండ్లను మంజూరుచేయనున్నట్లు తెలిసింది. ఈ పథకం అమలైతే ఉమ్మడి జిల్లాలో అనేక మందికి ప్రయోజనం చేకూరనుంది.



తలమడుగు మండల కేంద్రానికి చెందిన శంకుతల కుటుంబానికి పక్కా ఇల్లు లేదు. సొంతిల్లు లేకపోవడంతో అనేక ఏండ్లుగా గుడిసెలోనే నివాసముంటున్నారు. ఇరుకు ఇంట్లో ఉంటూ జీవనం సాగిస్తున్నారు. ఇలాంటి సొంతిళ్లు లేకుండా అర్హులైన పేదలు జిల్లాలో అనేక మంది ఉన్నారు. ఇలాంటి వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే అవకాశం ఉంది.

నవతెలంగాణ- ఆదిలాబాద్ ప్రాంతీయ ప్రతినిధి, తలమడుగు

సొంతింటి కలను నెరవేర్చుకునేందుకు ప్రతి ఒక్కరు ఆశపడుతుంటారు. డబ్బులున్న వారు సొంతంగా నిర్మించుకోగా.. ఆర్థికంగా లేని నిరుపేదలు ప్రభుత్వాలు అందించే సాయం మీద ఆధారపడుతుంటారు. అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించగా.. తెలంగాణ వచ్చిన 2014 తర్వాత రాష్ట్రంలో టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసింది. పదేండ్ల పాటు పాలించిన ఆ పార్టీ డబుల్ బెడ్‌రూంలు అందిస్తామని హామీనిచ్చింది. జిల్లా కేంద్రాలతో పాటు కొన్ని మండల కేంద్రాలు, మరికొన్ని గ్రామాల్లో మాత్రమే డబుల్ బెడ్‌రూంలు నిర్మించింది. కొన్నిచోట్ల మాత్రమే లబ్ధిదారులకు పంపిణీ చేయగా.. అనేక చోట్ల నిర్మించి వదిలేశారు. ప్రస్తుతం లబ్ధిదారులకు ఇవ్వకపోవడంతో రూ.కోట్లు వెచ్చించి నిర్మించి డబుల్‌బెడ్‌రూంలు వృధాగా ఉండిపోయాయి. గత పదేండ్ల నుంచి ఇండ్లు మంజూరు చేయకపోవడంతో అనేక మంది అర్హులైన నిరుపేదలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా ఉమ్మడి కుటుంబాల నుంచి వేరు పడి జీవనం సాగిస్తున్న అనేక జంటలు వారి పిల్లలతో పూరి గుడిసెలు, రేకుల షెడ్డుల్లో ఉంటూ జీవనం సాగించాల్సి వస్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని హామీనివ్వడం.. అనుకున్నట్లుగానే అధికారంలోకి రావడంతో అందరి దృష్టి వీటిపైనే కేంద్రీకృతమవుతోంది.

వచ్చే నెలలో శ్రీకారం..!

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం 7,57,809 దరఖాస్తులు రాగా ఆదిలాబాద్ జిల్లాలో 199803, నిర్మల్‌లో 193647, ఆసిఫాబాద్ 154141మంది, మంచిర్యాల జిల్లాలో 210216 మంది దరఖాస్తులు అందించారు. మరోపక్క సొంతజాగా లేని వారికి 250 గజాల చొప్పున స్థలం ఇస్తామని ప్రకటించడంతో వీటి కోసం ఉమ్మడి జిల్లాలో మరో 1151 మంది దరఖాస్తులు అందించారు. ఇందులో ఆదిలాబాద్ జిల్లాలో 335మంది, నిర్మల్‌లో 349మంది, ఆసిఫాబాద్‌లో 144మంది, మంచిర్యాల జిల్లాలో 323మంది దరఖాస్తులు అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే కొన్నింటినీ అమలు చేస్తోంది. ఆర్టీసీలో మహిళకు ఉచిత ప్రయాణం, రూ.500లకే వంటగ్యాస్ పంపిణీ, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు పథకంతో పాటు తాజాగా రైతులకు రుణమాఫీని అమలు చేసింది. వీటితో పాటు రానున్న ఆగస్టు నెలలో ఇందిరమ్మ ఇండ్లను కూడా అందజేయాలని ప్రభుత్వం సంకల్పిస్తోంది. తాజాగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావించడంతో ఉమ్మడి జిల్లాలో అర్హులైన నిరుపేదలకు ప్రయోజనం చేకూరనుంది.

తొలుత నియోజకవర్గానికి 3500చొప్పున అందజేయనున్నట్లు తెలిసింది. ఒక్కో ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5లక్షల వరకు ఆర్థిక సాయం అందించనుంది. ఇప్పటికే గతేడాది డిసెంబర్ 28 నుంచి ఈ ఏడాది జనవరి 6వ తేదీ వరకు ప్రభుత్వం గ్రామాలు, వార్డుల వారీగా ప్రజాపాలన పేరిట దరఖాస్తులు స్వీకరించింది. ఐదు పథకాలకు ఒకే దరఖాస్తు తీసుకోవడంతో వీటిలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టే పనిలో అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది.

బ్యాంకు అధికారులు రైతులను ఇబ్బంది పెట్టొద్దు : ఎమ్మెల్యే బొజ్జు

నవతెలంగాణ-ఉట్నూర్

రుణమాఫీ విషయంలో బ్యాంకు అధికారులకు రైతులను ఇబ్బంది పెట్టొద్దని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిన విషయం అందరికి విధితమే. సోమవారం ఉట్నూర్ మండల పరిధిలోని రైతులు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌ను కలిశారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు రుణమాఫీ విషయంలో ఇబ్బందులకు గురి చేస్తున్నారని గోడు వినిపించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తెలంగాణ గ్రామీణ బ్యాంకును ఆకస్మికంగా సందర్శించారు. బ్యాంక్ మేనేజర్‌తో పాటు సంబంధిత బ్యాంకు ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి రైతుల సమస్యలను తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని సూచించారు. రుణమాఫీ అయిన రైతుల జాబితాను పరిశీలించారు. ఈ ప్రాంత రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు. దళారీ వ్యవస్థను ప్రోత్సహించకుండా నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేయాలని సూచించారు.

భూమి కబ్జాకు గురి కాకుండా రక్షించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కోట్లు విలువ చేసే భూమిని కబ్జాకు గురి కాకుండా రక్షించాలని గోండ్వానా గణతంత్ర పార్టీ జిల్లా అధ్యక్షులు చందర్ శవ్ కోరారు. ఈ విషయమై సోమవారం ప్రజావాణిలో కలెక్టర్ రాజర్షిను కలిసి వినతిపత్రం అందజేశారు. బేల మండలంలో ఐటీడీఏ పరిధిలో గిరిజన కోఆపరేటివ్(డీఆర్‌డిపో)కు చెందిన 10 గుంటల స్థలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించారని ఆరోపించారు. అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా చేపడుతున్నారన్నారు. కోట్ల రూపాయల భూమిని కబ్జాకు గురి కాకుండా చూడాలని కోరారు.

ఆదివాసీ గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ - కాసిపేట

ఆదివాసీ సమస్యలపై సోమవారం ఆదివాసీ సేన ఆధ్వర్యంలో ఎంపీడీవో సత్యనారాయణసింగ్‌కు వినతిపత్రం అందించారు. మండలంలోని అన్ని ఆదివాసీ గ్రామాలలో అంగన్వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, పోస్టులను కేటాయించాలని కోరారు. పాత తిరుమలాపూర్‌లో ఐటీడీఏ స్కూల్‌లో వెంటనే భవనం నిర్మించాలని, గట్రావ్‌పల్లిలో అసంపూర్తిగా ఉన్న సబ్ పీహెచ్‌సీని వెంటనే ప్రారంభించాలని, మండలానికి కేటాయించిన గురుకులం పాఠశాలను బెల్లంపల్లిలో కాకుండా ఇక్కడే కొనసాగించాలని కోరారు. రైతు రుణమాఫీపై ఆదివాసీ గ్రామాలలో సర్వే నిర్వహించి అర్హులైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన అధ్యక్షులు మడావి వెంకటేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్, ఉపాధ్యక్షులు సిడాం శంకర్, ప్రధాన కార్యదర్శి సిడాం గణపతి, కోవ ధర్మారావు, సిడాం రాందాస్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ఆదిలాబాద్‌టౌన్ : మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గాలు చూపాలని ఏఐటీయూసీ అనుబంధ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ పుర కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలన్నారు. ఖాళీలను భర్తీ చేయడంతో పాటు భర్తీ ప్రక్రియలో పారిశుధ్య కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రతి నెల 5న వేతనాలు అందేలా చర్యలు తీసుకోవాలని, కార్మికులకు కావాల్సిన కనీస సదుపాయాలను కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసనలో నాయకులు గాజంగుల రాజు, కాంతారావు, చిరంజీవి, అశోక్, పొచ్చిరాం, నారాయణరెడ్డి, సురేష్, శంకర్, చంద్రశేఖర్, గంగాదేవి, రాధ పాల్గొన్నారు.

డ్రెయినేజీ, రోడ్డు సమస్యలు పరిష్కరించాలని వినతి

నస్పూర్ : లక్సెట్టిపేట్ పట్టణంలోని 9వ వార్డ్ డ్రైనేజీ, రోడ్డు సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్, గ్రామ యువ నాయకులు కల్లెపెల్లి విక్రం మాట్లాడుతూ ఉత్కూర్ 9వ వార్డ్‌లో అంగన్వాడీకి వెళ్లే రోడ్డు మొత్తం వర్షపు నీళ్లు, డ్రైనేజీ మురుగుతో నిండిపోయిందన్నారు. దీంతో అంగన్వాడీకి వెళ్లే చిన్నారులు, కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మురుగు నీటితో చుట్టుపక్కల కాలనీవాసులు అనారోగ్యం బారిన పడి ఆసుపత్రి పాలవుతున్నారని తెలిపారు. యువజన నాయకులు మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన మున్సిపాలిటీలో బడ్జెట్ లేదనే పేరుతో కమిషనర్ ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు చేపట్టలేదని అన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

క్రీడా పాఠశాల ఎమ్మెల్యే సందర్శన

ఆదిలాబాద్‌టౌన్ : జిల్లా కేంద్రంలోని క్రీడా పాఠశాలలో సిబ్బంది కొరత వల్ల సమస్యలు రాజ్యమేలుతున్నాయని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. సోమవారం క్రీడా పాఠశాలను, హాస్టల్‌ను సందర్శించారు. అక్కడున్న సిబ్బందితో, విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెగ్యులర్ టీచర్‌లను నియమించి సబ్జెక్టుల వారీగా క్లాసులు సరిగా కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నోట్ బుక్కులు, స్కూల్ యూనిఫాములు ప్రభుత్వం నుండి వచ్చేవే కానీ ఇవ్వడం లేదని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, హాస్టల్ పరిసరాలు శుభ్రంగా లేవని, దోమల బెడద ఉందని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడా పాఠశాలలో సౌకర్యాలు, సిబ్బంది కొరతతో సతమతమవుతోందన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది నియమించక డిప్యూటేషన్లపై సిబ్బందిని నియమిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయం మీద ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఎండీ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. మరోసారి పాఠశాల సమస్యలపై ముఖ్యమంత్రి, ప్రిన్సిపాల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ నిచ్చారు.

పేద మహిళకు వైద్య సాయం

కెరమెరి : మండల కేంద్రానికి చెందిన జులేఖబీకి ప్రభుత్వం ద్వారా అత్యవసర వైద్యం కోసం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఆసిఫాబాద్ డిసిసి అధ్యక్షులు కె.విశ్వప్రసాదరావు ఎల్ఓసి ఇప్పించి ఆదుకున్నారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం జులేఖబీ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతు హైదరాబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతోంది. అత్యవసర శస్త్ర చికిత్స అవసరముండగా కుటుంబ సభ్యులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునిర్‌అహ్మద్‌కు తెలియజేశారు. దీంతో డిసిసి అధ్యక్షుని దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించారు. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు విజ్ఞప్తి చేయగా ప్రభుత్వం ద్వారా రూ.2,50,000 ఎల్ఓసి మంజూరు చేయించారు. బాధిత మహిళ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : డీసీపీ భాస్కర్

నవతెలంగాణ- వేమనపల్లి

మండలంలోని లోతట్టు ప్రాంత ప్రజల అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల డిసిపి ఎగ్గడి భాస్కర్ అన్నారు. ఐదు రోజులుగా కురుస్తున్న వర్షానికి ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగి రాచర్ల, ముల్కలపేట మధ్యగల వంతెన తెగిపోవడంతో సోమవారం ఆ ప్రాంతాలను జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్‌తో కలిసి పరిశీలించారు. రెస్క్యూ టీమ్‌తో స్వయంగా బోటు నడిపి రాచర్ల మధ్య బ్రిడ్జి మునిగిపోయిన ప్రాంతానికి, రహదారి దిగ్బంధం ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించి, అక్కడి ప్రజలకు పోలీసుల ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ వర్షం కారణంగా రహదారులన్ని జలమయమయ్యాయని, వాహనదారులు ప్రయాణాలు చేసేటప్పుడు రోడ్లపై ఉన్న గుంతలు నీటితో నిండి ఉండటం వలన రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అత్యవసరమయితే తప్ప బయటకి రావద్దని తెలిపారు. ఎప్పటికప్పుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలని సంబంధిత అధికారులకు సూచించారు. పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం నుండి ఎప్పటికప్పుడు పరిస్థితిని గురించి సమాచారాన్ని సేకరించి అవసరమైతే అక్కడికి చేరుకొని ప్రజలకు అండగా ఉండాలని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న నదులను, పొంగిపొర్లుతున్న చెరువులను, వాగులను చూడటానికి బయటికి వచ్చి ప్రమాదాల బారిన పడవద్దని విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్నవారు డయల్ 100కు ఫోన్ చేసి పోలీసు సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.



కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్‌రెడ్డి జన్మదినాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రైతులు, కుల, రాజకీయ, ప్రజా, ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మావల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నిర్వహించిన జన్మదిన వేడుకల్లో శ్రీకాంత్‌రెడ్డి కేక్ కట్ చేయగా పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మావల మండల అధ్యక్షులు, ధర్మపురి చంద్రశేఖర్, జిల్లా యువజన అధ్యక్షులు సాయిచరణ్‌గౌడ్, ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి సామ రూపేష్‌రెడ్డి, జిల్లా యువజన ఉపాధ్యక్షులు వేముల నాగరాజు, నలిమేల నవీన్‌రెడ్డి, తడ్సేన వెంకట్‌రెడ్డి, వేటి మనోజ్, దామోదర్‌రెడ్డి, అట్ల గోవర్ధన్‌రెడ్డి, రహీమ్‌ఖాన్, కొరటి ప్రభాకర్, సురేష్, దొగ్గలి గంగయ్య, వెంకటేష్, శ్రీను, బాలకృష్ణ, స్వామి, సంటెన్న ఫెరోజ్ ఖాన్, ప్రశాంత్, అనిల్, హక్కీ పాల్గొన్నారు.

పునరావాసితులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం : కలెక్టర్

నవతెలంగాణ-నిర్మల్

కడెం మండలం కొత్త మద్దిపడగ గ్రామంలో పునరావాసితులైన మైసంపేట్, రాంపూర్ గ్రామాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ అభిలాష అభినవ్ హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో గ్రామస్థులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పునరావాస గ్రామస్తులకు నష్టపరిహారం కింద ఇచ్చిన భూములను రక్షించుకోవాలని, భూములను అమ్మడం, తనఖా పెట్టడం చెల్లదని తెలిపారు. భూముల చదును చేసేందుకు చర్యలు తీసుకుంటామని, ఈ వర్షాకాలం నుంచే వ్యవసాయం సాగు మొదలు పెట్టాలని అన్నారు. బ్యాంకు రుణాలకు సంబంధించి బ్యాంకర్లతో మాట్లాడి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ బ్యాంకు ఖాతా తెరిపిస్తమన్నారు. ఎటువంటి సమస్యలు, సందేహాలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అధికారులంతా పునరావాస ప్రజలకు తోడ్పాటును అందించాలన్నారు. ప్రజలందరికీ విద్యా, వైద్యం, పారిశుధ్యం వంటి అన్నిరకాల మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అటవీ అధికారి ప్రసాద్, ఆర్డీవో రత్నకళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, డీపీవో శ్రీనివాస్, డీఆర్డీవో విజయలక్ష్మి, డీఈవో రవీందర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ ధన్‌రాజ్, డీడబ్ల్యూవో నాగమణి పాల్గొన్నారు.



రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

నవతెలంగాణ-కోటపల్లి



రైతులు వ్యవసాయ రంగంలో ఆధునిక పద్ధతులు పాటిస్తే లాభ సాటిగా ఉంటుందని కోటపల్లి మండల వ్యవసాయ అధికారి మహేందర్ అన్నారు. మండలంలో సుమారు 31వేల ఎకరాల్లో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. రైతుల అభివృద్ధికి, పంటలపై అవగాహన పెంపొందించేలా గ్రామాల వారీగా రైతులతో సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహారాష్ట్ర సరిహద్దున ఉండడంతో చాలా మంది రైతులు నకిలీ మందులు, విత్తనాల బారిన పడి నష్టపోయే అవకాశముందని, నకిలీలను అరికట్టేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. యాంత్రీకరణ పద్ధతిలో నాటు వేయడం వల్ల సాళ్లలోకి గాలి వెలుతురు ప్రవేశించి పంటలు చీడపీడల బారిన పడే అవకాశాలు తక్కువ ఉంటాయని తెలిపారు. పంట దిగుబడి కూడా అధికంగా వచ్చే అవకాశాలు ఉంటాయని సూచించారు. మండల రైతులకు ఇతర పంటల సాగుపై మెలకువలు, భూమి సాంద్రత, పంటలు సాగు చేసే క్రమంపై ఎటువంటి అనుమానాలు తలెత్తినా మండల, గ్రామ వ్యవసాయ అధికారుల సూచనలు తీసుకోవాలన్నారు.

ఆర్టీసీ సేవలకు విశేష స్పందన : ఆర్ఎం సోలోమాన్

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆర్టీసీ ద్వారా అందిస్తున్న నాణ్యమైన సేవలకు ప్రయాణికుల నుండి విశేష స్పందన లభిస్తోందని, ఆర్టీసీలో ప్రయాణించే వారి సంఖ్య గణనీయంగా పెరిగిదని ఆర్టీసీ ఆర్ఎం సోలోమాన్ తెలిపారు. సోమవారం ఆర్ఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గతేడాది డిసెంబర్ లో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మంచి ఫలితాలను ఇస్తోందన్నారు. ఆర్టీసీలో ప్రయాణించే మహిళా ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగిందని పేర్కొన్నారు. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులను నడిపేలా ప్రతినిత్యం సమీక్షిస్తున్నామని వివరించారు. ఆక్యుపెన్సీ రేటుతో పాటు కిలోమీటర్‌కు వచ్చే ఆదాయం సైతం పెరిగిందన్నారు. ఆర్టీసీ ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు 218 రోజులలో 3.57కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, వారికి జీరో టికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇలాగే ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకుంటూ సంస్థను మరింతగా ఆదరించాలని కోరారు.



ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ మేళా

నవతెలంగాణ-తాంసి



మండలంలోని కప్పర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొబైల్ సైన్స్ మేళా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులకు భౌతిక, రసాయన జీవశాస్త్రం, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన చాలా రకాల ప్రయోగాలను, నమూనాలను ప్రదర్శించి సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేశారు. ముఖ్యంగా భౌతికశాస్త్రంలో దర్పణాలకు సంబంధించి గరిమినాభి గురుత్వ కేంద్రం గురించి తెలియజేశారు. జీవశాస్త్రానికి సంబంధించి మానవ శరీరంలోని వివిధ రకాల అవయవాలను చూపించి వాటి పని విధానం తెలియజేశారు. సాంఘిక శాస్త్రం సంబంధించి భూభ్రమణం, భూపరిభ్రమణం వల్ల రాత్రింబవళ్లు ఏ విధంగా ఏర్పడతాయి, సూర్యగ్రహణం, చంద్రగ్రహణం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఆనంద్, అగస్త్య ఫౌండేషన్ బృందం సభ్యులు సువర్ణ, నవీన్, సైన్స్ ఉపాధ్యాయులు డి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీల వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-నిర్మల్

ఉపాధి హామీ కూలీల, ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ఉపాధి హామీ కూలీల, ఫీల్డ్ అసిస్టెంట్ల గత రెండు



నెలలుగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. వేతనాలు చెల్లింపులో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి, నాయకులు చందుల సాయికిరణ్ పాల్గొన్నారు.

గంగయ్యను అభినందించిన హ్యూమన్ రైట్స్ బృందం

నవతెలంగాణ-నేరడిగొండ

మండలంలోని కుప్టి గ్రామంలోని జాతీయ రహదారి ప్రక్కన సామాజిక కార్యకర్త కొయ్యడి గంగయ్య మొక్కల వనము ఏర్పాటు చేసి వాటిని సంరక్షిస్తున్నందుకు హ్యూమన్ రైట్స్ బృందం అభినందించారు. సోమవారం హ్యూమన్ రైట్స్ బృందం సభ్యులు మొక్కలు నాటారు. అనంతరం కొయ్యడి గంగయ్యను సన్మానించారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్‌టీ రమణ, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అమృత్ కుమార్, లింగమూర్తి, వెంకట రమణ, ప్రవీణ్ పాల్గొన్నారు.



ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ఆశాల ఆందోళన
- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆశా వర్కర్లకు 15 రోజుల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపర్చిన హామీలు, 2024 ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమీషనర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నమొల్ల కిరణ్ డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ముందుగా సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీగా తరలివచ్చారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఆశాలు నినదించారు. ఈ సందర్భంగా అన్నమొల్ల కిరణ్ మాట్లాడుతూ ఆశా వర్కర్లకు నిర్ణీత వేతనం రూ.18 వేలు ఇవ్వాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 2023 సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 రోజులు ఆశా వర్కర్లు నిరవధిక సమ్మె చేశారని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తమ సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చి విస్మరించారన్నారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా పారితోషికాలను రూ. 18వేలలకు పెంచి, నిర్ణిత వేతనం నిర్ణయించాలన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బిసిజి సర్వే వ్యాక్సినేషన్‌కు పనికి తగ్గ పారితోషికం నిర్ణయించాలని, ఒకవేళ నిర్ణయించకపోతే ఈ పనిని రద్దు చేయాలని అన్నారు. గతంలో ఇచ్చినట్లు ఆశాలకు ప్రతినెలా 2న పారితోషికాలు చెల్లించాలని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ, సర్క్యులర్ జారీ చేయాలని అన్నారు. అలాగే గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు మట్టి ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ, సర్క్యులర్ జారీ చేయాలని అన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న రిజిస్టర్‌ను అత్యంత తొందరగా ప్రింట్ చేసి ఆశాలకు అందించాలన్నారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులు వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని కోరారు. ఆశాలకు 6 నెలలు వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని, ఆశాలకు ఏఎన్ఎం, జిఎన్ఎం ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, వెయిటేజీ మార్కులు వెంటనే నిర్ణయించాలన్నారు. పారితోషికం లేని పనులు చేయించవద్దని, బిపి, షుగర్ టెస్టు, ఎస్సిడి, అబా కార్డ్స్ తదితర ఏఎన్ఎంల పనులను ఆశాలతో చేయించవద్దన్నారు. 2021 జూలై నుంచి డిసెంబర్ వరకు 6 నెలల పిఆర్సి ఎరియర్స్ వెంటనే చెల్లించాలన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్, ఓపెన్ ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1, 2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలని, జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పైనుంచి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలని అయినా ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు లేని మండల, జిల్లా, రాష్ట్ర ప్రభుత్వాస్పత్రుల్లో వెంటనే ఆశాలకు రెస్ట్‌రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వ హామీ ప్రకారం ప్రసూతి సెలవులు కల్పిస్తూ, వెంటనే సర్క్యులర్‌ను జారీ చేయాలన్నారు. 2 సంవత్సరాల పెండింగ్ యూనిఫామ్ వెంటనే ఇవ్వాలని, ఎలాంటి ఆలస్యం

జరగకుండా చూడాలన్నారు. క్వాలిటీతో కూడిన యూనిఫామ్ సకాలంలో ఇవ్వాలని, ఆశాలకు పని భారం తగ్గించాలి. జాబ్ చార్జ్ ఇవ్వాలని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శోభ, కార్యదర్శి సుజాత, ఆశాలు ఉమ, అరుణ, కాంత, పద్మ ఉన్నారు.



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-కుభీర్

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం మండలంలోని సిరిపెల్లి గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిరిపెల్లి గ్రామానికి చెందిన జాదవ్ మారుతి(45) సోమవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు గత రెండు సంవత్సరాల కింద కూతురికి పెండ్లి చేసి అప్పులపాలయ్యాడు. మృతుడు ఆటో నడుపుతూ తమ కుటుంబాన్ని పోషించేవాడు. ఈ క్రమంలో కూతురి పెండ్లికి తీసుకువచ్చిన అప్పులు ఎలా తీర్చాలని మనస్తాపం చెంది సోమవారం ఉదయం ఆటో తీసుకొని పల్సి నుంచి పల్సి తండా వైపుకు వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఆటో ఆపి గద్దె పైకి ఎక్కి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తీగలను పట్టుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి భార్య లక్ష్మీబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై శివయ్య తెలిపారు. మృతుడికి భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు.

ఆదివాసీ చిత్రకళాకారులకు అండగా ప్రభుత్వం



నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసీ చిత్రకళాకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రం సుగుణ అన్నారు. మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసీ చిత్రకళ అసోసియేషన్ ఆవిర్భావ సమావేశంలో ముఖ్యఅతిథిగా సుగుణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న టీఏసీఏ కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించారు. అనంతరం ఆత్రం సుగుణ మాట్లాడుతూ అంతరించే కళలను చిత్రాల ద్వారా బయట ప్రపంచానికి చూపెట్టాల్సిన బాధ్యత చిత్ర కళాకారులపై ఉందని పేర్కొన్నారు. కళాకారులు సమాజహితం కోసం పనిచేస్తారని, అటువంటి వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఆదివాసీ కళాకారులకు ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేస్తే, ఆదివాసీ బిడ్డగా మీకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చిత్రకారులు, జల్కె పాండురంగ, సోయం విక్రమ్, సునీల్, కనక వెంకటేశ్వర్‌రావ్, నూతనంగా ఎన్నికైన టీఏసీఏ అధ్యక్షుడు సిడాం నగేష్, జనరల్ సెక్రటరీ గేడాం మధుకర్, కమిటీ సభ్యులు గణేష్, రూపేష్, ఛత్రుఘన్, చిత్రకారులు పాల్గొన్నారు.

తాళం వేసిన ఇంట్లో పట్టపగలే చోరీ



నవతెలంగాణ-లోకేశ్వరం

తాళం వేసిన ఇంట్లో పట్ట పగలే చోరీ జరిగిన సంఘటన లోకేశ్వరం మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఏఎస్సై దిగంబర్ తెలిపిన వివరాల ప్రకారం.. గడ్‌చాంద గ్రామానికి చెందిన అంబకంటి లావణ్య, ఆదివారం ముధోల్ సాంఘీక సంక్షేమ పాఠశాలలో 5వ తరగతి చదువుకుంటున్న కుమారుని వద్దకు వెళ్లింది. ఆదివారం ఉదయం 11:30గంటలకు ఇంట్లో నుంచి బయలు దేరి సాయంత్రం 6గంటలకు తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, ఇంట్లోని బీరువా తాళం పగలగొట్టి ఉంది. దీంతో చోరీ జరిగినట్టు గుర్తించింది. 35 గ్రాముల బంగారం, రూ.20వేల నగదు చోరీ అయినట్టు తెలిపింది. మొత్తం నగదు, బంగారం విలువ రూ.లక్షా 50వేల 500లను దొంగలు దోచుకెళ్లినట్టు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఏఎస్సై దిగంబర్ తెలిపారు. ఘటన స్థలానికి చేసుకున్న పోలీసులు ఫోరెన్సిక్ అధికారులకు సమాచారం ఇవ్వగా వారు వేలి ముద్రలను సేకరించారు. పోలీసులు నిందితులను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.

ముదిరాజ్‌ల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతా

- భీమన్న దేవుని పండుగలో ఎమ్మెల్యే పాయల శంకర్, మాజీ మంత్రి జోగు రామన్న



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ముదిరాజుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతానని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. వృత్తిపరంగా ఇతర సామాజిక అంశాల పరంగా రాష్ట్రంలో ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ముదిరాజ్‌లకు అండగా నిలబడతానని హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలోని గాంధీ పార్క్‌లో ప్రతి ఏటా ముదిరాజ్‌లు నిర్వహించే సాంప్రదాయ బద్ధమైన భీమన్న పండుగ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ సంఘం నాయకులు చేసిన విజ్ఞప్తి మేరకు గత అనేక సంవత్సరాలుగా ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న బీసీ(డి) నుంచి బీసీ(ఎ) సమస్య పరిష్కారానికి అసెంబ్లీ వేదికగా ప్రస్తావించి, సమస్య పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని బీసీ సామాజిక వర్గంలో 14శాతం ఉన్న ముదిరాజ్‌లకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం ఫలితంగా బీసీ(డి) నుంచి బీసీ(ఎ)లోకి చేర్చే అంశంపై సుప్రీంకోర్టు రెండేండ్ల కింద బీసీ కమిషన్‌కు నివేదించి ముదిరాజులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించినప్పటికీ అది ఇప్పటివరకు నెరవేరకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం, కౌన్సిలర్లు జోగు రవి, జోగు రాము, తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొజ్జ నారాయణ ముదిరాజ్, తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి సలేందర్ శివయ్య ముదిరాజ్, పట్టణ ప్రధాన కార్యదర్శి దార్ల రవి, కోశాధికారి బొజ్జ సంతోష్, ఉపాధ్యక్షులు సలేంద్ర రాజు, నాయకులు లస్మన్న, కొండ వెంకటి, శివ, నగేష్, పొచ్చన్న, గంగన్న, శ్రీనివాస్ ఉన్నారు.

భీమన్న దేవుని పండుగలో జోగు రామన్న..

భీమన్న దేవుడి చరిత్ర రానున్న తరాలకు సైతం అందించేలా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీ పార్క్‌లో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భీమన్న దేవుని పండుగ వేడుకలో మాజీ మంత్రి పాల్గొన్నారు. భీమన్న దేవుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సంఘ సభ్యులు జోగు రామన్నను శాలువాతో ఘనంగా సత్కరించారు. రైతాంగం పాడి, పంటలు సమృద్ధిగా పండి పుష్కలంగా వానలు కురవాలని భీమన్న దేవుడికి ప్రతి ఏటా ముదిరాజులు భక్తి శ్రద్ధలతో బోనాలు నిర్వహిస్తూ, జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. పోతురాజుల విన్యాసాలు వైవిధ్యమైన సంగీత నృత్యాలు భీమన్న దేవుడి సంస్కృతి ఘన చరిత్రను మరిన్ని తరాలకు అందజేసేలా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు, నాయకులు ఉన్నారు.



సకాలంలో వరినారు వేసుకోవాలి

- నీటిపారుదల ఈఈ లక్ష్మీ



నవతెలంగాణ-సారంగాపూర్

రైతులు సకాలంలో వరి నారు వేసుకోవాలని నీటి పారుదల శాఖ ఈఈ లక్ష్మీ అన్నారు. సోమవారం మండలంలోని స్వర్ణ ప్రాజెక్ట్ కూడి, ఎడమ కాలువ నుంచి బీజేపీ నాయకులతో కలిసి నీటిని విడుదల చేశారు. సకాలంలో నారు వేసుకోవాలని, వరి నాట్లు వేసుకోవాలని అన్నారు. నీటిని వృథా చేయకుండా ఆయకట్టు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల అధికారులు డీఈ శ్రీనివాస్, ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఎఈ లు మధుపల్, దేవేందర్, బీజేపీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్

రాష్ట్ర ఇన్నోవేషన్ సెల్ ఆధ్వర్యంలో ఇంటింటా ఇన్నోవేటర్-2024 ఆరవ విడత కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నూతన ఆవిష్కరణలు, నైపుణ్యాలను వెలికి తీసేందుకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. సమస్య పరిష్కారానికి నూతన ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆవిష్కర్తల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఏర్పడుతుందని అన్నారు. ఆసక్తిగలవారు తమ నూతన ఆవిష్కరణలను ఆగస్టు 3వ తేదీ లోపు 9100678543 నెంబరుకు ఆవిష్కర్త పేరు, చిరునామా, ఆవిష్కరణకు సంబంధించిన వివరాలు, ఫోటోలు, సంబంధిత వివరాలను వీడియో రూపంలో తీసి వాట్సప్ చేయాలని తెలిపారు. కలెక్టరేట్ లో ఆగస్టు 15న ఆవిష్కరణల ప్రదర్శన, ఉత్తమ ఆవిష్కరణలను ఎంపిక చేసి బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని, నూతన ఆవిష్కర్తలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్డీఓ విజయలక్ష్మి, డీఏఓ అంజి ప్రసాద్, డీఈఓ రవీందర్‌రెడ్డి, డీపీఆర్వో విష్ణువర్ధన్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలి

- ఎమ్మెల్యేలకు ఐకేపీ, వీఓఏల వినతి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఐకేపీ వీఓఏలకు కనీస వేతనం ఇవ్వాలని తెలంగాణ ఐకేపీ, వీఓఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ) నాయకులు అన్నారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో తమ సమస్యలను ప్రస్తావించాలని కోరారు. సోమవారం ఆదిలాబాద్, బోథ్ ఎమ్మెల్యేలు పాయల శంకర్, అనిల్ జాదవ్‌లను వేరువేరుగా కలిసి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామ సంఘానికి ల్యాప్ ట్యాప్స్ సౌకర్యం నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. జీఓ నెం.58ని సవరించాలని, వీఓఏల 3 నెలల రెన్యువల్ పద్ధతిని రద్దు చేయాలన్నారు. గ్రామ సంఘం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా ప్రతినెలా వేతనాలు వీఓఏల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని అన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతామని ఇచ్చిన ఎన్నికల హామీని అమలు చేయాలని అన్నారు. పది లక్షలు సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, అర్హులైన వీఓఏలకు సీసీలుగా పదోన్నతి కల్పించాలన్నారు. సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రాష్ట్రవ్యాప్తంగా ఐకేపీ వీఓఏలకు ఒకేరకమైన యునిఫాం ఇవ్వాలన్నారు. మహిళా వీఓఏలకు ప్రసూతి సెలవులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు రాజేష్, కార్యదర్శి దత్తు కోశాధికారి భూపతిరాజ్, ఉపాధ్యక్షుడు చంద్రకళ, ప్రచార కార్యదర్శి దర్శనాల అరుణ్, నాయకులు పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

నవతెలంగాణ-కడెం

మండలంలోని కన్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని చిన్న క్యాంపు గ్రామానికి చెందిన సంఘం మల్లేష్ ఇల్లు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయింది. ఇల్లు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది. మల్లేష్‌ది నిరుపేద కుటుంబం కావడంతో ఉండడానికి ఇల్లు లేని పరిస్థితి. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరారు.



గ్రామాల్లో ముందస్తు వైద్య శిబిరాలు



నవతెలంగాణ-నార్నూర్

ఉమ్మడి మండలంలోని ఆయా గ్రామాల్లో వైద్య సిబ్బంది ముందస్తు వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం గాదిగూడ మండలంలోని ఖాండో గ్రామపంచాయతీ పరిధిలోని కట్టగూడ గ్రామంలో హెచ్‌ఈఓ పవార్ రవీందర్ వైద్య సిబ్బందితో కలిసి వైద్య శిబిరం నిర్వహించారు. జ్వరం, జలుబు, దగ్గు ఉన్న వారికి రక్త పరీక్షలు నిర్వహించి, మాత్రలు పంపిణీ చేశారు. వర్షకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై ముందు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం నాడు డ్రైడే నిర్వహించాలన్నారు. గ్రామంలో ఇంటి ముందు మురుగు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అవగాహన కల్పించారు. వైద్య శిబిరంలో హెచ్‌ఏలు బాపూరావ్, సురేష్, అంగన్‌వాడీ టీచర్ ఆత్రం లింగుబాయి, ఆశా పూసం జంగుబాయి ఉన్నారు.

మూడిండ్లలో చోరీ

- సీసీ కెమెరాకు చిక్కిన దొంగ

నవతెలంగాణ-ఖానాపూర్

ఖానాపూర్ పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలో సోమవారం ఉదయం 3 గంటల సమయంలో 3 ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇండ్లకు తాళాలు ఉన్నట్టు తెలుసుకొని అలాంటి ఇండ్లనే దొంగలు టార్గెట్ చేస్తున్నారు. ఇంటికి తాళం వేసి ఉన్న ఇంటిలో గుర్తు తెలియని దొంగ



ఇంటి తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి ఇంట్లోని బిరువాలో ఉన్న 5 గ్రాముల బంగారు చెవి కమ్మలను దొంగతనం చేశారు. అంతేకాకుండా ఆదే కాలనిలోని మరో రెండు ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనానికి విఫల యత్నం అయినట్టు పోలీసులు తెలిపారు. దొంగతనాలు జరిగిన ఇండ్లను సీఐ సైదారావు పరిశీలించారు. బాధితుల కుటుంబ సభ్యుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై లింబాద్రి తెలిపారు. దొంగతనం చేసిన దొంగ సీసీ కెమెరాకు చిక్కినట్టు త్వరలో దొంగను పట్టుకుంటామని తెలిపారు.

నూతన చట్టాలపై అవగాహన

నవతెలంగాణ-చింతలమానేపల్లి



మండల కేంద్రంలోని గాయత్రి పాఠశాలలో సోమవారం పోలీస్ కళాబృందం నూతన చట్టాలు, రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. సీఐ షాదిక్ పాషా మాట్లాడుతూ ప్రస్తుతం సైబర్ నేరాలు పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. మోసపోతే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలన్నారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకి ఉన్నత చదువులు చదివించాలన్నారు. ముడనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమ్యస ఉన్న వెంటనే పోలీస్‌లకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ నరేష్, పోలీసు సిబ్బంది, పోలీస్ కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దోమల మందు పిచికారి

నవతెలంగాణ-వాంకిడి



మండలంలోని ఆశ్రమ గిరిజన పాఠశాల, కేజీబీవీ పాఠశాలలో ఐఆర్ఎస్ గ్యాస్ ఏసీఎం దోమలు మందు పిచికారి చేశారు. హాస్టళ్ల ఆవరణలో పచ్చదనం, సీజనల్ వ్యాధులు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించామని డాక్టర్ వినయ్ ఉప్రె తెలిపారు. పాఠశాల పరిశుభ్రంగా ఉంచే విధంగా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పిల్లలకు ఎలాంటి సమస్యలు వచ్చిన తక్షణమే ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలన్నారు. హాస్టళ్లలో వైద్యశిబిరం నిర్వహించి పిల్లలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఈఓ రవిదాస్, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఏఎన్ఎం రుక్మిణి, ఉపాధ్యాయులున్నారు.

ప్రాణహిత పరవళ్లు

- నాటు పడవల్లో ప్రయాణం
- వరద నీటిలో మునిగిన వేలాది ఎకరాల పంట పొలాలు
- ఇబ్బందుల్లో జలదిగ్బంధం గ్రామాల ప్రజలు



నవతెలంగాణ-బెజ్జూర్

ప్రాణహిత నది పరవళ్ళు తొక్కుతుంది. మండలంలో ప్రాణహిత పరివాహక ప్రాంతాల్లో పంటలు నీట మునిగాయి. మహారాష్ట్రలో ఎగువన కురిసిన భారీ వర్షాలకు ప్రాణహిత నది పరవళ్ళు తొక్కుతుంది. ప్రాణహిత నది పరిసర ప్రాంతాల్లో వేసిన పత్తి పంటలు మునిగాయి. మండలంలోని మొగవెళ్లి, సోమిని, తలాయి, తికపల్లి, భీమవరం, పాపన్నపేట, పాత సోమిణి తదితర గ్రామాల్లో రైతులు వేసిన ప్రతి పంటలు ప్రాణహిత వరదల వల్ల నీట మునిగి రైతులు వేసిన పంటలు నష్టపోయారు. ప్రాణహిత వరదల వల్ల మండలంలోని తలాయి, తిక్క పల్లి భీమారం గ్రామాలు జలదిగ్బంధంలో మూడు రోజులుగా ఉన్నాయి. ఈ గ్రామాలకు ప్రజలు వెళ్లాలంటే నాటుపడవల్లో ప్రయాణించక తప్పడం లేదు. సోమవారం తలాయి గ్రామంలో నుండి పాపన్ పేట వరకు 8కిలో మీటర్లు బెజ్జూరుకు వచ్చేందుకు నాటు పడవల్లో ప్రయాణించాల్సి వచ్చింది. ప్రమాదకరంగా నాటు పడవల్లో ప్రయాణించి నిత్యవసర వస్తువులు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. జలదిబ్బంధంలోని గ్రామాల్లో కరెంటు సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బ్యాక్ వాటర్‌తో మండల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు.

సింగరేణి డబ్బును దారి మళ్లించొద్దు



నవతెలంగాణ-రెబ్బెన

సింగరేణి కార్మికులు కష్టపడి సాధించిన లాభాల నుండి లక్షల రూపాయలు సింగరేణి కార్మికులకు కాకుండా ఇతరులకు అందజేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నమని టీబీజీకేఎస్ బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మల్రాజ్ శ్రీనివాస్ రావు, సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధరావత్ ముంగీలాల్, ఏరియా కార్యదర్శి మారిన వెంకటేష్ అన్నారు. గోలేటిలోనీ సంఘ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి చేస్తూ ఎంతోమంది కార్మికులు తమ ప్రాణాలని పణంగా పెడుతున్నారన్నారు. ఐఏఎస్ ప్రిలిమనరీ పరీక్షలో పాసై మెయిన్స్ పరీక్షకు వెళ్లే తెలంగాణకు చెందిన సుమారు 400 నుంచి 500 మందికి ప్రతి సంవత్సరం ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున సింగరేణి ద్వారా ఇప్పించిన ప్రభుత్వ నిర్ణయాన్ని ఖండిస్తున్నామన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పుడు సింగరేణి నిధులు ప్రభుత్వం వాడుకున్నదని విమర్శించిన ప్రస్తుత సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రాతినిధ్య సంఘం ఐఎన్‌టీయూసీలు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు. ఈ విషయంపై యూనియన్లను సంప్రదించలేదా లేక యూనియన్లు ఒప్పుకున్నాయా స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అన్ని యూనియన్లు ఈ ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

మహిళా శక్తి యూనిట్లు వెంటనే ప్రారంభించాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



నవతెలంగాణ-ఆసిఫాబాద్

మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన మహిళా శక్తి పథకంలో పొందుపరిచిన యూనిట్లను గుర్తించి వెంటనే ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. సోమవారం జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్‌తో కలిసి సహాయ ప్రాజెక్టు మేనేజర్లు, స్త్రీ నిధి అధికారులు, బ్యాంకు అధికారులతో మహిళా శక్తి పథకం యూనిట్ల నిర్వహణకు అర్హత కలిగిన మహిళా సంఘాల గుర్తింపు, యూనిట్ల ప్రారంభం అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి పథకంలో డైరీ యూనిట్లు, కోళ్లు, చేపల పెంపకం, ఎంటర్‌ప్రైజెస్‌ల ఏర్పాటు వంటి యూనిట్ల నిర్వహణకు అర్హత కలిగిన మహిళా సంఘాలను గుర్తించాలని, సమావేశాలు నిర్వహించి యూనిట్ల ద్వారా వచ్చే ఆదాయాలపై సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మండలాల వారీగా కేటాయించిన లక్ష్యాలను ప్రారంభించే విధంగా సీసీలు, ఏపీఎంలు చూడాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, డీపీఎం, ఏపీఎంలు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

నవతెలంగాణ-పెంచికలపేట్

మండలంలోని ఎల్లూరు గ్రామంలో పేకాట స్థావరాలపై ఎస్సై కొమురయ్య సిబ్బందితో కలిసి దాడులు చేశారు. ఏల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని కోయచిచ్చుల గ్రామంలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దాడులు నిర్వహించి, పేకాట ఆడుతున్న 9 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1910 నగదు, నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా పేకాట ఆడిన, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గొంతు తడవాలంటే... నీటిలో మునగాల్సిందే

- మంచినీటి కోసం మహిళల పాట్లు
- ప్రాణాలకు తెగించి ఎర్రవాగు చెలిమ నీరు తెచుకుంటున్న గ్రామస్తులు
- నెల రోజులుగా రాని మిషన్ భగీరథ
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు



మనం ఎక్కడైనా ప్రజలు తమ హక్కుల సాధన కోసం ప్రాణాలకు తెగించి పోరాటం చేయడం చూశాం. కానీ దహెగాం మండలం పీకలగుండం గ్రామస్తులు మాత్రం కేవలం మంచి నీటి కోసం ప్రాణాలకు తెగించి ఎర్రవాగులో పీకల్లోతు నీళ్లలో దిగుతున్నారు. ప్రమాదకరమైన వాగును దాటుకుంటూ వెళ్లి తాగునీటిని తెచుకుంటున్నారు.

నవతెలంగాణ-దహెగాం

మండలంలోని పీకలగుండం గ్రామంలో సహజంగానే బోర్లు పనిచేయవు. ఇక్కడ నీటిలభ్యత తక్కువగా ఉండటంతో గ్రామ సమీపంలోని ఎర్రవాగు వద్ద బోర్ వేయించారు. కానీ ఇక్కడ బోర్‌కు పెట్టాల్సిన మోటార్ కెపాసిటీ తక్కువగా ఉండటం వాటర్ ట్యాంక్ దూరంగా ఉండటంతో దానికి కెపాసిటీ సరిపోక అది తరుచుగా పాడైపోతుందని గ్రామస్తులు పేర్కొన్నారు. దీంతో ఇక మిషన్ భగీరథ నీరే ధిక్కైంది.

నెల రోజులుగా రాని మిషన్ భగీరథ నీరు

అసలే నీళ్ల లేని ఈ గ్రామానికి నెలరోజులుగా మిషన్ భగీరథ నీళ్లు కూడా రావడం లేదు. అందవేల్లి వద్ద పెద్దవాగుపై నుండి భగీరథ పైప్‌లైన్ పనులు నడుస్తున్నందున నీటి సరఫరాను నిలిపివేశారు. దీంతో దహెగాం మండలానికి నీరు రావడం లేదు. దీంతో పీకల గుండం గ్రామస్తులకు నీటి ఇబ్బందులు తీవ్రమయ్యాయి. దీంతో గ్రామస్తులు సమీపంలోని ఎర్రవాగులోని చెలిమ నీరే ధిక్కయింది. దీనికి తోడు ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ఎర్రవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో తాగునీరు కోసం పీకల్లోతు నీళ్లను దాటుకుంటూ అవతలి ఒడ్డున వెళ్లి చెలిమ నీరు తెచ్చుకుని గొంతు తడుపుకుంటున్నామని మహిళలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఏ కొంచం నీరు ఎక్కువైన మా ప్రాణలు పోతాయని గ్రామస్తులు అంటున్నారు. వర్షాకాలంలో చెలిమ నీరు తప్పనిసరి పరిస్థితిలో తాగి రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి నీటి వసతి కల్పించాలని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన ఎవరు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అదళికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి కనీసం తాగునీరు కోసం ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

కేటగిరీలుగా వేతనాలు చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న సిబ్బందికి జీఓ నెంబర్ 60 ప్రకారం కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. మున్సిపాలిటీ యూనియన్ నాయకులతో కలిసి ఆర్డీఓ లోకేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఫిబ్రవరి 2న ఆసిఫాబాద్ మున్సిపాలిటీగా చేస్తూ ఉత్తర్వులు విడుదల అయ్యాయన్నారు. కార్మికులకు మాత్రం పాత వేతనాలు అమలు చేయడం సరైన విధానం కాదన్నారు. మున్సిపాలిటీగా అవతరించిన నాటి నుండి కార్మికులకు కేటగిరీల వారిగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షులు పెరిక శ్రీకాంత్, అధ్యక్షులు మాట్లరాజు, కార్యదర్శి సమ్మయ్య, ప్రభాకర్, సాగర్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలని ఆశాల వినతి

గతంలో చేసిన 15 రోజుల సమ్మెకాలంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ఆశా వర్కర్లు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ అధ్యక్షతన ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలు నెరవేర్చాలన్నారు. ప్రస్తుత సంవత్సరం ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన స్పష్టమైన హామీలు వెంటనే అమల్లోకి తీసుకురావాలని కోరారు. కనీస వేతనం, ఈఎస్ఐ, పీఎఫ్, రూ.50 లక్షల ఇన్సూరెన్స్, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్, కమిటీ సభ్యులు వెలిశాల క్రిష్ణమాచారి, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి నగరం పద్మ, కోశాధికారి భద్రుబాయి, నాయకులు పంచశీల, కవిత, శోభా భారతీ, అమృత, మొగ్రా, కవిత, లక్ష్మీ కేసర పాల్గొన్నారు.



కార్మికులతో కలిసి ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

అక్టోబర్ నాటికి అడ ప్రాజెక్టుకు మరమ్మతులు

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



అడ ప్రాజెక్టు వద్ద వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

నవతెలంగాణ-ఆసిఫాబాద్

రానున్న అక్టోబర్ నాటికి అడ కుమురం భీమ్ ప్రాజెక్టుకు మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే తెలిపారు. నాలుగు రోజుల నుండి అధిక వర్షపాతం నమోదు అవుతున్న నేపథ్యంలో సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఇరిగేషన్ ఈఈ గుణవంతురావ్, డీఈ దామోదర్, డీఎల్పీఓ ఉమర్ హుస్సేన్‌తో కలిసి అడ ప్రాజెక్టు కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న అక్టోబర్ నాటికి అడ ప్రాజెక్టుకు మరమ్మతులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కాలువలు పూర్తి అయిన వరకు నీళ్లు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రాజెక్టు వద్ద పరిస్థితి సమీక్షించేందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. భారీ వర్షాలు నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజల సంరక్షణార్థం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల అధికారులను అన్ని రకాలుగా సిద్ధం చేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు

ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఐటీడీఏ పీఓ ఖుష్బుగుప్తాతో కలిసి జిల్లాలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, అర్బన్ పార్క్, అడ పీహెచ్‌సీ, ప్రాజెక్టు బోటింగ్ పాయింట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతర తాగునీటి సరఫరాకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్ ద్వారా రోజుకు 115 మిలియన్ లీటర్ల తాగునీరు సరఫరా చేసేందుకు అవకాశం ఉందని, వర్షాకాలం అయినందున ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుద్ధమైన తాగునీటిని సరఫరా చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసిఫాబాద్, సిర్పూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల పరిధిలోని 17 మండలాల్లోని 900 గ్రామాలకు ఈ ఫిల్టర్ బెడ్ ద్వారా తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అర్బన్ పార్క్‌లో ఐటీడీఏ నిధులు వినియోగించుకొని పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. దానిని చిల్డ్రన్ పార్క్‌గా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. గర్భిణీలకు ఎప్పటికప్పుడు అవసరమైన పరీక్షలు చేయాలన్నారు. అడ ప్రాజెక్టులో బోటింగ్ పాయింట్ ఏర్పాటు చేయడానికి 100 రోజుల్లో అవసరమైన నివేదికలు తయారు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక ప్రదేశాలను ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు దేశ్ పాండే, డీఈ ఇర్ఫాన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలని ధర్నా

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాకు ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ గణన చేపట్టి రిజర్వేషన్లు పెంచుతామని కామారెడ్డి సభలో రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారన్నారు. మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే బీసీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించి ఏడాదికి రూ. 20 వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో రూ. లక్ష కోట్ల నిధులు కేటాయిస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేస్తామని చెప్పినా కార్యరూపం దాల్చలేదని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కొంగ సత్యనారాయణ, సిందం శ్రీనివాస్, దెబ్బటి శ్రీనివాస్, అరుణ్‌లోయ, ధోతుల శ్రీనివాస్, చన్నపురి గణపతి, గోలెం వెంకటేష్, శ్రీదేవి, రాణి, వలపదాసు రమేష్, చిప్ప రమేష్, చేరాల శ్రీనివాస్, కొండ తిరుపతి పాల్గొన్నారు.

ఆసిఫాబాద్ : బీసీ డిక్లరేషన్‌నీ అమలు చేయలని బీజేపీ ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ పోచయ్యకి వినతిపత్రాన్ని ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ అరిగేలా మల్లికార్జున్ మాట్లాడుతూ సీఎం ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు కంద్రే విశాల్, సుంకరి పెంటయ్య, ప్రహ్లాద్, ప్రభాకర్, కొటేశ్వర్, మధుకర్, రాజన్న, సత్యనారాయణ, లచ్చన్న పాల్గొన్నారు.

చింతలమనేపల్లి : కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం అన్నారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులాలకు 100 రోజులలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తానని హామీ ఇచ్చి, నెలలు గడుస్తున్నా పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతి గౌడ్, సీనియర్ నాయకులు ఎల్కుల మల్లయ్య, పురుషోతంచారి, రమేశ్, భద్రేష్, టాకిరే భీమేష్, కోళ శ్రీదర్, రామన్న, శంకర్, నగపురీ మోహన్, డొకె మల్లేశ్ పాల్గొన్నారు.



కాగజ్‌నగర్ : తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

దహెగాం : రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ మండల అధ్యక్షుడు రాపర్తి ధనుంజయ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తహసీల్దార్ లలితకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు తుమ్మెద సురేష్, పడాల సురేష్, దెబ్బటి సత్యనారాయణ, చప్పిడి సంజీవ్, మల్లేష్, తోట చందు, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్ : ప్రభుత్వం బీసీ సబ్‌ప్లాన్ కమిటీ త్వరగా వేసి బీసీలకు న్యాయం చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా మండలాధ్యక్షుడు రౌతు భుజంగరావు అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటేశ్వర్‌రావుకు బీసీ డిక్లరేషన్‌పై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండలాధ్యక్షుడు పుప్పాల సంతోష్, నాయకులు బూరం శ్రీకాంత్, దుర్గం శోభన్, వెంకన్న పాల్గొన్నారు.

నూతన పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం

- సిడాం రాము, ఏఈఓ రాజంపేట

నవతెలంగాణ-ఆసిఫాబాద్



గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రతి పనిలో కూడా నూతన విధానాలు అమలవుతున్నాయి. దేశానికి ముఖ్యమైన వ్యవసాయంలో కూడా రైతులు నూతన విధానాలు అమలు చేయాల్సిన సమయం వచ్చింది. అటువంటి రైతులకు నూతన విధానాలపై అవగాహన కల్పిస్తున్నామని దాంతో పంట దిగుబడి పెంచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని రాజంపేట ఏఈఓ సిడం రాము నవతెలంగాణతో మాట్లాడారు. రైతులు మూస విధానాలు విడనాడి నూతన విధానాలు అమలు చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. కూలీల భారం పెరుగుతున్న నేపథ్యంలో వ్యవసాయంలో యాంత్రీకరణ కోసం రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. రైతు క్షేమంగా ఉంటే దేశం క్షేమంగా ఉంటుందని నినాదాన్ని నమ్మడంతో పాటు ఆ విధంగా రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కువగా గిరిజన రైతులకు ఉండగా వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతు భరోసా, రుణమాఫీ లాంటి పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరుకున్నారు. ఖరీఫ్ పంట సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు సీజన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

పంట దిగుబడికి అవసరమైన చర్యలు

- మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



మనిషి జీవించడానికి ఆహారం చాలా ముఖ్యమైనది. అటువంటి ఆహారాన్ని ఉత్పత్తి చేస్తూ మనిషి మనుగడకు ఇతోధికంగా తోడ్పడుతున్న రైతులు అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. అవగాహన లేనితో ఇబ్బంది పడుతున్నారు. ఎన్నో కష్టాలు క్షేత్రస్థాయిలో ఎదుర్కొంటూ రైతులకు అవసరమైన సలహాలు అందిస్తూ వారి పంట దిగుబడికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్న ఆసిఫాబాద్ మండల వ్యవసాయ అధికారి ఖాదర్ హుస్సేన్ ఖరీఫ్ సందర్భంగా నవతెలంగాణతో ముచ్చటించారు. మండలంలో రైతులకు ప్రస్తుతానికి కావాల్సిన ఎరువులను ఇప్పటికే పంపిణీ చేశామన్నారు. భవిష్యత్తులో కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. విత్తనాల సమయంలో నకిలీ విత్తనాలు రైతులు కొన్ని నష్టపోకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుత సంవత్సరం వర్షాభావమున్న నేపథ్యంలో రైతుల పంటలకు సంబంధించి అవసరమైన సలహాలు ఇస్తున్నట్లు వివరించారు. చిరుధాన్యాల పంటల ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, ఆ దిశగా రైతులను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు రైతు బీమా లాంటి వాటిపై కూడా రైతులకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మండలంలోని రైతులకు అన్ని విధాల అండగా ఉంటామని రైతులు ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం


- ఏఈఓ చిరంజీవి, చిర్రకుంట క్లస్టర్

నవతెలంగాణ-ఆసిఫాబాద్



దేశానికి అన్నం పెట్టే రైతన్న అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వ్యవసాయ విస్తరణ అధికారుల పాత్ర ఎంతో కీలకం. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో మొదటి నుండి రైతులకు పంటలపై అవగాహన కల్పించడంతో పాటు వారి సంక్షేమమే తమ లక్ష్యం అని చెబుతున్న చిర్రకుంట ఏఈఓ చిరంజీవి నవతెలంగాణతో మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ దుక్కి దున్నడం ప్రారంభమైన దగ్గర నుంచి రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. దీనికోసం ప్రతి మంగళవారం ఆయా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు నిర్వహించినట్లు వివరించారు. ఈ సమావేశాల్లో వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలతో మాట్లాడించి సంబంధిత సందేహాలను నివృత్తి చేసినట్లు వివరించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న ఆర్థిక పరిపుష్టి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రస్తుతం పెరుగుతున్న నకిలీ విత్తనాల సంస్కృతిని అరికట్టే విధంగా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. రైతులను నకిలీలపై అప్రమత్తం చేస్తూనే గ్రామాల్లో వాటి బారిన పడకుండా రైతులను కాపాడినట్లు వివరించారు. వ్యవసాయానికి సంబంధించి ఏదైనా అనుమానాలుంటే రైతులకు అందుబాటులో మొబైల్ నెంబర్లు కూడా ఉంచామన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మండల రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాణహిత నీరుతో మునిగిన పంటలు



నవతెలంగాణ-పెంచికల్‌పేట్

ప్రాణహిత నది బ్యాక్ వాటర్‌తో మండలంలోని గుండెపెల్లి, మురళీగూడ, జిల్లెడ గ్రామాల శివారులకు ప్రాణహిత బ్యాక్ వాటర్ రావడంతో పంట చేన్లు, పొలాలు మునిగిపోయాయి. గ్రామ శివారు వరకు నీరు రావడంతో ఇంకా ప్రాణహిత ఉప్పొంగితో గ్రామంలోకి నీరు వస్తుందని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

ఎన్‌హెచ్‌ఎం యూనియన్ అధ్యక్షుడిగా ఉపేందర్

నవతెలంగాణ-రెబ్బెన

జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్‌ఎం) ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ) జిల్లా అధ్యక్షుడుగా బోగే ఉపేందర్‌ని ఎన్నుకున్నట్లు ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ కన్నా ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఆసిఫాబాద్‌లో జరిగిన జిల్లా 2వ మహాసభల్లో ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బోగే ఉపేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో రెండోసారి జిల్లా అధ్యక్షుడుగా నియమించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈజ్‌గాం ఆలయంలో నటరాజ హోమం

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం ఈజ్‌గాం శ్రీ శివమల్లన్న స్వామి ఆలయంలో సోమవారం నటరాజ హోమం నిర్వహించారు. డ్యాన్స్ మాస్టర్ డొంగ్రి సంతోష్ ఆధ్వర్యంలో మాస్టర్ రాకేష్, నృత్య కళాకారులు ఈ హోమం నిర్వహించారు. కళాకారులకు మంచి జరగాలని కోరుకుంటూ ఈ హోమం నిర్వహించినట్లు డ్యాన్స్ మాస్టర్ సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్‌తో పాటు కళాకారులు, వారి కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మంచిర్యాల
మంగళవారం | జులై 23, 2024 | www.navatelangana.com

జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామకం

నవతెలంగాణ-కాసిపేట



మత్స్యగంధి మల్టీ స్టేట్ ఫిషర్ మెన్ కోపరేటివ్ సొసైటీ ప్రధాన కార్యదర్శిగా మండలంకు చెందిన సూరం సంపత్‌ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు పుల్ల బోయిన భీమన్న తనపై ఉన్న నమ్మకంతో మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలో ఉన్న చేపల వృత్తిపై ఆధారపడి పనిచేస్తున్న ప్రతి ఒక్క మత్స్యకారునికి, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో భాగంగా భాగస్వాములై, ప్రతి ఒక్కరూ సేవలు వినియోగించుకోవాలని కోరారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-జైపూర్



సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సూచించారు. మండల కేంద్రంలోని కేజీవిబి పాఠశాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు సోమవారం స్థానిక ఎస్సై శ్రీధర్‌తో కలిసి పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన విద్యార్థులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి చిన్న విషయానికి ఆందోళన చెందవద్దని ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు.. కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని, కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రయివేటు పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న డాన్ ప్రయివేటు స్కూల్ పై చర్యలు తీసుకోవాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అఖిల్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని స్థానిక డాన్ స్కూల్‌లో కనీస సౌకర్యాలు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలను నడిపిస్తున్నారని పేర్కొన్నారు. ఒక వైపు పాఠశాల నడుస్తూ మరోవైపు పాఠశాల భవనాన్ని నిర్మిస్తున్నారని, ఇలాంటి పాఠశాలపైన ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

వాస్తవ లాభాలను ప్రకటించి 35 శాతం వాటా ఇవ్వాలి

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి యాజమాన్యం 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి, కార్మికులకు 35 శాతం వాటాను ఇవ్వాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు పెట్టెం లక్ష్మణ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సింగరేణి యాజమాన్యం 2023-24 ఆర్థిక సంవత్సరనికి నిర్దేశించిన 70.2 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించి దేశంలోనే కోల్ ఇండియా, నవరత్న కంపెనీలకు దీటుగా సింగరేణి ఉద్యోగులు సాధించడం జరిగిందన్నారు. కానీ ఆర్థిక సంవత్సరం గడిచి నాలుగు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు సింగరేణి యాజమాన్యం వాస్తవ లాభాలను ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ వాస్తవ లాభాలను ప్రకటించక ముందే సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వానికి సీఎస్ఆర్, డీఎంఎఫ్టీ నిధుల ద్వారా కొన్ని కోట్ల రూపాయల ఆదాయాన్ని సమకూర్చుతున్నదని ఆరోపించారు.

గణితం బోధనకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-మందమర్రి

తెలంగాణ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)లో హవర్లీ బేసిస్ పద్ధతిలో గణితం బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జయకృష్ణారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు ఆసక్తి గలవారు ఈ నెల 25 వ తేదీ లోపు బయోడేటా, ధ్రువపత్రాల జిరాక్సులతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పీజీలో 50 శాతం మార్కులతో గణితం, బీఈడీ చేసిన వారు అర్హులని, బోధనా అనుభవం గలవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వేతనం గరిష్టంగా నెలకు రూ.18200 ఉంటుందని తెలిపారు.

వీధి కుక్కల బెడదను అరికట్టాలి



మంచిర్యాల : పట్టణంలోని పలు విధుల్లో తిరుగుతూ జనాలపై దాడులు చేస్తున్న వీధి కుక్కల బెడదను అరికట్టాలని పలువురు మహిళలు కోరారు. సోమవారం మహిళలు మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్యకు వినతి ప్రతం అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్‌ను కలిసి సమస్యను విన్నవించారు. వీధుల్లో కుక్కలు సంచరిస్తూ కనిపించిన వారిపై దాడి చేస్తున్నాయని, మంచిర్యాలలో ఇప్పటికే కుక్కలు పలువురి పై దాడి చేసి గాయ పరిచినట్లు పేర్కొన్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి వీధి కుక్కల దాడులు అదుపు చేయాలని కోరారు. కార్యక్రమంలో వాని, తిరుమల, స్వప్న, లావణ్య, కవిత పాల్గొన్నారు.

కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలి

నవతెలంగాణ-కాసిపేట

10 ఏండ్ల సర్వీసు పూర్తి చేసిన కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేయాలని పీఆర్టీయూటీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు బండ శాంకరి, మండల అధ్యక్షుడు అన్నం రమణారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పీఆర్టీయూటీఎస్ సభ్యత్వ నమోదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో పీఆర్టీయూటీఎస్ సంఘం ముందుంటుందని, కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింప చేయాలని, కేజీబీవీ ఎస్ఓలకు ఇచ్చిన మోడల్ స్కూల్ హాస్టల్ భాధ్యతలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పల్లె కృష్ణ గోపాల్ రావు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

వేమనపల్లి : పంటలు నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ జడ్పీటీసీ రుద్రభట్ల సంతోష్ కుమార్ అన్నారు. మండలంలో గత వారం రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రాచర్ల, ముల్కలపేట, వేమనపల్లి గ్రామాలలో ప్రాణహిత నది బ్యాక్ వాటర్ వల్ల మునిగి పోయిన పంట పొలాలను సోమవారం తహసీల్దార్ రమేష్ తో కలిసి పరిశీలించారు. సుమారు 500 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, నష్టపోయిన రైతులకు తగిన పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కమల్ సింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ సాబీర్ అలీ, ఏఈఓ సుల్తానా, మాజీ సర్పంచ్ గాలి మధు, మాజీ ఉప సర్పంచ్ పి తిరుపతిరెడ్డి చెన్నూరి పురుషోత్తం, నెండుగురి మధుసూదన్, తోకల రామచంద్రం కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దళిత మహిళ ప్రిన్సిపాల్‌పై సస్పెన్షన్ వేటు ఎత్తి వేయాలి

కాసిపేట : దండేపల్లి మండలం తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ అనిలా సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి కల్వల శరత్ మాదిగ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. దళిత మహిళ కాబట్టే అనేక ఆరోపణలు పేరుతో స్థానికంగా పాఠశాల స్టాఫ్‌తో ఎంఈఓ కుమ్మక్కై, సస్పెండ్ చేశారని తెలిపారు. ప్రిన్సిపాల్‌గా అనిలా వచ్చినప్పటి నుంచి కొంత మంది కుట్ర పూర్వకంగా ఈమె తరువాత ఉన్న సీనియారిటీలో కొంతమంది స్టాఫ్ లేనిపోనివి సృష్టించి ఎలాగైనా ఆమెను తప్పిస్తే ప్రిన్సిపాల్ స్థానాన్ని కైవాసం చేసుకోవచ్చని కుట్రతో ఎంఈఓ రవీందర్ తో కుమ్మక్కై తప్పుడు ఆరోపణలు చేశారని పేర్కొన్నారు.

ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

నవతెలంగాణ-నస్పూర్



అసెంబ్లీ సమావేశాల్లో ఆశాలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సోమవారం ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కుమార్ దీపక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ శోభ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా పని భారంతో కాలమెల్లదిస్తున్నారన్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చాలేదని వాపోయారు. ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదని, రాబోయే అసెంబ్లీ సమావేశాల ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఫిక్స్ వేతనం రూ.18,000 నిర్ణయించి, ఈఎస్ఐ, పీఎఫ్, ఉద్యోగ భద్రత సౌకర్యలు కల్పించాలని, ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు, పెన్షన్ రూ.10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం రూ.5 లక్షలు, రిజిస్టర్ బుక్కులు, యూనిఫామ్స్, గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ, పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు, ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలని, ఆశాల సమస్యలపైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, విజయలక్ష్మి, సునీత, కవిత, సుజాత, అరుంధతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-మంచిర్యాల

మధ్యాహ్న బోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక చారువాక హాల్‌లో మధ్యాహ్న జోజన పథకం కార్మిక సంఘం (సీఐటీయూ) సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా నేతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా దాసరి రాజేశ్వరి, కార్యదర్శిగా ఎండీ రఫీయ ఎన్నికయారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ పథకం కింద పలు పాఠశాలల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నారు. విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, నెలల తరబడి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్న సమయంలో ప్రభుత్వం మధ్యాహ్నం భోజన కార్మికులపై చిన్న చూపు చూడడం సబబు కాదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా మధ్యాహ్న భోజనం నిర్వహణకు గ్యాసు సిలిండర్‌ను సబ్సిడీ కింద ఇవ్వాలని, కార్మికులకు రూ.10000 గౌరవ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు సునీత, గడ్డం లక్ష్మి, మధునమ్మ, లక్ష్మి, కళావతి పాల్గొన్నారు.

మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లకు నియామక పత్రాలు

నవతెలంగాణ-మందమర్రి



జీఎం కార్యాలయంలో సోమవారం 11 మంది మెడికల్ ఇన్ వాలిడేషన్ డిపెండెంట్లకు ఏరియా జీఎం మనోహర్ కారుణ్య నియామక పత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఏరియాలో ఇప్పటివరకు కారుణ్య నియామకాల ద్వారా 1862 మందికి ఉద్యోగాలని ఇచ్చినట్లు తెలిపారు. ఇతర పరిశ్రమలతో పోలిస్తే సింగరేణిలో పని స్థలాలు సమయాలు భిన్నంగా ఉంటాయని విధులకు గైర్హాజరు అయితే ఉద్యోగ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని కావున కష్టపడి పనిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మందమర్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ ప్రెసిడెంట్ పైడిశ్వర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీవైపీఎం సత్య బోస్, రాజలింగు(ఒఎస్), ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

చెరువు భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-వేమనపల్లి



మండలంలోని దస్నాపూర్ గ్రామ శివారు సర్వే నెంబర్ 40లో ఉన్న పెద్ద చెరువు శిఖం భూమిని, గిరిజన ఆశ్రమ పాఠశాల భూమి కబ్జాకు గురైందని రైతులు సోమవారం తహసీల్దార్ రమేష్‌కు ఫిర్యాదు చేశారు. దస్నాపూర్ గ్రామ శివారులో పెద్ద చెరువు విస్తీర్ణం 30.18 ఎకరాలు ఉండాలని, కేవలం 15 ఎకరాలు మాత్రమే ఉందని మిగతా భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని ఆరోపించారు. అదేవిధంగా దస్నాపూర్ గ్రామ శివారులో ఉన్నటువంటి గిరిజన ఆశ్రమ పాఠశాలను మొదట 5 ఎకరాల విశ్తీర్ణంలో ఏర్పాటు చేశారు. తర్వాత పాఠశాలకు క్రీడా స్థలం లేని కారణంగా పక్కనే ఉన్న పదిరే పోచయ్యకు చెందిన సర్వే నంబర్ 80/2లో 5 ఎకరాలు తీసుకుని అతనికి భూమికి బదులు వేరే భూమి ఇచ్చారు. ఇప్పుడు పాఠశాలకు మొత్తం 10 ఎకరాలు భూమి ఉండాలి. కానీ పాఠశాల పడమర దిశ హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో అదే గ్రామానికి చెందిన వేపూరి శంకర్ గౌడ్ అనే వ్యక్తి సుమారు 2ఎకరాల భూమిని కబ్జా చేసారని రైతులు ఆరోపించారు. ఈ విషయంపైన గతంలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు. ఈ విషయంలో సమగ్ర విచారణ చేపట్టి కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలని రైతులు కోరారదు. ఈ కార్యక్రమంలో మడె శ్రీనివాస్, కుమురం రమేష్, మడె శ్రీకాంత్, దుర్గం నగేష్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల గ్రామీణులను అప్రమత్తం చేయాలి

- జైపూర్ ఎంపీడీఓ సత్యనారాయణ గౌడ్

నవతెలంగాణ-జైపూర్



వర్షాలంలో వచ్చే వ్యాధుల పట్ల గ్రామీలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఎంపీడీఓ గుర్రం సత్యనారాయణగౌడ్ సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీఓ శ్రీపతి బాబుతో కలిసి గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్నందున గ్రామ పంచాయతీల పరిధిలో ఏదైనా నష్టం సంభవిస్తే వెంటనే ఉన్నతాధికారులకు నివేదించాలని తెలిపారు.

వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా నిరంతరాయంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తూ దోమ నివారణకు ఫాగింగ్ చేపట్టాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత పాటించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్త పడాలని పైప్ లైన్ లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తించాలని, వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని తెలిపారు. వెజ్ పేమెంట్లు ఆలస్యం జరగకుండా పంచాయతీ కార్యదర్శులు మాస్టర్ లపై సంతకాలు చేయాలని ఆదేశించారు. ఎంపీ డబ్ల్యూ వర్కర్ల వేతనాలు ఎస్ఎఫ్సి నిధుల నుంచి చెల్లించాలని అన్నారు.

చేపల కోసం వేట

నవతెలంగాణ-మంచిర్యాల



జిల్లాలో గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురిసిన వర్షాలకు చెరువులు, వాగులు నిండి పోయాయి. మంచిర్యాల పట్టణంలోని రాళ్ళ వాగులో భారీగా నీరు చేరడంతో పట్టణానికి చెందిన పలువురు చేపల కోసం వేట మొదలు పెట్టారు. బొక్కల గుట్ట నుండి మంచిర్యాల మీదుగా ప్రవహించే ఈ రాళ్ళ వాగు మంచిర్యాల పట్టణంలో గల బైపాస్ రోడ్, రాళ్ళపేట మధ్య నుంచి ప్రవహిస్తుంది. చెరువులో వరద నీరు బాగా చేరడంతో వలలు, గ్యాలలతో చేపలు పట్టడం మొదలెట్టారు. పట్టణ యువకులు దొరికిన చేపలను కొందరు ఇంటికి తీసుకెళ్లగా మరి కొందరు మార్కెట్‌లో విక్రయిస్తున్నారు.

ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్‌గా నాగవర్మ



నవతెలంగాణ-దండేపల్లి

మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాల నూతన ప్రిన్సిపల్‌గా ముత్యం నాగ వర్మ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపల్ అనిలా వివిధ కారణాలతో సస్పెండ్ అవ్వగా ఆమె స్థానంలో నాగ వర్మ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదర్శ పాఠశాల డిప్యూటీ డైరెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించినందుకు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తూ 100 ఉత్తీర్ణత సాధించేందుకు పనిచేస్తానని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం ఆదర్శ పాఠశాల సిబ్బంది ఆయనను సన్మానించారు.

వర్షాకాలం ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-నస్పూర్

వర్షాకాలంలో పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సతీష్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వర్షాకాలం దృష్ట్యా రానున్న రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాల కారణంచే ముందస్తు ప్రణాళికలు వేసుకోవాలని మున్సిపల్ వార్డ్ ఆఫీసర్స్, మున్సిపల్ సిబ్బందికి సూచించారు. పట్టణ ప్రజలు అందరూ అపార్ట్మెంట్, కమర్షల్ బిల్డింగ్స్, సెల్లార్స్, లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ఇంటి యజమానులు అందరూ వెంటనే మీ యొక్క సెల్లార్లో ఉన్న కరెంట్ మీటర్లను, వైర్లు ఏమైనా ఉన్నచో గ్రౌండ్ ఫ్లోర్ లేదా మొదటి అంతస్థులోకి మార్చుకోవాలన్నారు. అలాగే ముందస్తు జాగ్రత నిమిత్తం ఒక్క వాటర్ మోటార్‌ను అందుబాటులో ఉంచుకోని సెల్లార్‌లో నీరు నిండినచో వాటర్ మోటార్‌తో బయటకు పంపాలన్నారు. అలాగే శిథిలావస్థలో ఉన్న ఇంటి యజమానులు సురక్షితమైన ప్రదేశానికి వెళ్లాలని, నస్పూర్ పట్టణ ప్రజలు వరద నీటి ప్రభావం దష్ట్యా నస్పూర్ మున్సిపాలిటీలో ప్రజల సౌకర్యార్థం మున్సిపల్ సిబ్బంది వారు అందుబాటులో ఉంటారన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలిగిన వెంటనే పురపాలక సంఘంలోని నెంబర్లను సంప్రదించలన్నారు. మున్సిపల్ చిట్యాల సతీష్ (9618801905), టి శ్రీకాంత్ 9550665667 (కంట్రోల్ రూం), శానిటేషన్ సమస్యలకు పిట్టల ప్రభాకర్ 9949219646 (శానిటరీ ఇన్స్పెక్టర్), మంచినీటి, లైట్ల సమస్యల మధు, 9959283814 (అసిస్టెంట్ ఇంజనీర్), శిథిలావస్థలో ఉన్న సమస్యల 8074779049 (టీపీఎస్), కరెంట్ సమస్యలకు రాం మూర్తి, 9440811719 (కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ)ని సంప్రదించాలని కోరారు.

విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం రిటైర్డ్ ఎంఈఓ బండారి సత్యనారాయణ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోలి మనోహర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఎంఈఓ 72వ పుట్టినరోజు సందర్భంగా బ్యాగులను పంపిణీ చేశారాని పేర్కొన్నారు. అలాగే వారు 100 సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

నవతెలంగాణ-తాండూర్

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ అన్నారు. సోమవారం మాదారం టు ప్రాథమిక పాఠశాలను ఎంపీడీఓ శ్రీనివాస్‌తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు పరిశుభ్రమైన మంచినీటిని అందించాలని తెలిపారు. మధ్యాహ్న భోజన కార్మికులు మెనూ పాటించే విధంగా ఉపాధ్యాయులు పర్యవేక్షించాలని తెలిపారు. విద్యార్థుల సంఖ్యను హాజరు శాతాన్ని పెంచాలని సూచించారు. సీజనలల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున విద్యార్థుల పరిశుభ్రత ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షించాలన్నారు. పాఠశాల ఆవరణలో శిథిలమైన విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారిందన్న విషయాన్ని టీచర్ శ్రీలక్ష్మి అధికారులకు దృష్టికి తీసుకు వెళ్ళగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు అధికారులు తెలిపారు. తహసీల్దార్ వెంట డిప్యూటీ తహసీల్దార్ ప్రసాద్ ఉన్నారు.

వంగిన విద్యుత్తు స్తంభాలు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని హాస్టల్ తండాలో మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు 11 కేవీ విద్యుత్ స్తంభాలు ఒక పక్క ఒరిగాయి. పొలంలో ట్రాక్టర్తో దున్నేటప్పుడు విద్యుత్ వైర్లు తగిలే ప్రమాదముంది. సంబంధిత అధికారులు స్తంబాన్ని సరిచేయాలని రైతులు కోరుతున్నారు. విద్యుత్ ద్వారా రైతులకు ప్రమాదం జరగక ముందే స్తంభాల్లను వైర్లను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

నవతెలంగాణ-జన్నారం

మండలంలోని దేవునిగూడా గ్రామానికి చెందిన అననూరి ఎర్రవ్వ పెంకుటిల్లు సోమవారం కూలిపోయింది. మూడురోజులుగా కురుస్తున్న వర్షాలకు పురాతన పెంకుటిల్లు గోడలతో సహా కూలింది. రెవెన్యూ అధికారులు స్పందించి తనను ఆదుకోవాలని ఎర్రవ్వ కోరారు. స్పందించిన తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి పురాతన పెంకుటిళ్లలో ఎవరు నివసించకూడదని తెలిపారు.

హెల్మెట్ విధిగా ధరించాలి

నవతెలంగాణ-హాజీపూర్

ద్విచక్ర వాహదారులు విధిగా హెల్మెట్ ధరించాలని హాజీపూర్ ఎస్ఐ గోపతి సురేష్ సూచించారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద సాయంత్రం పూట యూత్‌కు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ పై అధికారుల ఆదేశాల మేరకు హాజీపూర్ పోలీస్ పరిధిలో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్
మంగళవారం | జులై 23, 2024 | www.navatelangana.com

రోడ్డుపై నిలిచిన నీరు

నవతెలంగాణ-పెంచికల్‌పేట్



మండలంలోని పోతపెల్లి గ్రామ పంచాయతీలో ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు గుంట్లపేట గ్రామంలోని కొత్తవాడలో వరద నీరు నిలిచి ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. వర్షానికి నీరు నిలువడంతో నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని, తాగునీటికి ఉపయోగించే బోరు సైతం నీటిలో ఉండడంతో నీటికి ఇబ్బంది అవుతుందని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నీరు వెళ్లేల చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

ఎస్పీని కలిసిన ఆర్టీసీ డీఎం

నవతెలంగాణ-ఆసిఫాబాద్



జిల్లా ఎస్పీగా ఇటీవల బాధ్యతలను చేపట్టిన డీవీ శ్రీనివాసరావును సోమవారం ఆర్టీసీ డీఎం విశ్వనాథ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు ఎస్పీ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పోలీస్ సిబ్బందిని నియమించాలని, బస్టాండులో గుర్తుతెలియని వ్యక్తులు పిక్ పాకెటింగ్‌కు పాల్పడుతున్నారని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సానుకూలంగా స్పందించిన ఎస్పీ త్వరలోనే బస్టాండ్ ఆవరణలో కానిస్టేబుల్‌లను నియమిస్తామని తెలిపినట్లు వివరించారు.

వ్యాపారి కోసం పోలీసుల గాలింపు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

అప్పులు చేసి చేతులు ఎత్తేసిన వ్యాపారి రంగు ప్రశాంత్ కోసం పోలీసులు గాలిస్తున్నారు. పట్టణంలో ఒక బ్యాంక్ సర్వీస్ సెంటర్ నడిపే ప్రశాంత్ పలువురి దగ్గర అప్పు పేరిట డబ్బులు వసూలు చేశాడు. నెల క్రితం చేతులు ఎత్తేసి 37 మందికి ఐపీ నోటీసులు పంపాడు. అతనికి అప్పులు ఇచ్చిన వారు పోలీసులను ఆశ్రయించగా పోలీసులు ప్రశాంత్‌పై కేసు నమోదు చేసి అతని కోసం గాలిస్తున్నారు. ఈ విషయమై టౌన్ సీఐ శంకరయ్యను సంప్రదించగా ప్రశాంత్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సుమారు 15 మంది బాధితులకు రూ. 40 నుండి 50 లక్షల వరకు అప్పు ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఒక బాధితుని ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

నది తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



నవతెలంగాణ-కెరమెరి

కరంగివాడ అనార్‌పల్లి, లక్మాపూర్ తదితర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ అంజాద్ పాషా అన్నారు. జిల్లాలో నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నదులు ఉప్పొంగుతున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. సోమవారం లక్మాపూర్ వద్ద పహర ఏర్పాటు చేశారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉండడంతో కరంజివాడ, అనార్‌పల్లి, లక్మాపూర్ గ్రామాల ప్రజలను వాగు అవతల వైపు వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వాగు పరిసర ప్రాంతాల ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎగువ ప్రాంతాల్లో వర్షం కురిసినా, నదులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని, అత్యవసర పనులుంటే తప్ప నదులు దాటే ప్రయత్నం చేయొద్దన్నారు. ఇందులో తహసీల్దార్ దత్తు ప్రసాద్ రావు, పంచాయతీ కార్యదర్శులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతిని కాపాడే బాధ్యత అందరిది

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రకృతిని కాపాడుకునే బాధ్యత అందరిదని ఎమ్మెల్యే పాయల శంకర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై కళాశాల సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోడీ గొప్ప ఆలోచనతో వాతావరణ సమతుల్యత కొరకు, మనిషి మనుగడ ప్రకృతిపై ఆధారపడి ఉందని, అందుకు ప్రతి ఒక్కరూ అమ్మ పేరు మీద చెట్టు పెట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సోమ రవి, జోగు రవి, ఆకుల ప్రవీణ్, దినేష్ మాటోలియా, శివ, భూమన్న, కళాశాల ప్రిన్సిపల్ జలగం అనిత, వైస్ ప్రిన్సిపాల్ ప్రభాత్‌రావ్, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం

- ఐటీడీఏ పీఓ ఖుష్బు గుప్తా

నవతెలంగాణ-ఉట్నూర్

గిరిజన ప్రజల సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఛాంబర్‌లో నిర్వహించిన ప్రజావాణిలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను ఆమె స్వీకరించారు. జన్నారం మండలం కామన్‌పల్లి గ్రామానికి చెందిన అమృత చికిత్స నిమిత్తం ఆర్థిక సాయం చేయించాలని, లింగాపూర్ మండల కేంద్రానికి చెందిన అంకిత్ ఐటీఐలో అడ్మిషన్ ఇప్పించామని, బజార్‌హత్నూర్ మండలం మోర్కండి గ్రామానికి చెందిన గంగా కారుణ్య నియామక ఉద్యోగం ఇప్పించాలని కోరారు. పింఛన్, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, స్వయం ఉపాధి పథకాల మంజూరు, వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కరించాలని ప్రజలు దరఖాస్తులు అందజేశారు. సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో డీఎంజీసీ మేనేజర్ రామనందన్, అదనపు వైద్యాధికారి మనోహర్, ఏఓ దామోదర్, ప్రిన్సిపాల్ మెస్రం మనోహర్, డీపీఓ ప్రవీణ్, మేనేజర్ లింగు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్ష బరిలో నాయకులు

నవతెలంగాణ-నేరడిగొండ

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆగస్టు 5 నుంచి సెప్టెంబర్ 5 వరకు ఆన్‌లైన్ ద్వారా నిర్వహించే యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో భాగంగా బోథ్ నియోజకవర్గ అసెంబ్లీ అధ్యక్ష బరిలో ఉంటున్నట్టు మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన బద్దం పోతారెడ్డి ఉంటున్నట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన గడువులోగా తను మెజార్టీని సాధించి, అసెంబ్లీ అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యేందుకు ఆదివారం ఆన్‌లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశాని పేర్కొన్నారు.

నార్నూర్ : తెలంగాణ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి సోమవారం నార్నూర్ మాజీ ఎంపీటీసీ పరమేశ్వర్ కోలేట్కర్ ఆన్‌లైన్‌లో నామినేషన్ దాఖలు చేశారు. ఆదిలాబాద్ జిల్లా యువత తనను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలి

నవతెలంగాణ-ఖానాపూర్

రాయల చంద్రశేఖర్ ఆశయాలను కొనసాగించాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి నంది రామయ్య అన్నారు. సోమవారం ఖానాపూర్ పట్టణంలోని విశ్రాంతి భవనంలో రాయల చంద్రశేఖర్ సంతాప సభను ఏర్పాటు చేశారు. అనంతరం ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ విద్యార్థి దశలోనే అనేక ఉద్యమాలు నిర్వహించాడని 50 ఏండ్ల విప్లవోద్యమంలో ప్రజల కోసం ఎవలేని త్యాగం చేశారని అన్నారు. ఆయన నమ్మిన సిద్ధాంతం సోషలిజం కోసం సమసమాజ స్థాపన కోసం పోరాడిన ఉద్యమ వీరుడన్నారు. అఖిల భారత స్థాయిలో నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించారని అతని ఆశయాల వెలుగులో ప్రతి ఒక్కరూ పార్టీ శ్రేణులు పయనించి, బలమైన విప్లవోద్యమాన్ని నిర్మించాలని అన్నారు. ఈ సంతాప సభలో ఖానాపూర్ మండల నాయకులు అంకుష్‌రావు, జక్కుల రాజన్న, కుంచపు ఎల్లయ్య, కుర్మ రాజన్న, అడ్డగట్ల శంకర్, గొనె లచ్చన్న, నానోజీ, నైతం మధు, పూసం లచ్చన్న పాల్గొన్నారు.

ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాణహిత, పెద్దవాగు

- బ్యాక్ వాటర్‌తో నీట మునిగిపోయిన పంటలు
- ఆదుకోవాలని రైతుల వేడుకోలు



బ్యాక్ వాటర్‌తో నీట మునిగిన పంట

నవతెలంగాణ-దహెగాం

ఐదు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రాణహిత, పెద్దవాగు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎగువన కురిసిన వర్షాల కారణంగా ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతుంటే దానికి పెద్దవాగు ప్రవాహం జతకట్టడంతో రెండు నదులు కలిసే చోటు నుండి బ్యాక్ వాటర్ నీటితో రాంపూర్, దిగిడ, మొట్లగూడ, రావులపల్లి గ్రామాలకు చెందిన వందలాది ఎకరాల పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఐదు రోజులుగా బ్యాక్ వాటర్‌తో చేన్లు నీట మునిగిపోవడంతో పత్తి మొక్కలు పూర్తిగా నాశనమవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ, రెవెన్యూ శాఖలకు గ్రామాల్లోని పరిస్థితిని విన్నవించినప్పటికీ ఇటు అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ కనీసం చూడడానికి కూడా రావడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

పీపీరావు ప్రాజెక్టు ప్రధాన కాలువకు భారీ గండి

మండలంలో వ్యవసాయనికి సాగునీరు అందించే ఏకైక ప్రాజెక్టు పాల్వాయి పురుషోత్తంరావు ప్రాజెక్టుకు ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రధాన కాలువలో భారీగా వర్షపు నీరు చేరి కొంచవెల్లి గ్రామ సమీపంలో ప్రధాన కాలువకు భారీగా గండి పడింది. దీంతో మూడు రోజులుగా నీరంతా వృథాగా పోతుంది. కొంచవెల్లి, చంద్రపెల్లి, పీకలగుండం తదితర గ్రామాలకు వందలాది ఎకరాల పంట పొలాలకు సాగు నీరు అందించే ప్రధాన కాలువకు గండి పడడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పంట పొలాలను సాగుచేసుకొనేందుకు నారుమడులను తయారుచేసి నాటు వేసేందుకు రైతులు సిద్ధమయ్యారు. ఇదే తరుణంలో ప్రధాన కాలువకు పెద్ద గండి పడడంతో నీరంతా వృథాగా పోతుందని, తాము వ్యవసాయం సాగు ఎలా చేసుకొనేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గండి పూడ్చి రైతులకు సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.



కొంచవెల్లి సమీపంలో పిపిరావు ప్రాజెక్టు ప్రధాన కాలువకు గండి వృథాగాపోతున్న నీరు



నీట మునిగిన పంటలను పరిశీలిస్తున్న ఏఈఓ

సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగుల వినతి

నవతెలంగాణ-ఆసిఫాబాద్


విద్యాశాఖలోని సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలకు వినతిపత్రం అందజేశామని, సోమవారం ఆర్డీఓలకు వినతి పత్రాలు అందించినట్లు తెలిపారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ నెరవేర్చాలని కోరారు. ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న తమకు కనీస గుర్తింపు ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వం స్పందించకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎస్ఏ జేఏసీ జిల్లా గౌరవ అధ్యక్షుడు కొప్పుల మోహన్, అధికార ప్రతినిధి గేడెకార్ సంతోష్ కుమార్, కోశాధికారి నగేష్, సీఆర్పీ ప్రధాన కార్యదర్శి రాజేష్, జిల్లా నాయకులు మిట్ట దేవేందర్, చిట్ల తిరుపతి, చంద్రి సుభాష్, మహేశ్, వేముల సత్యనారాయణ, శ్వేత పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగులు

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్



మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్

నవతెలంగాణ-నిర్మల్

శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవడంలో విద్యాధికారులు విఫలమవుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దిగంబర్ అన్నారు. సోమవారం తమ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్మల్ ప్రజలను మోసం చేస్తూ, ప్రభుత్వం నుంచి అనుమతి లేకుండా శ్రీ చైతన్య పాఠశాల నిర్మల్ పట్టణ కేంద్రంలో నడుపుతున్నారని అన్నారు. 8, 9,10 తరగతులకు ప్రభుత్వం నుంచి అనుమతి లేదన్నారు. ఈ విషయం తెలిసి మండల, జిల్లా విద్యాధికారులు పాఠశాలకు ప్రతి సంవత్సరం వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. ఈ సంవత్సరం పదో తరగతి పరీక్ష రాసిన విద్యార్థులు వాళ్ల సర్టిఫికెట్ పైన నిర్మల్ అడ్రస్ రాదని, మరొక ప్రాంతం మీకు అడ్రస్ వస్తుందని పాఠశాల మోసం చేస్తుందన్నారు. ఇకనైనా విద్యాధికారులు త్వరగా స్పందించి, శ్రీ చైతన్య పాఠశాలపైన క్రిమినల్ కేసు నమోదు చేసి, విద్యార్థుల దగ్గర నుంచి అక్రమంగా వసూలు చేసిన ఫీజులు తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో నాయకులు ఆకాష్, రాజు, కార్తీక్, అభినవ్ పాల్గొన్నారు.

కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-బోథ్

మండల కేంద్రంలోని రైతువేదికలో సోమవారం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హజరయ్యారు. అనంతరం 26 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కళ్యాణలక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఇది దేశ చరిత్రలోనే మొదటిసారి అని అన్నారు. ఏ రాష్ట్రాల్లో కూడా లేని విధంగా తెలంగాణలో పథకాన్ని ప్రారంభించి పేద బిడ్డ పెండ్లికి అండగా నిలిచారన్నారు. అనంతరం బోథ్ మండల కేంద్రంలోని చిలుకూరి రాకేష్ తల్లి మృతి చెందింది. అలాగే పొచ్చర గ్రామంలోని ఇటీవల విద్యుద్ఘాతానికి గురై మృతి చెందిన శేఖర్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీఓ రమేష్, డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్, మార్కెట్ కమిటీ చైర్మెన్ బొడ్డు గంగారెడ్డి, నాయకులు మల్లెపూల సుభాష్, సదానందం, ప్రవీణ్, సుధీర్‌రెడ్డి, రుక్మాన్ సింగ్ పాల్గొన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో వచ్చే అర్జీలను సంబంధిత శాఖాధికారులు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. సోమవారం ప్రజావాణిలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఆర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. అక్కడికక్కడే పరిష్కారమయ్యే వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. పెన్షన్, స్కూల్ అడ్మిషన్, ఆశావర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. గత వారం వరకు ఉన్న ఆయా శాఖలకు సంబంధించిన పెండింగ్ వివరాలు తెలుపుతూ వచ్చే వారంలోగా పరిష్కరించాలని, ప్రజావాణి పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

బస్సును ఢీకొన్న కారు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌రూరల్

బస్సును కారు ఢీకొట్టిన సంఘటన సోమవారం 44వ జాతీయ రహదారి జీఎమ్మార్ ఆయిల్ మిద్ద వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ ప్రయివేట్ ట్రావెల్స్ బస్సును కారు వెనుక నుంచి వచ్చి ఢీకొందని, ఈ ప్రమాదంలో బస్సుకు వెనుక భాగం దెబ్బతిందని హెడ్ కానిస్టేబుల్ ఎండీ జైరుద్దీన్ తెలిపారు. బస్సు డ్రైవర్ ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు తెలిపారు.

పేదల ఆకలిని తీర్చేందుకే బొజ్జన్న బువ్వ

నవతెలంగాణ-ఉట్నూర్

సుదూర ప్రాంతాల నుంచి ఐటీడీఏ కార్యాలయానికి వచ్చే అర్జీదారుల కోసం ప్రతి సోమవారం బొజ్జన్న బువ్వ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూర్ మండల కేంద్రంలోని ఐటీడీఏ కార్యాలయం ఎదుట బొజ్జన్న బువ్వ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా నూతన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలనే దృక్పథంతో తాను ఎన్నికల ముందు నుంచే బొజ్జన్న బువ్వ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. పేదల ఆకలిని తీర్చాలనే ఉద్యేశంతోనే ఈ అన్నదాన కార్యక్రమం ప్రతి సోమవారం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజలతో కలిసి భోజనం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

నవతెలంగాణ-నిర్మల్

ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లాకలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. శాఖల వారీగా ఇప్పటివరకు పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు, అలాగే సీఎం ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి, పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు బీమా దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-పెంచికల్‌పేట్

మండలంలోని కొండపల్లి గ్రామంలో రైతు బీమా దరఖాస్తులను వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీవిద్య రైతుల నుండి స్వీకరించారు. నూతన పట్టా పాస్ బుక్కు వచ్చిన రైతులు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ జిరాక్స్‌ను తీసుకొని వచ్చి పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు.

నెలాఖరు నాటికి వన మహోత్సవ లక్ష్యాలు సాధించాలి

- కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



నవతెలంగాణ-ఆసిఫాబాద్

వన మహోత్సవంలో భాగంగా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీఓ లోకేశ్వరరావులతో కలిసి జిల్లా అధికారులతో మొక్కలు నాటే లక్ష్యాల సాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనమహోత్సవంలో జిల్లాకు 53 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇప్పటి వరకు 45 శాతం పూర్తి చేశామన్నారు. ఆయా శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలను మాసాంతంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. జిల్లాలో వర్షాలు విస్తారంగా కురుస్తున్నందున అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని, గ్రామపంచాయతీలు, పురపాలక సంఘాల పరిధిలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాకాలంలో అంటు వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా, దోమల వృద్ధిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణికి దరఖాస్తులు రోజురోజుకు పెరుగుతున్నాయి. సోమవారం కలెక్టర్ వెంకటేష్ దోత్రే, అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఆర్డీఓ లోకేశ్వరరావు ప్రజల వద్ద నుండి దరఖాస్తు స్వీకరించారు. దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు వాటిని బదిలీ చేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

జలదిగ్బంధం నుండి కాపాడాలి



నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ మండలం వంజిరి గ్రామాన్ని జలదిగ్బంధం నుండి కాపాడాలని బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ గ్రామస్తులు ధర్నా చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టిన అనంతరం కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు మాట్లాడుతూ వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గ్రామ సమీపంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి నీటితో నిండి పోయిందని, దీనితో గ్రామస్తులు బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్నారన్నారు. ఈ విషయం రైల్వే అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కో కన్వీనర్ మొయినుద్దీన్, నాయకులు సీపీ రాజ్‌కుమార్, అంబాల ఓదేలు, కన్నయ్య, సలీం, నక్క మనోహర్, కె రాజు, పిప్రి రావుజీ, గౌత్రె గోపాల్ పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం

నవతెలంగాణ-ఆసిఫాబాద్

పదవ తరగతి ఫలితాల్లో తెలుగు సబ్జెక్ట్‌లో సరస్వతి శిశుమందిర్‌కు చెందిన ఐదు మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించగా వారికి తెలుగు ఉపాధ్యాయుడు కిల్లి వెంకట్‌రావు నగదు బహుమతి అందజేయడంతో పాటు వారిని సన్మానించారు. పాఠశాలకు ఉపాధ్యాయుడు పెంద్యాల సదాశివ్, కెరమెరి టీజీబీ మేనేజర్ శ్రీపాద బోర్డులు విరాళంగా అందించారు. అనంతరం గురుపౌర్ణమి సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో మార్పులు తీసుకురావడం ఉపాధ్యాయులతో సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు చిలువేరు వెంకన్న, పాఠశాల కార్యదర్శి కొడిపాక వేణుగోపాల్, నాగుల శ్రీనివాస్, గుర్రాల వెంకటేశ్వర్లు, లక్ష్మీకాంతమాచార్య, భోగ మధుకర్, జంజిరాల శ్రీనివాస్, కల్లూరు వైష్ణవి, కాంద్రే దుర్గ, శ్రీరాం సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్రూప్-2 వాయిదా పట్ల హర్షం

నవతెలంగాణ-ఖానాపూర్

తెలంగాణా రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే గ్రూప్-2 పరీక్షను ప్రభుత్వం వాయిదాయేయడం పట్ల హర్షం చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నిర్మల్ జిల్లా అధ్యక్షులు బానావత్ గోవింద్ నాయక్, ఖానాపూర్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాసమొల్ల అశోక్ తెలిపారు. సోమవారం స్థానిక విశ్రాంతిభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 7, 8 తేదీలలో జరుగాల్సిన గ్రూప్-2లో ఉన్నటువంటి 738 ఉద్యోగాలకు గాను, 5.51లక్షల మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ పరీక్షను వాయిదా వేయడం వలన నిరుద్యోగ అభ్యర్థులకు పరీక్షా సమయం ఎక్కువగా ఉండటంతో మేధాశక్తిని పెంచుకునే సువర్ణ అవకాశం లభించిందని అన్నారు. దీనిని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుద్యోగుల సూచనను పెద్దమనసుతో అర్థం చేసుకుని గ్రూప్-2 పరీక్షా తేదీని పొడిగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వానికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

నవతెలంగాణ-నార్నూర్

ఇంటింటా ఒక మొక్క నాటి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని ఎఫ్ఏ మోతీరాం, కార్యదర్శి కొల రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని తాడిహత్నూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రతి ప్రాణికి పర్యావరణ పరిరక్షణ కు చెట్లే జీవనాధారమని, ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం పాటు పడి మొక్కలు నాటి వాటిని రక్షించే బాధ్యత తీసుకోవాలని కోరారు. చెట్ల వల్ల కలిగే ఉపయోగాలను వివరించారు. మొక్కల పంపిణీ కార్యక్రమంలో గ్రామ కారోబారి దినేష్ జాదవ్, నర్సరీ నిర్వాహకులు దేవుజీ ఉన్నారు.